ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

హైదరాబాద్ fb.com/vaartha

Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

22-2-2024 గురువారం సంపుటి: 30 సంచిక: 22 పేజీలు: 10+4 వెల: 6.50


యుపిలో ఎస్పీతో కాంగ్రెస్ పొత్తు 3లో

కిలో మల్లెలు రూ. 1300
పెళ్లిళ్ల సీజన్‌తో భారీగా పెరిగిన ధర 6లో



మోదీ ప్రభుత్వ గ్యారెంటీ
మన సంకల్పం వికసిత భారత్
సంపన్నులైన రైతులు, సుసంపన్నమైన దేశం
మరింత సమాచారం కోసం స్కాన్ చేయండి
గత 10 సంవత్సరాలలో 5 రెట్లు పెరిగిన వ్యవసాయ బడ్జెట్,
వ్యవసాయ మౌలికసదుపాయాల కల్పన నిధి కింద రూ.1 లక్ష కోట్ల రుణ సౌకర్యం

Government of India


# మెరిసిన మేడారం

## కాంతులు విరజిమ్మిన సమ్మక్క సారలమ్మ గద్దెలు

### కొలువుదీరిన జంపన్న, పగిడిద్దరాజు, గోవిందరాజు

### మూటాముల్లె, పిల్లాపాపలతో మేడారం చేరిన లక్షలాది మంది

### ముగ్గురు మంత్రుల పర్యవేక్షణలో భారీ ఏర్పాట్లు


బుధవారం మేడారంలో గద్దెలవద్ద పోటెత్తిన భక్తజనం

**మేడారం, ప్రభాతవార్త:** ముక్కోటి భక్తులు ఎదురుచూసే దేవతల ఆగమనంతో వనం మెరిసింది. మేడారం అంతా పున్నమి వెన్నెల కాసింది. కన్నెపెల్లి ఆలయం నుండి ప్రధానపూజారి కాక సారయ్య, కాక వంశస్తులు, పూజారుల కాక కిరణ్, కాక శ్యామ్, కాక వెంకటేశ్వర్లు, దేవతల వెంబడి చేరుకున్నారు. సారలమ్మ రాకతో జిలుగు వెలుగుల కాంతులు విరజిమ్మాయి. డోలు వాయిద్యాలతో తరలి వచ్చింది. కన్నెపెల్లి జాబిల్లి రాకతో మేడారం అంతా వెన్నెలమయంగా మారి పులకరించింది. ప్రభుత్వం తరుపున అధికారులంతా సంసిద్ధమై సమ్మక్క, సారలమ్మ ఆగమనాన్ని కన్నులారా వీక్షించారు. ముక్కోటి మొక్కులు సమర్పించే కోట్లాదిమంది భక్తులు కన్నులారా తనివితీరా చూశారు. సమ్మక్క బిడ్డ సారలమ్మ కుమారుడు జంపన్న, అల్లుడు గోవిందరాజు, భర్త పగిడిద్దరాజు గద్దెలపై కొలువుదీరారు. సమ్మక్క బిడ్డ అయిన >>2


బుధవారం జంపన్నవాగులో పవిత్ర స్నానాలు చేస్తున్న భక్తులు


బుధవారం కోస్గి బహిరంగ సభలో ప్రసంగిస్తున్న సిఎం రేవంత్

# వారంలో మరో 2 గ్యారెంటీలు

## కోస్గి సభలో సిఎం రేవంత్ హామీ

### పదేళ్లుగా బిజెపి, బిఆర్ఎస్ చేసిందేమీ లేదు

### వాళ్లవి చీకటి ఒప్పందాలు..

### 14 పార్లమెంటు సీట్లు గెలుస్తాం: సిఎం

### రూ.4400 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

### హాజరైన పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు

**మహబూబ్‌నగర్ కాంగ్రెస్ అభ్యర్థిగా వంశీచందర్**
-లోక్‌సభకు ప్రకటించిన సిఎం రేవంత్ 2లో


బుధవారం కోస్గి బహిరంగ సభకు హాజరైన అశేష ప్రజానీకం

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:** ఎన్నికల యుద్ధం విరామం మాత్రమే అని, రాష్ట్రంలోని 17పార్లమెంట్ స్థానాలకు 14 స్థానాల్లో విజయం సాధిస్తేనే గెలిచినట్లు అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. పదేండ్లు అధికారంలోఉండి పాలమూరుకు బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిందేమీ లేదని, పాలమూరు ఎండబెట్టారని దుయ్యబట్టారు. నారాయణపేట జిల్లా కోస్గి పర్యటనలో భాగంగా రూ. 4400 కోట్ల అభివృద్ధిపనులకు శంకుస్థాపనచేసిన అనంతరం మహిళాసంఘాలతో సమావేశంనిర్వహించారు. అనంతరం సాయంత్రం కోస్గి బహిరంగ సభలో సీఎం ప్రసంగించారు. జెడ్పీటీసీ, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే, ఎంపీగా గెలిచి ప్రజల >>2

## సింగరేణిలో వెయ్యిమందికి

# కారుణ్య నియామకాలు

### ఖాళీగా ఉన్న 485 పోస్టులకు నోటిఫికేషన్లు చేయండి

### సిఎండి బలరాంకు డిప్యూటీ సిఎం భట్టి ఆదేశాలు

### సంస్థ సంక్షేమంపై సమీక్షించిన మంత్రి


బుధవారం హైదరాబాద్‌లో సింగరేణి అధికారులతో సమీక్ష చేస్తున్న డిప్యూటీ సిఎం భట్టి

**కొత్తగూడెం, ఫిబ్రవరి 21 - ప్రభాతవార్త:** సింగరేణి కాలరీస్‌లో ఖాళీగా ఉన్న 317 డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ పోస్టులను, అలాగే 168 ఇంటర్నల్ రిక్రూట్‌మెంట్ పోస్టులను తక్షణమే భర్తీ చేసేందుకు వీలుగా నోటిఫికేషన్లు సిద్ధం చేయాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాం నాయక్‌ను ఆదేశించారు. సింగరేణిలో కారుణ్య నియామక ప్రక్రియను వేగంగా చేపట్టాలని, ఈ ఏడాదిలో కనీసం వెయ్యి మందివారసులకు ఉద్యోగాలు ఇవ్వాలన్నారు. సింగరేణి కాలరీస్ ఆధ్వర్యంలో చేపట్టాల్సిన అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలపై బుధవారం సచివాలయంలో సింగరేణి సీఎండీ బలరాం, డైరెక్టర్ ఎన్‌వీకే శ్రీనివాస్ ఇతర అధికారులతో డిప్యూటీ సీఎం ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ..ఉద్యోగాల నియామక ప్రక్రియ చాలా పారదర్శకంగా ఉండాలన్నారు. పరీక్షల్లో ఎలాంటి అవకతవకలు జరిగేలా ఉపేక్షించేది లేదన్నారు. నోటిఫికేషన్ల ప్రక్రియ పకడ్బందీగా ఉండాలని సూచించారు. సీఎం రేవంత్‌రెడ్డి సింగరేణి ఉద్యోగ మేళాలో ఇచ్చిన హామీ మేరకు వారసుల వయో పరిమితిని 35 ఏళ్ల నుంచి 40 ఏళ్లకు పెంచే విషయంలో వీలైనంత త్వరగా సానుకూల నిర్ణయం తీసుకోవాలని చెప్పారు. సింగరేణి కార్మికుల కోసం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాతో ఎలాంటి ప్రీమియం చెల్లించనవసరం లేకుండా చేసుకున్న >>2


ఢిల్లీ సరిహద్దులో రైతుల ఆందోళన దృశ్యం

## రైతులపై బాష్పవాయు ప్రయోగం

### ఢిల్లీ సరిహద్దులో ఆందోళన ఉద్రిక్తం.. ఫలించని చర్చలు

**హైదరాబాద్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త :** తమ డిమాండ్ల సాధనకు ఉద్యమిస్తున్న రైతుల ఆందోళన మరోసారి తీవ్ర ఉద్రిక్తతలకు దారితీసింది. కేంద్ర మంత్రులు, రైతు సంఘాల నేతల మధ్య జరిగిన చర్చలు పూర్తిగా విఫలం కావడంతో రైతులు బుధవారం ఆదోళనను తీవ్రతరం చేశారు. ఈ ఆందోళనలో భాగంగా ఛలో ఢిల్లీకి పిలుపునిచ్చారు. ఈ >>7

## ఆర్థికకష్టం అనంతతీరాలకు..

### అప్పుల భారానికి తోడు వడ్డీల పెను భారం

### ఈ యేడాది నుంచే చెల్లింపుల మోత

### వడ్డీలు, అసలు కూడా పదేళ్లూ గగనమే 3లో


చెట్టును ఢీకొని నుజ్జునుజ్జయిన కారు

## రోడ్డు ప్రమాదంలో ఎస్సై సహా ముగ్గురు మృతి

### చెట్టును ఢీకొట్టిన కారు..

### అన్నాసాగర్‌కు సమీపంలో ఘటన

**భూత్పూర్,ఫిబ్రవరి 21,ప్రభాతవార్త:** రోడ్డు ప్రమాదంలో ఎస్సైతో సహా ముగ్గురు మృతిచెందిన విషాదకర సంఘటన భూత్పూర్ మండలం అన్నాసాగర్‌కు సమీపంలో జాతీయ రహదారి -44పై బుధవారం సాయంత్రం జరిగింది. భూత్పూర్ సీఐ రామకృష్ణ కథనం ప్రకారం కర్నూల్, అనంతపూర్ >>2

## భారీ వాహనాలపై మరిన్ని ఆంక్షలు



### హైదరాబాద్‌లో అమల్లోకి వచ్చిన కొత్త ట్రాఫిక్ నిబంధనలు

### ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

**హైదరాబాద్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:** జంట నగరాలలో ట్రాఫిక్ రద్దీని మరింత సులభతరం చేసేందుకు భారీ, మీడియం వాహనాల రాకపోకలపై విధిం చిన కొత్త ఆంక్షలు బుధవారం నుంచి అమల్లోకి వచ్చాయి. సరుకు రవాణా వాహనాలు, భవన నిర్మాణా సామాగ్రి, వాటి వ్యర్థాలు తరలించే వాహనాలు, ప్రైవేటు, టూరిస్టు బ స్సులు, టస్కర్లు, ట్రాలీలు, వ్యర్థాలను తరలించే మీడియం వాహనాలు, ట్రక్కులు ఇక ఇష్టానుసారం జంట నగరాలలో పగటిపూట రాకపోకలు సాగిస్తుండడం వల్ల న గరంలోని అన్ని మార్గాలలో ట్రాఫిక్‌కు తీవ్ర ఇబ్బందులు తలెత్తుతుండడం తెలిసిందే. ఈ నేపథ్యంలో ట్రాఫిక్ గజబిజిని కొంతమేర చక్కదిద్దేందుకు సిటీ కొత్వాల్ కొత్త కోట శ్రీనివాస్ రెడ్డి ట్రాఫిక్ విభాగం అధికారులతో సమీక్ష నిర్వహించి కొత్త ఆంక్షలను విధించారు. ఆంక్షల సమయంలో వాహనాల యజమానులు, డ్రైవర్లు ఇకముందు ఏ ఏ సమయాలలో నగరంలోకి రాక పోకలు సాగించవచ్చనేది ముందుగా తెలుసుకుని ప్రయాణాలు సాగించడం మంచిది. ఇదివరకటిలా ఇష్టానుసారం రాకపోకలు సాగిస్తే ట్రాఫిక్ పోలీసులు పట్టుకుని భారీ జరిమానాలు విధించడంతో పాటు అవసరం అనుకుంటే వాహనాలను జప్తు చేస్తారు. ఆంక్షల వివరాలు ఇలావున్నాయి. 1.డిసిఎం, ఏచర్, స్వరాజ్ మజ్దా వంటి సరుకు రవాణా వాహనాలు ఉదయం ఎనిమిది గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు సాయంత్రం నాలుగు గంటల నుంచి రాత్రి తొమ్మిది గంటల వరకు అనుమతి వుండదు. 2. ప్రైవేటు బస్సులకు ఉదయం ఎనిమిది గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు నగరంలోని ఏ మార్గంలోనూ రాకపోకలు సాగించేందుకు అనుమతి వుండదు. 3. రెండు టన్నులకు మించి >>2

# 'ధరణి' నివేదిక రెడీ!

### పేరు మార్చే కాదు.. చట్టసవరణ చేయాల్సిందే

### ప్రభుత్వ ఆధ్వర్యంలోనే నడపాలని సిఫారసు

### రేపో, మాపో సిఎం రేవంత్‌తో కమిటీ భేటీ

**హైదరాబాద్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త :** ధరణి పోర్టల్‌ను ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లోనుంచి వీలైనంత త్వరగా ప్రభుత్వ ఆధ్వర్యంలోకి తీసుకోవాలని, ధరణిలో పెండింగ్ దరఖాస్తుల సమస్య పరిష్కారానికి ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణతో గ్రామాల్లోకి వెళ్లేలా ధరణి కమీటీ పలు సిఫార్సులతో నివేదిక రెడీ చేసింది. సుధీర్ఘ విచారణ, పలు వివరాల సేకరణ అనంతరం ధరణి కమిటీ మధ్యంతర నివేదికను సిద్ధం చేసింది. ఒకట్రెండు రోజుల్లో ఈ కమిటీ సీఎంరేవంత్‌రెడ్డితో భేటీ అవనుంది. చిన్నచిన్న మార్పులతో పరిష్కారమయ్యే సమస్యలపై ఈ నివేదికలో కీలక సిఫార్సులను రెడీ చేసింది. గతంలో పట్టా భూములుగా ఉండి ఆ తర్వాత ఫారెస్టు, వక్ఫ్, దేవాదాయ, భూదాన్, ప్రభుత్వ, అసైన్డ్ భూములుగా తప్పు నమోదైన వాటి పరిష్కారానికి కీలక సూచనలు చేసినట్లు తెలిసింది. ఈ నెల 25లోగా నివేదికను ఇవ్వాలని యోచిస్తోంది. అసైన్డ్ భూములుగా నమోదైన వాటికి సంబంధించి కూడా జాబితారెడీచేసింది. వీటిపైనెలకొన్న సందిగ్ధతలను నివారించాలని భావిస్తోంది. 23 లక్షల ఎకరాల పార్ట్ బీ భూములు, 18లక్షల ఎకరాల నిషేధిత జాబితా భూములు, 125కుపైగా లోపాలను గుర్తించి నివేదికలో సమగ్రంగా వెల్లడించనున్నారు. ధరణి పోర్టల్ పేరుమార్చితే సరిపోదు చట్టాలను మార్చితేనే ప్రయోజనం సిద్ధించనుందనే అభిప్రాయం వ్యక్తమవనున్నట్లు తెలిసింది. గతకొన్ని నెలలుగా ధరణి సమస్యలపై ప్రత్యక్ష, పరోక్ష కార్యఆచరణ చేసిన ధరణి కమిటీ ఇప్పటికే పలు శాఖలు, జిల్లా కలెక్టర్లఉ, ఇతర అధికారులతో సంప్రదింపులు చేసింది. త్వరలో కలెక్టర్ల సదస్సు నిర్వహించాలని సీఎం రేవంత్‌రెడ్డి కూడా నిర్ణయించినట్లు తెలిసింది. ప్రధానంగా ధరణి సమస్యలు, భూమాత ప్రిపరేషన్ దిశగానే ఈ సమావేశం జరపాలనే యోచనలో ఉన్నట్లు తెలిసింది. ఈ ధరణి పోర్టల్‌లో 33 రకాల మ్యాడ్యూల్స్ అవసరం లేదని, వీటితో నెలకొన్న సంక్లిష్టతలను తొలగించే క్రమంలో పలు సిఫార్సులను ఈ నివేదికలో వెల్లడించనుంది. పూర్తిగా ధరణిలో రైతులు, వారి భూమి వివరాలను నమోదు చేసేలా ఈ కమిటీ >>2

## నాణ్యమైన విద్యుత్‌ను సంపూర్ణంగా అందిస్తాం: భట్టి 3లో

## మహబూబ్‌నగర్ కాంగ్రెస్ అభ్యర్థిగా వంశీచందర్

### -లోక్‌సభకు ప్రకటించిన సిఎం రేవంత్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి21:** పార్లమెంట్ లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తునన వేళ సిఎం రేవంత్‌రెడ్డి తొలి లోక్‌సభ అభ్యర్థిని ప్రకటించారు. మహబూబ్‌నగర్ పార్లమెంట్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిగా వంశీచందర్‌రెడ్డిని సిఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. బుధవారం కోస్గీ సభలో పాల్గొన్న సిఎం రేవంత్‌రెడ్డి.... భారీ మెజారిటీతో వంశీచందర్‌రెడ్డిని గెలిపించాలని కోరారు.అనంతరం సిఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ... వంశీచందర్‌రెడ్డిని ఆశీర్వదించాలని కోరారు.కొడంగల్‌లో 50వేలు తగ్గకుండా ఆపై మెజారిటీ ఇవ్వాలని కోరారు. కాగా, 2014లో కల్వకుర్తి నుంచి చల్లా వంశీచందర్‌రెడ్డి కాంగ్రెస్ ఎమ్మెల్యేగా గెలిచారు. ఆ తర్వాత 2019లో మహబూబ్‌నగర్ ఎంపీగా పోటీ చేసి వంశీచందర్‌రెడ్డి ఓటమి పాలయ్యారు. తాజాగా వంశీచందర్‌రెడ్డి మరోసారి మహబూబ్‌నగర్ నుంచి లోక్‌సభ ఎన్నికల బరిలో నిలువనున్నారు.



బుధవారం మేడారంలో గద్దెలవద్ద పోటెత్తిన భక్తజనం



బుధవారం మేడారంలో ప్రత్యేక పూజలు చేస్తున్న మంత్రి సీతక్క

# మెరిసిన మేడారం

>> సారలమ్మ కన్నెపెల్లి నుండి డోలువాయిద్యాలు, మేళతాళాలతో హైమస్ లైట్ల వెలుతూరులో కన్నెపెల్లి నుండి పయనమై మేడారానికి వస్తుందని తెలవగానే కన్నెపెల్లి నుండి జంపన్నవాగు వాగు వరకు, జంపన్న వాగు నుండి ఐటిడిఏ క్యాంపు ఆఫీసు వరకు రోడ్డుకు చేరుకుని లక్షలాది మంది వేచి చూశారు. రాత్రి అయినప్పటికి ట్రాన్స్‌కో అధికారులు దేవత ఆగమనాన్ని భక్తులందరూ కన్నులవిందుగా చూసేందుకు విద్యుత్ హైమస్ లైట్లను ఏర్పాటు చేశారు. శిశు సంక్షేమ, పంచాయతీరాజ్‌శాఖ మంత్రి సీతక్క వెమ్మటే ఉండి అధికారులు ఆదేశించారు. రోడ్డంతా హైమస్‌లైట్లతో వెలుగుతుండగా పున్నమి వెన్నెలవలెనే అనిపించింది. జంపన్నవాగు వరకు వచ్చిన దేవత వాగులోకి దిగి అవుతలి ఒడ్డుకు చేరుకుని గద్దెలకు చేరుకుంది. భక్తులంతా చీరసారెలు, ఒడిబాల బియ్యం, పసుపుకుంకుమలు, దేవత ముందట వేసి మొక్కుకున్నారు. మేడారం అంతా ముప్వన్నెల జెండా వలనే హైమస్ లైట్లతో వెలుగు వెలిగి పోతుంది. గద్దెల చుట్టే కాకుండా భక్తులు విడిది చేసిన ప్రాంతం అంతా హైమస్‌లైట్లను ఏర్పాటు చేయడం ఇదే ప్రథమంగా అనిపిస్తుంది. గతంలో కూడా మునుపెన్నడూ ప్రభుత్వ లాంఛనాలను వినియోగించలేదు. ప్రస్తుతం మేడారంలో తిష్ట వేసి మంత్రి సీతక్క అన్ని ఏర్పాట్లను పర్యవేక్షణ చేసి 12 శాఖల అధికారులను అప్రమత్తం చేస్తున్నారు. దీంతో దేవతల ఆగమనాన్ని భక్తులంతా తనివితీరా చూడగలిగారు. చిలకలగుట్ట నుంచి దేవతను తీసుకువచ్చే ముందు సమ్మక్క పూజారులు గుడిలో ప్రత్యేక పూజలను నిర్వహించారు. పూజారులలో పెద్ద అయిన సిద్దబోయిన జగ్గారావు ఆధ్వర్యంలో సిద్దబోయిన వంశస్తులు పవిత్ర స్నానాలు చేసి నూతన వస్త్రాలను అలంకరించారు. గురువారం సాయంత్రం 5 గంటలకు పూజారులంతా గుట్ట దగ్గరికి కాలినడకన వెళ్తారు. ముఖ్యంగా కొండ వెలిగే పున్నమి వెన్నెల వోలే మేడారం అంతా మెరిసిపోతుంది. గుట్టపైకి ముఖ్యులు ఐదుగురు వెళ్తారు. ప్రధాన పూజారి కొక్కెర కృష్ణ దేవత ఆగమనం అవుతుంది. ఈ క్రమంలో దేవతకు యాటను బలించి గుట్ట కిందకు తీసుకువస్తారు. కిందకు వస్తున్న తరుణంలో పూజారులలో ఒక వ్యక్తి విజిల్ వేస్తారు. దేవత వచ్చినట్లుగా గుర్తు అని తెలుపుతారు. అక్కడ ఉన్న మంత్రులు పోలీసు ఉన్నతాధికారులు అప్రమత్తం అవుతారు. జిల్లా ఎస్పీ శబరీష్ ఏకే తుపాకీతో కాల్పులు చేస్తారు. డోలు శబ్ధాలు తుడుందెబ్బ యువకులు నినాదాలతో అడవి ప్రాంతం అంతా హోరెత్తిపోతుంది. గుట్ట సమీపంలో ఉన్న వాగు వద్దకు రాగానే ఒక నిమిషం ఆగుతారు. మళ్ళీ తుపాకీతో రెండవ దఫాగా కాల్పులు చేస్తారు. సమ్మక్క దేవత వస్తుందని గుర్తుగా ఉంటుంది. జాతర పరిసరాల్లో ఉన్నటువంటి కోట్లాదిమంది భక్తులు దేవతను కల్లారా చూసి మురిసిపోతారు. రోడ్డు దగ్గరకు వస్తారు. పోలీసు బలగాలు మొహరించి భక్తులు రాకుండా తొక్కిసలాట జరుగుతుందని అదుపు చేస్తారు. వాగు దాటగానే మూడవ దఫాగా తుపాకీ కాల్పులు చేస్తారు. అనంతరం హైమస్‌లైట్ల వెలుతూరులో దేవత కదులుతుంది. ఊరి దగ్గరకు రాగానే ఎదుర్కోళ్ళ గుడిలో గంట పాటు పూజలు చేస్తారు. ఏ దుష్ట శక్తులు సమ్మక్క ఆగమనాన్ని అడ్డుకోకుండా యాటను బలిస్తారు.

# 'ధరణి' నివేదిక రెడీ!

>> కీలక సూలహాలు, సూచనలు సిదనదం చేసిందని తెలిసింది. ఇప్పటివరకు పహాణీ రికార్డులు కొత్త చట్టం వచ్చిన తర్వాత పూర్తిగా నిర్లక్ష్యమయ్యాయి. ఇకపై ప్రతీ ఏటా పహణీ రికార్డులను ఆన్‌లైన్‌లో అప్‌డేట్ చేసేలా చర్యలు తీసుకోవాలని సిఫార్సు చేయనున్నట్లు తెలిసింది. మిస్సింగ్ సర్వే నెంబర్లు, విస్తీర్ణం తక్కువ నమోదు, పెండింగ్ మ్యుటేషన్లు, సక్సెషన్, పార్టనర్ షిప్ లావాదేవీలు, లింక్ డాక్యుమెంట్లు, సర్టిఫైడ్ కాపీల తదితర సమస్యలను నివారించేందుకు ధరణి కమిటీ అన్ని పరిష్కారాలను సిద్ధం చేసింది. సర్వే సెటిల్‌మెంట్ చేయడంతోపాటు, దేవాదాయ, వక్ఫ్, భూదాన్, ప్రభుత్వ, అసైన్డ్ భూములకు సక్కా రికార్డులు, ధరణిలో ఎక్కని భూములకు యాజమాన్య హక్కుల కల్పన, పాస్ పుస్తకాలు రానివారికి పుస్తకాల జారీ, ఇతరత్రా ఇబ్బందులతో కలెక్టరేట్‌ల చుట్టూ తిరుగుతన్న ప్రజల దరఖాస్తులపై సత్వర నిర్ణయం తీసుకుంటేనే ప్రభుత్వానికి మంచి జరుగుతందని ఈ కమిటీ సూచిస్తోంది. నిషేధిత భూముల జాబితా 22ఏ, స్టాంపులు రిజిస్ట్రేషనన శాఖతో ధరణి పోర్టల్‌కు లింక్ చేయడం, దేవాదాయ భూములు 22 వేల ఎకరాలు, వక్ఫ్‌కు చెందిన 27వేల ఎకరాలు, అటవీ భూములు 45 వేల ఎకరాల పరిరక్షణకు అనుసరించాల్సిన చర్యలను కూడా కమిటీ నివేదికలో పేర్కొననున్నది. ధరణి పోర్టల్‌ను భూమాత పేరుతో పునర్నిర్మాణం, ఫీల్డ్ లెవల్‌కు పరిశీలనకు ప్రత్యేకంగా శాంపిల్‌గా కొన్ని ప్రాంతాలను ఎంచుకున్నది. రంగారెడ్డి, నిజామాబాద్, ఖమ్మం, ఆదిలాబాద్‌లలో పర్యటించాలని యోచిస్తోంది.

### వాహనాలపై మరిన్ని ఆంక్షలు

>> భవన నిర్మాణ వ్యర్థాలు తరలించే వాహనాలకు ఉదయం తొమ్మిది గంటల నుంచి 11.30 గంటల వరకు, సాయంత్రం ఐదు గంటల ను ంచి రాత్రి పది గంటల వరకు నగరంలోని ఏ మార్గంలోను అనుమతి వుండదు. 4. పది టన్నులకు మించి భవన నిర్మాణ వ్యర్థాలతో పాటు ఇతర వ్యర్థాలను తరలించే వాహనాలకు ఉదయం ఏడు గంటల నుంచి రాత్రి 11 గంటల వరకు నగరం లోని ఏ మార్గంలోనూ అనుమతి వుండదు. ఈ వాహనాలు రాత్రి 11 గంటల నుంచి ఉదయం ఏడు గంటల వరకు మాత్రమే రాకపోకలు సాగించాలి. 5. ఆర్టీసీ బస్సులు, ప్రభుత్వ ఏజెన్సీల బస్సులకు ఈ నిబంధనలు వర్తించవు. కాగా కొత్త ట్రాఫిక్ ఆంక్షలు అమలైన మొదటి రోజున నగరంలోని అనేకచోట్ల వీటిని ఉల్లంఘించిన వాహనదారులకు ట్రాఫిక్ పోలీసులు భారీగా జరిమానాలు విధిం చడం కనిపించింది. ఇదే సమయంలో మొదటి తప్పుగా వారిని క్షమించి జరిమానాలతో సరిపుచ్చారు.




కోస్గిలో మహిళలకు చెక్కును అందజేస్తున్న సిఎం రేవంత్, మంత్రులు ఉత్తమ్, దామోదర, జూపల్లి

# వారంలో మరో 2 గ్యారంటీలు

>> అభిమానం గుండెల నిండా ఉన్నందుకే నేడు సీఎంగా తిరిగి వచ్చానని చెప్పారు. పాలమూరు ఆదరించి, ఆశీర్వదించి అక్కున చేర్చుకున్నదని పేర్కొన్నారు. కేసీఆర్ కరీంనగర్‌లో నిలబడితే ఓడిపోతాననే భయంతో నాడు అక్కడి నుంచి పాలమూరుకు వలస వస్తే మహబూబ్‌నగర్ నుంచి మనం గెలిపించి ఆదరిస్తే తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత పదేండ్ల పాటు ముఖ్యమంత్రిగా ఉండి పాలమూరుకు చేసిందేమీ లేదన్నారు. పాలమూరు ప్రాజెక్టు ప్రారంభించి కాంట్రాక్టర్లకు డబ్బులు కట్టబెట్టి ఒక్క ఎకరాకైన నీళ్లివ్వలేదన్నారు. పాలమూరు గడ్డకు, ఇక్కడి బిడ్డలకు క్షమాపణ చెప్పి మళ్లీ ఇక్కడ అడుగు పెట్టాలని, ఓటు అడగాలని డిమాండ్ చేశారు. నమ్మించి నట్టేట ముంచాడని దుయ్యబట్టారు. ఆనాడు చిన్నారెడ్డి ప్రారంభించిన తెలంగాణ ఉద్యమంలోకి చీమలు పెట్టిన పుట్టలోకి పాములు జొర్రినట్లు ఉద్యమంలో వచ్చి తెలంగాణను పట్టిపీడించాడని ఆరోపించారు. అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు ఛీకొట్టినా ఏ మొఖం పెట్టుకొని మళ్లీ యాత్ర చేస్తున్నారని ప్రశ్నించారు. ఉమ్మడి పాలమూరులో 14అసెంబ్లీ స్థానాల్లో 12 స్థానాల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను బండకేసి కొట్టినా బుద్ధిరాలేదన్నారు. భీమా, కోయిల్‌సాగర్, నెట్టెంపాడు, కల్వకుర్తి, ఎస్ఎల్‌బీసీ, దేవాదుల, ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు పూర్తి చేశావో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. 2లక్షల కోట్లు ప్రాజెక్టులకు ఖర్చు చేసి ఒక్క ప్రాజెక్టు కూడా పూర్తి చేయలేదన్నారు.

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన అన్యాయం కంటే, నీళ్ల దోపిడి కంటే సీఎం కేసీఆర్ హాయంలోలో తెలంగాణకు ఎక్కువ అన్యాయం జరిగిందని రేవంత్‌రెడ్డి ఆరోపించారు. లెక్కలతో సహా శాసన సభలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వివరాలు వెల్లడించిన విషయాలను ఆయన గుర్తుచేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో నీళ్ల, నిధుల దోడిపీ జరిగితే ప్రశ్నిస్తారని తెలంగాణ నాయకులంటే ఒక భయం ఉండేదన్నారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్, పోతిరెడ్డిపాడు. ముచ్చుమర్రి, మాల్యాల ప్రాజెక్టుల పేరుతో రోజుకు 12టీఎంసీల నీళ్లు ఆంధ్రాకు తరలించుకుపోతుంటే సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని ప్రగతి భవన్‌కు పిలిచి పంచభక్ష పరమాన్నం పెట్టి 203జీవో ద్వారా రాయలసీమను రతనాల సీమ చేస్తా అంటూ చెప్పాడని, మంత్రి రోజా పిలిస్తే వెళ్లి నీటుకోడి పులుసు తిని నీళ్లిస్తామని మాట ఇచ్చాడు కానీ పాలమూరుకు నీళ్లివ్వాలన్న సోయి ఎందుకు రాలేదని ఫైర్ అయ్యారు. బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటేనని, వాళ్లవి చీకటి ఒప్పందాలన్నారు. ప్రధాని మోడీ పాలమూరులో మాట ఇచ్చారని పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి జాతీయ హోదా విషయం ఏమైందని ప్రశ్నించారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి, డీకే అరుణ, జితేందర్‌రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. వికారాబాద్ నుంచి కొడంగల్ ద్వారా కృష్ణా రైల్వే లైన్‌ను కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు మంజూరు చేయిస్తే కనీసం తట్టెడు మట్టి కూడా తీయకుండా పదేండ్లు అధికారంలో ఉండి మోడి మోసం చేశారని పేర్కొన్నారు. జాతీయ రహదారులు సైతం నత్తకడక సాగుతున్నాయన్నారు. పూడురులో నేవీ ప్రాజెక్టుకు తాను వచ్చాక స్థలం కేటాయించి ముందడుగు పడేలా చేశామన్నారు. నలుగురు బీజేపీ ఎంపీలు ఉండి తెలంగాణకు నాలుగు రూపాయలు కూడా తేలెదన్నారు. పదేండ్లు కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ పాలమూరుకు ఒక్క పట్టించుకోలేదన్నారు. ఏ విధంగా ఏ మొఖం పెట్టుకొని ఓట్లు అడగడానికి మళ్లీ వస్తున్నారో ప్రజలు చెప్పాలన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కొడంగల్ నియోజకవర్గం నుంచి 50వేల ఓట్ల మెజార్టీ ఇవ్వండి మరో రూ.5వేల కోట్లు తెచ్చే బాధ్యత పార్టీ తీసుకుంటుందన్నారు. వికారాబాద్- కృష్ణా రైల్వే లైన్, కోస్గిలో సిమెంట్ ఫ్యాక్టరీ రావాలన్నా, పెద్ద ఎత్తున పరిశ్రమలు రావాలంటే పార్లమెంట్ ఎన్నికల్లో భారీ మెజార్టీ ఇవ్వాలని పిలుపునిచ్చారు. యుద్ధం విరామం మాత్రమే ఉంది. పార్లమెంట్ ఎన్నికల్లో రాష్ట్రంలో 14సీట్లు గెలిస్తేనే మనం గెలిచినట్లని చెప్పారు. కాంగ్రెస్‌ను దెబ్బతీయాలనే బీఆర్ఎస్, బీజేపీ నాటకాలు ఆడుతున్నారని పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చిన 48గంటల్లోనే ఆరు గ్యారంటీల్లో రెండు అమలు చేశామన్నారు. త్వరలోనే రూ.500గ్యాస్ సిలిండర్ అందజేస్తామన్నారు. వారం రోజుల్లో పథకం అమలు చేస్తామని స్పష్టం చేశారు. పేదలకు కరెంట్ ఉచితంగా ఇవ్వాలనే ఉద్దేశంలో తెల్లరేషన్ కార్డు ఉన్న ప్రతి ఇంటికి 200యూనిట్ల వరకు ఉచితం కరెంట్ అందజేస్తామన్నారు. వచ్చే నెల15 వరకు రైతు భరోసా, రాబోయే రోజుల్లో రైతు రుణమాఫీ అమలు చేస్తామన్నారు. మహబూబ్‌నగర్ పార్లమెంట్ ఎన్నికల్లో వంశీచంద్‌ను గెలిపించాలని, కొడంగల్ నియోజకవర్గం నుంచి 50వేల మెజార్టీకి తగ్గకుండా చూడాలని పిలుపునిచ్చారు.

సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితుడు చల్లా వంశీచంద్ మాట్లాడుతూ కొడంగల్ గడ్డ సస్యశ్యామలం కాబోతున్నది. పదేండ్లలో తీవ్రమైన అన్యాయం జరిగితే కాంగ్రెస్ అధికారంలో అధికారంలోకి రావడంతో సీఎంగా మన బిడ్డనే ఉండడంతో కొడంగల్ - నారాయణపేట ఎత్తిపోతల పథకానికి శ్రీకారం చుట్టారన్నారు. నారాయణపేట, కొడంగల్, మక్తల్ నియోజకవర్గాల్లో లక్ష ఎకరాలకు సాగునీరందు తుందన్నారు. కొడంగల్ రేపు దేశస్థాయిలో ఆదర్శ నియోజవర్గంగా రూపుదిద్దుకోనున్నదన్నారు. అనంతరం ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్రాన్ని రూ.8లక్షల కోట్ల అప్పులకుప్పగా మార్చారన్నారు. అవినీతి కుటుంబ పాలనకు ప్రజలు చమరగీతం పాడారని చెప్పారు. కేసీఆర్ పగటి కలలు కంటున్నారని, పార్లమెంట్‌లో పెద్ద ఎత్తున కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ కొడంగల్ పదేండ్లలో ఏమాత్రం మారలేదన్నారు. గజ్వేల్, సిరిసిల్లకే అభివృద్ధి పరిమితమైందన్నారు. ఫ్లోరైడ్ ప్రభావిత ప్రాంతం అయిన నల్గొండను పట్టించుకోలేదన్నారు. అద్భుతం అని చెప్పిన కాళేశ్వరం మూడేండ్లకే కుంగిందన్నారు. హరీశ్‌రావు కమీషన్ల లెక్క తెచ్చి కేసీఆర్‌కు అప్పజెప్పడం తప్ప చేసిందేమి లేదని దుయ్యబట్టారు. ట్రిపుల్ ఆర్ ఏర్పాటుతో తెలంగాణ ముఖచిత్రం మారుతుందన్నారు. రానున్న నాలుగేండ్లలో పూర్తి చేస్తామన్నారు. కిషన్ రెడ్డి ఐదేండ్లు కేంద్ర మంత్రిగా ఉండి కనీసం రూ.100 అయినా తెచ్చావా..చేతకానీ మంత్రివని ఫైర్‌అయ్యారు. బీజేపీ, బీఆర్ఎస్ ఉండదన్నారు. మరో 20ఏండ్లు కాంగ్రెస్ అధికారంలో ఉంటుందని జోష్యం చెప్పారు. మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ హయాంలో పాలమూరు -రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి రూ.22వేల కోట్లు ఖర్చు చేసి కమీషన్లు తిన్నారు తప్పా ఒక్క ఎకరాకు నీళ్లు రాలేదన్నారు. కల్వకుర్తి, నెట్టెంపాడు,భీమా, కోయిల్‌సాగర్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనే ప్రారంభించామని గుర్తుచేశారు. కార్యక్రమంలో మంత్రి దామోదర రాజనర్సింహ, స్పీకర్ గడ్డంప్రసాద్, ఎమ్మెల్యేలు యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, జి మధుసూదన్‌రెడ్డి, వాటికి శ్రీహరి, చిట్టెం పర్ణికారెడ్డి, కూచకుళ్ల రాజేశ్వర్‌రెడ్డి, చిక్కుడు వంశీకృష్ణ, జెడ్పీ చైర్‌పర్సన్ వనజ, టీపీసీసీ ఉపాధ్యక్షుడు మల్లు రవి తదితరులు పాల్గొన్నారు.

**SINGAM KUIL RED WEDNESDAY**
DrawDate on:21/02/24

DAY - SINGAM SERIES Dr No:227
1st Prize Rs.100000/- 738599
2nd Prize Rs.7000/- 80317
3rd Prize Rs.3500/-
00658 00720 17204 21876 74822
77912 80132 85941 96551 99060
4th Prize Rs.200/-
3185 3590 3917 3989 5505 6002 6893
7506 9534 9938
5th Prize Rs.100/-
0298 0467 0849 2085 2829 4210 5016
5921 6303 8336
6th Prize Rs.50/-
0015 1235 3092 4580 5774 7390 9177
0020 1399 3177 4644 6138 7518 9207
0021 1452 3440 4662 6223 7527 9278
0112 1607 3459 4760 6342 7689 9284
0403 1663 3475 4785 6514 7849 9340
0459 1673 3714 4918 6673 7866 9812
0623 1938 3878 4934 6715 7875 9848
0759 1988 4068 5207 6736 7995 9898
0771 2007 4318 5232 6861 8079 9939
0847 2095 4400 5364 6964 8158 9980
0909 2412 4403 5374 7067 8189
0913 2461 4427 5467 7105 8194
1046 2495 4443 5473 7203 8278
1204 2855 4490 5491 7309 8603
1234 2881 4565 5701 7342 9078

DAY - KUIL SERIES Dr No:227
1st Prize Rs.100000/- 168120
2nd Prize Rs.7000/- 00268
3rd Prize Rs.3500/-
07840 14444 32823 37886 50651
53086 58263 61948 83963 88659
4th Prize Rs.200/-
0854 3208 4219 4231 6998 7424 7518
7556 7901 8444
5th Prize Rs.100/-
0067 1209 1395 5618 5970 6635 7638
8134 8517 8584
6th Prize Rs.50/-
0145 1939 3141 4532 6012 7614 9145
0154 1961 3147 4570 6085 7684 9156
0224 2134 3302 4737 6117 7730 9180
0449 2161 3356 4963 6254 8089 9271
0567 2201 3486 4978 6470 8195 9400
0927 2280 3515 5101 6788 8278 9450
0946 2388 3617 5421 6889 8455 9697
0961 2427 3627 5571 6911 8550 9760
1409 2443 3671 5596 7029 8578 9868
1593 2535 4052 5667 7230 8595 9915
1723 2547 4060 5692 7362 8630
1750 2555 4152 5720 7386 8800
1751 2989 4287 5752 7478 8835
1786 3042 4372 5768 7494 8900
1837 3078 4515 5846 7545 9032

**ROSA DEAR PEARL WEDNESDAY**
DrawDate on:21/02/24

DAY - ROSA SERIES Dr No:227
1st Prize Rs.100000/- 466203
2nd Prize Rs.7000/- 80220
3rd Prize Rs.3500/-
18895 23565 23656 39577 40175
46004 46627 49677 50741 79872
4th Prize Rs.200/-
0266 2490 2507 2886 3073 4400 5913
5919 8358 8734
5th Prize Rs.100/-
0473 3190 4844 6016 7165 7390 7542
7878 9172 9903
6th Prize Rs.50/-
0065 2428 3102 4192 5690 7429 9189
0393 2430 3165 4395 5711 7468 9232
0428 2606 3248 4430 5734 7619 9278
0744 2644 3276 4483 5793 7669 9334
0746 2680 3277 4612 5850 7670 9465
0752 2692 3320 4684 6041 7745 9549
0838 2729 3423 4726 6115 7860 9816
0971 2793 3426 4752 6189 8017 9940
0979 2802 3499 4790 6440 8145 9966
1051 2859 3630 4839 6504 8365 9999
1111 2879 3696 4993 6653 8559
1303 2914 3732 5373 6961 8585
2051 3011 3756 5428 7007 8800
2213 3016 3809 5467 7317 8962
2387 3061 4051 5486 7359 9038

DAY - DEAR SERIES Dr No:227
1st Prize Rs.100000/- 883743
2nd Prize Rs.7000/- 52612
3rd Prize Rs.3500/-
02912 21810 34740 40257 43685
44064 48162 77839 78045 90224
4th Prize Rs.200/-
0217 0349 0381 0798 1758 3301 4670
7422 9373 9606
5th Prize Rs.100/-
1667 2090 2925 3208 4101 5332 6389
6447 7329 8106
6th Prize Rs.50/-
0260 1844 3587 4839 6633 7899 9466
0279 1973 3877 5051 6797 8048 9487
0282 1975 3967 5071 6862 8267 9574
0316 2103 4009 5133 6868 8280 9605
0463 2109 4222 5278 6906 8306 9745
0501 2443 4254 5477 7253 8325 9751
0539 2453 4278 5587 7270 8500 9784
0661 2511 4280 5798 7368 8630 9839
0754 2687 4287 5887 7423 8875 9914
0765 2997 4472 5990 7499 8893 9969
0900 3150 4500 6225 7534 8939
1017 3345 4565 6263 7616 8950
1262 3431 4694 6271 7624 9008
1271 3506 4812 6487 7770 9313
1381 3579 4831 6570 7864 9457

**THANGAM VAIRAM FORTUNE WEDNESDAY**
DrawDate on:21/02/24

DAY - THANGAM SERIES Dr No:227
1st Prize Rs.100000/- 972356
2nd Prize Rs.7000/- 76524
3rd Prize Rs.3500/-
02816 03006 10448 37892 58192
58894 65090 80310 87576 91895
4th Prize Rs.200/-
0989 1393 1415 2217 2649 3280 4690
6713 9593 9675
5th Prize Rs.100/-
0190 0663 1302 1324 4273 5062 7644
8181 8608 9633
6th Prize Rs.50/-
0013 1428 2790 5059 6379 8062 9334
0179 1454 3148 5137 6512 8132 9427
0218 1553 3209 5204 6567 8184 9445
0240 1641 3362 5485 6666 8190 9493
0294 1683 3437 5518 6998 8356 9601
0309 1761 3448 5550 7260 8470 9608
0372 1818 3509 5559 7289 8510 9663
0404 1863 3608 5562 7433 8602 9795
0613 2274 4081 5570 7510 8848 9802
0617 2292 4191 5680 7528 9025 9943
0718 2340 4282 5706 7534 9072
0951 2421 4448 5854 7544 9113
1025 2488 4574 5931 7597 9192
1132 2524 4663 6074 7690 9211
1292 2675 4809 6257 8004 9222

DAY - VAIRAM SERIES Dr No:86
1st Prize Rs.50000/- 638376
2nd Prize Rs.7000/- 51704
3rd Prize Rs.3500/-
10892 11550 34752 55971 59459
79789 83103 89313 94015 94517
4th Prize Rs.200/-
0050 0146 4098 5964 7162 7724 8513
8866 9382 9791
5th Prize Rs.100/-
0162 1648 1660 3716 4662 7822 7835
7947 9058 9525
6th Prize Rs.50/-
0011 1692 2954 4699 6009 7797 9386
0039 1750 2969 4738 6067 7935 9494
0155 1811 3029 4883 6165 8007 9581
0161 1817 3348 5008 6457 8020 9662
0248 1950 3388 5080 6563 8129 9692
0349 2009 3466 5329 6576 8152 9711
0446 2222 3533 5373 6584 8221 9925
0551 2316 3563 5398 6717 8229 9957
0607 2323 3855 5460 6817 8243 9985
0618 2497 3892 5562 6883 8423 9986
0637 2516 3940 5600 6932 8460
0745 2674 4107 5630 7227 8782
1115 2745 4161 5669 7249 8849
1377 2915 4337 5931 7428 8973
1621 2934 4368 5959 7678 9332

**NALLANERAM MANI FORTUNE WEDNESDAY**
DrawDate on:21/02/24

DAY - NALLANERAM SERIES Dr No:227
1st Prize Rs.50000/- 225285
2nd Prize Rs.7000/- 40266
3rd Prize Rs.3500/-
01138 01738 03760 13686 13975
17807 20341 31919 85365 89789
4th Prize Rs.200/-
1139 1174 2427 2597 4197 5162 5252
7750 7947 8931
5th Prize Rs.100/-
0824 2332 3277 4565 4638 5632 7747
8403 8768 9517
6th Prize Rs.50/-
0136 2389 3427 5309 6624 7885 9195
0441 2480 3470 5522 6684 7888 9248
0468 2484 3610 5662 6722 8042 9315
0778 2505 3732 5681 6725 8139 9398
0919 2616 3742 5713 6799 8183 9419
1058 2646 3896 5835 6841 8226 9562
1166 2729 4047 6024 7060 8254 9591
1200 2831 4205 6073 7156 8579 9595
1328 2909 4252 6202 7219 8580 9920
1339 2940 4430 6255 7558 8604 9983
1512 2948 4803 6272 7616 8614
1757 3032 4830 6283 7735 8648
1903 3091 5026 6300 7760 8891
2163 3164 5041 6390 7794 8969
2347 3196 5168 6460 7800 9174

DAY - MANI SERIES Dr No:86
1st Prize Rs.50000/- 351200
2nd Prize Rs.7000/- 35060
3rd Prize Rs.3500/-
09977 12244 20202 47353 58514
67648 68046 70331 97136 98286
4th Prize Rs.200/-
2189 2665 3515 3791 5000 6705 7277
7559 7772 8416
5th Prize Rs.100/-
0851 2198 2666 3808 5104 5229 5511
6089 6527 7564
6th Prize Rs.50/-
0080 1576 2998 3835 5251 6404 8614
0208 1582 3015 3966 5574 6455 8649
0231 1767 3026 3995 5577 6562 8992
0562 1784 3077 4118 5643 6662 9108
0569 1884 3087 4402 5666 6752 9355
0814 1906 3166 4589 5778 6912 9489
0832 1946 3185 4598 5819 7031 9563
0923 2001 3209 4723 5876 7065 9600
0945 2083 3210 4729 6103 7269 9612
1127 2457 3222 4903 6141 7489 9692
1171 2487 3226 4914 6194 7503
1242 2495 3574 4934 6209 7645
1245 2526 3693 4994 6294 7788
1499 2588 3712 5049 6352 8072
1508 2884 3714 5162 6362 8451

**KUMARAN VISHNU STAR WEDNESDAY**
DrawDate on:21/02/24

DAY - KUMARAN SERIES Dr No:227
1st Prize Rs.50000/- 558245
2nd Prize Rs.7000/- 42706
3rd Prize Rs.3500/-
10020 13119 17440 24172 34104
55483 57233 70635 71207 94810
4th Prize Rs.200/-
0659 2072 2195 2368 2559 6410 6750
6986 7025 8800
5th Prize Rs.100/-
0754 1091 1893 2561 2647 3422 4829
7197 7536 8432
6th Prize Rs.50/-
0071 1443 2761 4436 6147 7228 8919
0196 1521 3039 4860 6413 7246 8983
0274 1546 3164 4957 6454 7343 9266
0611 1577 3171 5174 6518 7368 9293
0656 1683 3296 5214 6594 7520 9296
0662 1818 3348 5438 6630 7531 9440
0829 1884 3469 5490 6667 7569 9470
0844 1923 3538 5525 6719 7656 9495
0868 1973 3588 5798 6741 7719 9676
0895 1991 3852 5844 6752 7775 9699
1006 2280 3872 5896 6837 7979
1113 2421 3914 5947 6899 8172
1199 2465 3943 6085 6927 8207
1425 2588 3996 6093 6973 8542
1427 2624 4022 6101 7117 8654

DAY - VISHNU SERIES Dr No:227
1st Prize Rs.50000/- 356116
2nd Prize Rs.7000/- 42380
3rd Prize Rs.3500/-
30132 43585 44072 51801 61251
65279 71411 71646 74009 95109
4th Prize Rs.200/-
0766 1919 2280 2837 2887 5253 7066
7158 7619 9776
5th Prize Rs.100/-
0271 3296 4094 4131 5515 5534 5551
9240 9477 9871
6th Prize Rs.50/-
0001 1480 3393 4199 5650 7436 8881
0224 1675 3474 4233 5958 7510 8956
0284 1832 3523 4361 5980 7514 9162
0310 1889 3524 4430 6197 7592 9343
0452 2030 3528 4527 6244 7642 9453
0627 2040 3625 4539 6475 7796 9582
0650 2245 3646 4717 6533 7957 9624
0712 2503 3661 4911 6588 8032 9661
0776 2575 3688 4949 6725 8053 9850
1139 2718 3871 4972 6877 8321 9994
1183 2721 3896 5019 6983 8369
1199 2848 3917 5213 7020 8471
1250 2866 4014 5242 7026 8653
1266 3156 4138 5307 7106 8768
1376 3218 4144 5542 7193 8837

**SWARNALAXMI LION EMERALD WEDNESDAY**
DrawDate on:21/02/24

SWARNALAXMI SERIES Dr No:227
1st Prize Rs.50000/- 952921
2nd Prize Rs.7000/- 85441
3rd Prize Rs.3500/-
17442 28409 28641 39465 41969
52129 63772 74728 85916 96166
4th Prize Rs.200/-
0605 2089 2650 3389 3489 4321 4526
6001 7348 9500
5th Prize Rs.100/-
2783 3157 3349 4046 6039 7292 7625
7834 8193 8972
6th Prize Rs.50/-
0069 1412 3327 4955 6658 7733 8944
0326 1531 3419 4986 6693 8047 9042
0628 1560 3566 5065 6737 8059 9295
0694 1708 3567 5253 6769 8095 9455
0697 1718 3761 5297 6814 8135 9565
0998 1868 3832 5358 6896 8166 9636
1142 1945 3968 5694 7102 8191 9707
1198 1968 3998 5792 7103 8218 9752
1233 2290 4122 5864 7429 8439 9980
1267 2297 4451 6069 7462 8668 9999
1301 2309 4460 6119 7508 8684
1305 2620 4742 6201 7642 8718
1323 2859 4806 6326 7667 8722
1387 3238 4887 6466 7684 8777
1407 3260 4952 6592 7712 8878

DAY - LION SERIES Dr No:86
1st Prize Rs.50000/- 262315
2nd Prize Rs.7000/- 95861
3rd Prize Rs.3500/-
16611 27424 38589 49115 49783
51150 62628 62985 73144 84686
4th Prize Rs.200/-
0072 0077 0724 1573 2028 2294 5644
5906 6136 7516
5th Prize Rs.100/-
0609 1127 1180 1784 2058 3166 4503
5028 6382 8281
6th Prize Rs.50/-
0149 1548 2698 4663 6458 7830 9130
0237 1674 2725 4819 6462 7882 9146
0474 1686 2789 5203 6582 8005 9196
0517 1761 2848 5371 6596 8034 9402
0518 1778 3272 5418 6740 8102 9455
0566 1910 3587 5529 6752 8321 9484
0595 1954 3806 5819 6797 8350 9651
0729 2247 3925 5956 6901 8499 9693
0769 2255 4010 6012 7087 8878 9746
0882 2286 4159 6019 7121 8981 9959
0975 2320 4195 6034 7158 9064
1039 2385 4210 6305 7266 9069
1248 2424 4227 6317 7349 9073
1443 2574 4290 6334 7373 9104
1515 2602 4338 6373 7692 9110

## వారం - వర్జ్యం

తేది : 22-02-2024, గురువారం,
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
మాఘ మాసం, ఉత్తరాయనం
శిశిర ఋతువు, శుక్లపక్షం
త్రయోదశి మ.1.22,పుష్యమి సా.4.42
వ.తె.6.57-ఉ.8.44, దు.ఉ.10.33-11.20
2) మ.3.13-4.00, శతభిష కార్తె
శుభసమయం ఉ.7.45-8.20
రాహుకాలం-మ.1.30-3.00 వరకు

## వార్తాఫలం

**మేషం :** మీ నేర్పుతో ప్రతిభాపాటవాలతో అందరినీ ఆకట్టుకుంటారు. దైవదర్శనం.

**వృషభం :** ముఖ్యమైన వ్యక్తి తన సహకారాన్ని మీకు అందిస్తారు. మనశ్శాంతిని కలిగి ఉంటారు.

**మిథునం :** వ్యాపారస్తులకు అనుకూలంగా ఉంటుంది. పొదుపు పథకాలను పాటిస్తారు.

**కర్కాటకం :** వృత్తి యందు మీకు అవసరమైన వసతులను ఏర్పరచుకుంటారు. ధనలాభం.

**సింహం :** ఆహార విషయంలో తగు జాగ్రత్తలు పాటించవలసి ఉంటుంది. ప్రయాణాలు లాభించవు.

**కన్య :** సహోదర వర్గంతో ఏర్పడిన విభేదాలను సామరస్యంగా పరిష్కరించుకుంటారు.

**తుల :** ముఖ్యమైన కార్యక్రమాలలోఆటంకాలు తొలగిపోతాయి. ధనలాభం.

**వృశ్చికం :** సంతాన విషయమై దీర్ఘాలోచనలు సాగిస్తారు. మానసిక ప్రశాంతత లభిస్తుంది.

**ధనుస్సు :** కొత్తవారిని నమ్మి కీలకమైన బాధ్యతను వారికి అప్పగిస్తారు. వాహన యోగం.

**మకరం :** ముఖ్యమైన వస్తువులు సరియైన సమయంలో కనబడక కలవరపడతారు.

**కుంభం :** కోర్టు వ్యవహారాలు వాయిదా పడతాయి. చర్చలు ఫలవంతంగా సాగుతాయి.

**మీనం :** వ్యాపార విస్తరణపైన ప్రధానంగా దృష్టిని సారిస్తారు. కాంట్రాక్టులు, లాభిస్తాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కో, హైదరాబాద్

## ఎస్సై సహా ముగ్గురు మృతి

>> జిల్లాలకు చెందిన ముగ్గురు హైదరాబాద్ నుంచి కర్నూల్‌కు తిరుగు ప్రయాణంలో ఈ సంఘటన చోటుచేసుకుంది.కర్నూల్ జిల్లా పీపల్లికి పోలీస్ ఎస్సై నంబూరి వెంకటరమణ(55)తో పాటు పవన్‌సాయి(25)లతో కారు డ్రైవర్ చంద్ర హైదరాబాద్ నుంచి మధ్యాహ్నం బయలుదేరి సాయంత్రం భూత్పూర్ మండలం అన్నాసాగర్‌కు సమీపంలో జాతీయ రహదారిపై ఉన్న చెట్టుకు ఢీకొట్టగా ఎస్సైతో సహ ముగ్గురు అక్కడికక్కడే ప్రాణాలు విడిచారు.కారు డ్రైవర్ చంద్ర అతివేగం, నిర్లక్ష్యంతో కారును తోలడం వల్లే కారు చెట్టుకు ఢీకొట్టి పల్టీకొట్టడంతో కారులో డ్రైవర్,ఎస్సై మరో వ్యక్తి పవన్‌సాయి మృతి చెందినట్లు పేర్కొన్నారు. సీఐ రామకృష్ణ పర్యవేక్షణలో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై శ్రీనివాసులు తెలిపారు.

## కారుణ్య నియామకాలు

>> రూ.కోటి ప్రమాదబీమా అవగాహన ఒప్పందం పురోగతి గురించి ఆరా తీశారు. ప్రమాదభరితమైన బొగ్గు రంగంలో పనిచేస్తున్న 43 వేల మంది ఉద్యోగులకు కోటి రూపాయల ప్రమాద బీమా అందించడం ద్వారా వారి కుటుంబాలకు ఆర్థికభద్రత కల్పించిన వారమవుతామని అన్నారు. ఇప్పటి వరకు కోలిండియాలో ఇలాంటి ఒప్పందం లేదని, త్వరలో మిగిలిన బ్యాంకులతోను ఈ ప్రమాద బీమా సౌకర్యాన్ని కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని సీఎండీ బలరాం ఉపముఖ్యమంత్రికి వివరించారు.కోటి ప్రమాద బీమాపై కార్మికులకు అవగాహన కల్పిం చాలని డిప్యూటీ సీఎం సూచించారు. సింగరేణి ఆధ్వర్యంలో కొత్తగూడెంలో నిర్మించిన 10.5 మెగావాట్ల సోలార్ ప్లాంట్‌ను ఈ నెల 26వ తేదీన ఆవిష్కరణకు ఏర్పాట్లు చేయాలని డిప్యూటీ సీఎం సింగరేణి అధికారులను ఆదేశించారు. సింగరేణి ఆధ్వర్యంలో చేపట్టిన మిగిలిన సోలార్ ప్లాంట్లను త్వరగా పూర్తి చేయాలన్నారు. సింగరేణి ఉద్యోగులు, అధికారుల సౌకర్యార్థం హైదరాబాద్‌లో నిర్మించతలపెట్టిన అతిథి గృహం భూమిపూజ కార్యక్రమానికి ఏర్పాట్లు చేయాలన్నారు. త్వరలోనే రాష్ట్ర ప్రభుత్వం తరపున హాజరై శంకుస్థాపన చేస్తామన్నారు. సింగరేణి కార్మికుల సంక్షేమం కోసం సహకారం అందించేందుకు ప్రభుత్వం సంసిద్ధంగా ఉన్నట్లు పేర్కొన్నారు. ఇదే కాకుండా గోదావరిఖని, మంచిర్యాల కార్మికులకు సురక్షిత మంచినీరు అందించేందుకు వీలుగా చేపట్టిన ర్యాపిడ్ గ్రావిటీ ఫిల్టర్లను ప్రారంభించడానికి సిద్ధం చేయాలన్నారు.

# బస్సులన్నీ మేడారం వైపే..

## జిల్లాల నుంచి రాజధానికి వచ్చేందుకు ప్రజల అవస్థలు

## హైదరాబాద్‌లోనూ తక్కువ సంఖ్యలో సిటీ బస్సులు

## ప్రజలు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలి : సజ్జన్నార్



**హైదరాబాద్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త :** తెలంగాణ కుంభమేళాగా పేరుగాంచిన మేడారం జాతరకు టీఎస్‌ఆర్టీసీ భారీ సంఖ్యలో బస్సులను నడుపుతోంది. ఈ జాతర కోసం ఆర్టీసీ రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి 6 వేల బస్సులు నడుపుతోంది. ఇందుకోసం రాష్ట్రంలోని దాదాపు అన్ని డిపోల నుంచి మేడారంకు ప్రత్యేక బస్సు సర్వీసులు నడిపిస్తోంది. అయితే, రాష్ట్రంలోని బస్సుల లో టీఎస్‌ఆర్టీసీ దాదాపు 75 శాతం బస్సులు మేడారం జాతరకే నడుపుతుండటంతో జిల్లాల నుంచి రాజధాని హైదరాబాద్‌కు వచ్చే ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌కు సమీపంలోని జిల్లాలైన ఉమ్మడి వరంగల్, ఉమ్మడి నల్లగొండ, ఉమ్మడి మెదక్, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాల ప్రజలు ప్రతీరోజూ వేల సంఖ్యలో వివిధ వ్యాపార, వాణిజ్య, ఉద్యోగ కార్యకలాపాల నిమిత్తం వస్తుంటారు. వారి పనులన్నీ పూర్తయిన తరువాత తిరిగి తమ సొంత జిల్లాలకు వెళతారు. ఇలా కనీసం ప్రతీ రోజూ హైదరాబాద్ నగరానికి వచ్చిపోయే ప్రజల సంఖ్యనే వేలల్లో ఉంటుంది. అయితే, టీఎస్‌ఆర్టీసీ మేడారం జాతరను దృష్టిలో ఉంచుకుని బస్సులన్నీ అక్కడికే నడుపుతుం డటంతో ఆయా జిల్లాల నుంచి ప్రతీ రోజూ రాజధానికి వచ్చే ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇదే అదనుగా ప్రైవేటు వాహనాల యజమానులు ప్రయాణికుల వద్ద నుంచి ఇష్టారీతిన డబ్బులు వసూలు చేస్తున్నారు. ఇదిలా ఉండగా, రాజధాని హైదరాబాద్ నగరంలోనూ ప్రయాణికుల పరిస్థితి ఈ విధంగానే ఉంది. ఉమ్మడి హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల పరిధిలో వందలాది సిటీ బస్సులు వేల సంఖ్యలో ప్రయాణికులను తమ గమ్యస్థానాలకు చేరుస్తుంటాయి. ముఖ్యంగా రాజధాని హైదరాబాద్ శివారు ప్రాంతాలైన ఘట్‌కేసర్, హయత్ నగర్, గండిపేట తదితర ప్రాంతాల నుంచి సైతం వేలాది మంది ప్రయాణికులు నగరంలోని పలు రూట్లల్లో విద్య, ఉద్యోగ, వ్యాపారపనుల నిమిత్తం సిటీ బస్సులను ఆశ్రయిస్తుంటారు.

అయితే, నగరంలోని డిపోల పరిధిలో ఉన్న బస్సులలో సైతం దాదాపు 75 శాతం బస్సులను మేడారం జాతరకే తరలించ డంతో బస్సులు లేక ఇబ్బందులు పడుతున్నామని నగర ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా 113 రూట్లో గతంలో గంటకు 6 బస్సుల వరకు నడుస్తుండగా మేడారం జాతర కారణంగా కేవలం ఒకే ఒక బస్సు నడుస్తున్నదనీ, దీంతో బస్సుల కోసం ఎదురు చూసే ఓపిక లేక ప్రైవేటు కార్లు, ఆటోలతో పాటు క్యాబ్‌లను ఆశ్రయించాల్సిన పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు, మేడారం జాతరకు రాష్ట్రంలోని వివిధడిపోల నుంచే కాకుండా నగరంలోని పలుడిపోల నుంచి బస్సు లను నడిపిస్తున్నందున ఇబ్బందులు ఏర్పడుతు న్నాయని టీఎస్ ఆర్టీసీ ఎండి సజ్జన్నార్ పేర్కొన్నారు. తప్పని పరిస్థితుల్లో ప్రజలు ప్రత్యామ్నాయ మార్గాలలో గమ్యస్థానాలకు చేరుకోవాలని సూచించడం గమనార్హం.

## సమ్మక్క, సారక్క స్ఫూర్తితో నియంతృత్వ పాలనకు చరమగీతం: మంత్రి కొండా సురేఖ



**హైదరాబాద్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త :** సమ్మక్క, సారక్క స్ఫూర్తితో సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో సంకల్ప బలంతో పోరాటం చేసి తెలంగాణలో నియంతృత్వ పాలనకు చరమగీతం పాడిందని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కొలువైన వెంటనే మేడారం జాతరను నిర్వహించుకునే అవకాశం కలగడం అదృష్టంగా భావిస్తున్నట్లు చెప్పారు. ఈమేరకు మంత్రి కొండా బుధవారం మీడి యాకు విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. సమ్మక్క, సారమ్మ నామ స్మరణతో రాష్ట్రమంతా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొందన్నారు. నియంతృత్వానికి వ్యతిరేకంగా సమ్మక్క, సారక్క వీర పోరాటం చేసి వీర మరణం పొందినా తెలంగాణ ప్రజల గుండెల్లో సదా జీవించే ఉన్నా రన్నారు. ఆత్మగౌరవమే ఆభరణంగా బతుకుతున్న తెలంగాణ బిడ్డలకు సమ్మక సారక్కలే స్ఫూర్తి ప్రదాతలని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మేడారం జాతరను అత్యంత వైభవోపేతంగా నిర్వహించేందుకు సకల ఏర్పాట్లను చేసిందన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో మేడారం జాతరకు జాతీయ హోదా తేలేక పోయారనీ, కాంగ్రెస్ ప్రభుత్వం జాతీయ హోదా తీసుకు రావడానికి శాయశక్తులా ప్రయత్నం చేస్తుందన్నారు. ప్రభుత్వం కల్పించిన అన్ని సదుపాయాలను వినియోగించుకుంటూ గుండెల నిండా భక్తితో అమ్మవార్లను దర్శించుకుని క్షేమంగా ఇళ్లకు చేరుకోవాలని ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## యూజీసీ జాయింట్ సెక్రెటరీగా ప్రొఫెసర్ వెంకటేశ్వర్లు

**హైదరాబాద్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త :** యూనివర్సిటి గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ ) జాయింట్ సెక్రెటరీగా తెలంగాణకు చెందిన ప్రొఫెసర్, డాక్టర్ డి వెంకటేశ్వర్లు నియమితులయ్యారు. ఈ మేరకు ఉత్తర్వులు జారీ అయ్యాయి. యూజీసీ జాయింట్ సెక్రెటరీగా నియమితులైన వెంకటేశ్వర్లు ప్రస్తుతం బషీర్‌బాగ్ న్యాయకళాశాల ప్రిన్సిపల్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ఉస్మానియా లా డిపార్ట్‌మెంట్ బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మన్‌గా, పాలమూరు యూనివర్సిటీ లా శాఖ డీన్‌గా కొనసాగుతున్నారు.

## మేడారం జాతరకు రూ.3.14 కోట్లు కేటాయింపు

**హైదరాబాద్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:** మేడారం జాతర నిర్వహణకు 3.14 కోట్ల రూపాయల మేర నిధుల విడుదలకు కేంద్రం ఆమోదం తెలిపింది. ఇందులో కేంద్ర గిరిజన మంత్రిత్వ శాఖ 2.30 కోట్ల రూపాయలు, కేంద్ర పర్యాటక శాఖ 0.84 కోట్ల రూపాయలను విడుదల చేయనున్నాయి. ఇప్పటికే గిరిజన సర్క్యూట్ పేరిట మేడారం చుట్టుపక్కల ఉన్న పర్యాటక కేంద్ర ప్రాంతాల్లో 80 కోట్ల రూపాయలతో పలు అభివృద్ధి పనులు చేసింది. ఈ మేరకు బుధవారం కేంద్రం ఒక ప్రకటనలో వీటి వివరాలు వెల్లడించింది. గతంలో మేడారంలో మౌలిక సదుపాయాల కల్పన, జాతర నిర్వహణకు 18.50 కోట్ల రూపాయలు ఖర్చు చేసింది. జాతర జరిగే నాలుగు రోజుల పాటు 350 మంది నాట్యకారులతో జాతీయ గిరిజన నృత్య వేడుకలు నిర్వహించడం, బహుమతులు అందిస్తోంది. మేడారం జాతరకు చుట్టుపక్కల రాష్ట్రాలతో పాటు, రాష్ట్రం నుండి లక్షలాదిగా తరలివచ్చే భక్తుల సౌకర్యార్థం దక్షిణ మధ్య రైల్వే శాఖ ప్రత్యేకంగా 30 రైళ్లను నడుపుతోంది. కాగా గిరిజన సంస్కృతి, వారి అభివృద్ధికి కేంద్రం పలు చర్యలు చేపట్టింది. మ్యూజియం, ఓపెన్ ఆడిటోరియంలలో గిరిజన ఉత్పత్తుల ప్రదర్శనలు ఏర్పాటు చేయడం, గిరిజన యువతకు సాధికారత కార్యక్రమాలు, ఏకలవ్య, గురుకుల పాఠశాలల విద్యార్థులకు గిరిజన కళలు, సాహిత్యం మీద పోటీలు నిర్వహించడం, కోయ గ్రామం నమూనాను పునరుద్ధరించడం, మేడారం జాతర డాక్యుమెంటరీ రూపొందించడం, గిరిజన వంటకాలను ప్రదర్శించే స్టాళ్లను ఏర్పాటు చేయడం చేస్తోంది. ట్రైబల్ హోంలు, సోలార్ లైట్లు ఏర్పాటు చేయడం, వెనకబడిన గిరిజన జాతుల అభివద్ధి నిమిత్తం పీఎం జన్ మన్ కార్యక్రమం, స్కాలర్‌షిప్‌లు, రుణాలు, రక్తహీనత తొలగింపు తదితర కార్యక్రమాలను గిరిజన మంత్రిత్వ శాఖ అమలు చేస్తోంది.

## ఢిల్లీ లిక్కర్ స్కాం..ఎంఎల్‌సి కవితకు సిబిఐ నోటీసులు

# 26న విచారణకు రావాలని ఆదేశం

**హైదరాబాద్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:** ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో బిఆర్ఎస్ ఎంఎల్‌సి, తెలంగాణ మాజీ సిఎం కెసిఆర్ తనయ కవితకు సిబిఐ మరోసారి నోటీసులు జారీ చేసింది. ఈనెల ఢిల్లీలో విచారణకు హాజరు కావాలని సిబిఐ అందులో ఆదేశించింది. లిక్కర్ స్కాం కేసులో గతంలో సిబిఐ అధికారులు కవితను హైదరాబాద్‌లో ఆమె ఇంటి వద్ద విచారించడం తెలిసిందే. దీంతో పాటు కవితను ఈడీ అధికారులు ఢిల్లీలోని తమ కార్యాలయంలో పలుదఫాలు విచారించారు. తాజాగా ఈడీ పంపిన నోటీసులకు కవిత విచారణకు విచారణకు హాజరు కాలేదు. దీనిపై సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేసి, మహిళల విచారణలో ఈడీ అధికారులు వివక్షతను చూపుతు న్నారని కోరారు. దీనిపై సుప్రీం కోర్టులో విచారణ జరుగుతోంది. ఇదే సమయంలో లిక్కర్ కేసుకు సంబంధించి సిబిఐ రంగంలో దిగి కవితకు తాఖీదులు ఇవ్వడం గమనార్హం. దీనిపై కవిత స్పందన ఎలా వుంటుందో? చూడాల్సి ఉంది.

# నాణ్యమైన విద్యుత్‌ను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధం

## రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా విద్యుత్ సరఫరాకు ఏర్పాట్లు పూర్తి

## కావాలని అసత్యాలు ప్రచారం చేసే వారిపై అప్రమత్తంగా ఉండండి

## విద్యుత్ శాఖ అధికారులతో సమీక్ష సమావేశంలో భట్టి విక్రమార్క



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, ఫిబ్రవరి21:** రాష్ట్రంలోని రైతులు, వ్యాపారులు, వినియోగదారులందరికీ నాణ్యమైన విద్యుత్‌ను సంపూర్ణంగా అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్దంగా ఉందని డిప్యూటీ సిఎం, ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. రానున్న వేసవి కాలంలో రాష్ట్రంలో విద్యుత్ కొరత లేకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. రానున్న వేసవిలో విద్యుత్ సరఫరాకు సంబంధించిన ఏర్పాట్లపై బుధవారం సిఎండి రిజ్వీతో కలిసి ట్రాన్స్‌కో ఎస్సీలతో సచివాలయం నుంచి డిప్యూటీ సిఎం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. క్షేత్ర స్థాయిలో పనిచేసే విద్యుత్ శాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడటం తనకు సంతోషంగా ఉందని అన్నారు. అత్యధిక విద్యుత్ డిమాండ్ ఉన్నా కూడా సరఫరా చేసే సామర్థ్యం ఉన్నప్పటికీ కొన్ని చోట్ల చిన్నపాటి ఇబ్బందులు వస్తున్నట్లు తన దృష్టికి వచ్చిందని తెలిపారు. మెయింటెన్స్, ఓవర్‌లోడ్ ఈ రెండు అంశాలు సందర్భంలో ఇబ్బందులు వస్తున్నాయని, వీటిని సమన్వయం చేసుకుని తక్కువ సమయంలో పరిష్కరిస్తే ఎలాంటి ఫిర్యాదులు ఉండవని తెలిపారు. కమర్షియల్ ఏరియాలో మెయింటెన్స్ కోసం రాత్రివేళ లైన్‌క్లియరెన్స్ (ఎల్‌సి)తీసుకోవాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఒక ప్రాంతం తర్వాత మరొక ప్రాంతాల్లో అది కూడా తక్కువ సమయం ఎల్‌సి తీసుకోవాలని, ఎల్‌సీ తీసుకునే సమయాన్ని ఆయా ప్రాంతాల్లోని వినియోగదారులకు ముందే తెలియజేయాలని సూచించారు. ఎమ్మెల్యేలు, ఎంపీలతో స్థానిక విద్యుత్ అధికారులు మాట్లాడి డిమాండ్‌కు తగినంతగా విద్యుత్ సరఫరా చేసే సామర్థ్యం ఉన్న విషయాన్ని వివరించాలని తెలిపారు. గత ఏడాదికి ఈ ఏడాదికి డిమాండ్ ఎంత పెరిగింది, ఆ మేరకు సప్లయ్ ఎలా పెంచుతున్నామని ఘనాంకాలతో స్థానికంగా మీడియాకు అందించాలని కోరారు. రానున్న మూడు నెలలు విద్యుత్ డిమాండ్ ఉంటుందన్న విషయాన్ని గమనంలో పెట్టుకొని గత నాలుగు నెలలుగా శాఖ పరంగా కసరత్తు చేసి ఏర్పాటు పూర్తి చేసుకున్నామని వివరించారు. రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా విద్యుత్ సరఫరాకు ఇప్పటికే ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. గత పాలకులు చేసింది తక్కువ ప్రచారం ఎక్కువ చేసుకున్నారని కావాలని అసత్యాలు ప్రచారం చేసుకున్నారని పేర్కొన్నారు. కావాలని అసత్యాలు ప్రచారం చేసే వారిపై సైబర్ క్రైమ్‌లో ఫిర్యాదు చేయాలని అధికారులకు డిప్యూటీ సిఎం సలహా ఇచ్చారు.

జిల్లా స్థాయి అధికారులు క్షేత్ర స్థాయిలో తిరుగుతూ ఎటువంటి ఇబ్బందులు ఉన్నా సిఎండికి ఆ తర్వాత తనకు తెలియజేయాలని తాము 24 గంటలు అధికారులకు అందుబాటులో ఉంటామని వీడియో కాన్ఫరెన్స్‌లో డిప్యూటీ సిఎం భరోసా ఇచ్చారు. ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించేందుకు కాల్‌సెంటర్‌ను బలోపేతం చేయాలని, వినియోగదారుల నుంచి వచ్చే ప్రతి కాల్‌ను రికార్డు చేయాలని, ఆ ఫిర్యాదులకు ఏ పరిష్కారం చూపారో ఎప్పటికప్పుడు తనకు తెలియజేయాలని అధికారులను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో దక్షిణ డిస్కం సిఎండీ ముషరాఫ్ ఫరూకీ, ఉత్తర డిస్కం సిఎండి కె.వరుణ్‌రెడ్డి, ట్రాన్స్‌కో జెఎండీ శ్రీనివాస్, 37 జిల్లాల ఎస్‌ఈలు పాల్గొన్నారు.

## యూపీలో ఎస్పీ, కాంగ్రెస్‌ల పొత్తు

## 17 లోక్‌సభ స్థానాలు కాంగ్రెస్‌కు ఆఫర్ చేసిన ఎస్పీ

**హైదరాబాద్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త :** యూపీలో రానున్న లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్‌తో ఎస్పీ పొత్తు ఖాయమని సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్ వెల్లడించారు. రానున్న లోక్‌సభ ఎన్నికల్లో కలిసి పోటీ చేసే అంశాన్ని కాంగ్రెస్ ఎస్పీల మధ్య విభేదాలు ఉన్నాయని వస్తున్న వార్తలను ఆయన కొట్టిపారేశారు. యూపీలో పొతునత ఉంటుందని వెల్లడించారు. సీట్ల సర్దుబాటు కూడా త్వరలో కొలిక్కి వస్తుందని పేర్కొన్నారు. రాహుల్‌గాంధీతో ఎటువంటి విభేదాలు లేవని అన్నారు. కూటమి విషయంలో ఉత్తర్‌ప్రదేశ్‌లో విపక్ష కూటమి కొనసాగుతుందని, మాలో మాకు విభేదాలేమి లేవు. త్వరలో వివరాలు వెల్లడిస్తాం అని తెలిపారు. సీట్ల సర్దుబాటుపై స్పష్టత రాగానే రాహుల్ యాత్రలో పాల్గొననున్నట్లు తెలిపారు. కాగా యూపీలో కాంగ్రెస్ ఎస్పీల మధ్య సీట్ల సర్దుబాట్లు, పొత్తులపై జరిగిన సంప్రదింపులు విజయవంతమైనట్లు సమాచారం. రాహుల్‌తో ఎస్పీ అధినేత అఖిలేష్ మాట్లాడినట్లు తెలిసింది. ఈ సంప్రదింపుల్లో ప్రియాంకాగాంధీ కీరోల్ పోషించినట్లు కాంగ్రెస్ వర్గాలు చెప్పాయి. రాష్ట్రంలో కాంగ్రెస్‌కు 17 లోక్‌సభ స్థానాలను ఎస్పీ ఇవ్వజూపినట్లు తెలిసింది. ఇదే అంశాన్ని కాంగ్రెస్ సైతం ధృవీకరించింది. త్వరలో పొత్తుకు సంబంధించి సంయుక్త ప్రకటన రానున్నట్లు సమాచారం.

## అగ్ని ప్రమాద బాధితులను ఆదుకుంటాం: మంత్రి పొన్నం



**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** అగ్ని ప్రమాదంలో సర్వస్వం కోల్పోయిన బాధిత కుటుంబాలను ప్రభుత్వం తరపున అన్ని విధాల ఆదుకుంటామని బీసీ సంక్షేమ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హామీ ఇచ్చారు. కరీంనగర్ లోని ఆదర్శనగర్‌లో మంగళవారం అగ్ని ప్రమాదంలో దాదాపు 21 పూరి గుడిసెలు దగ్ధమయ్యాయి. బుధవారం ఘటన స్థలాన్ని మంత్రి పరిశీలిం చారు. ఈ సందర్భంగా బాధితులతో మాట్లా డారు. ప్రమాదం జరిగిన తీరు.. నష్టం వివరాలు అడిగి తెలుసుకున్నారు. బాధితులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా అన్ని రకాలుగా ఆదుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి విలేకరులతో మాట్లాడుతూ.. అగ్ని ప్రమాదంలో నష్టపోయిన వారంతా రోజువారి కూలి పని చేసుకునే నిరుపేదలేనని పేర్కొన్నారు. ప్రమాదంలో బట్టలు, నిత్యవసర వస్తువులు, సర్టిఫికెట్లు దగ్ధం కావడం దురదృష్టకరమని తెలిపారు. వీరికి తాత్కాలికంగా భోజన వసతి, నివాసం ఉండేందుకు ఏర్పాట్లు చేశామని పేర్కొన్నారు. ప్రభుత్వంతో పాటు పార్టీ తరపున కూడా వారికి సామాగ్రి అందిస్తామని చెప్పారు. కొద్ది రోజుల్లో వారికి శాశ్వతంగా కూడా గృహ వసతి కల్పిస్తామని చెప్పారు. రాజీవ్ గాంధీ స్వగృహతో పాటు వేరే చోట వారు నివాసం ఉండేలా చూస్తామని పేర్కొన్నారు. బాధితులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా కలెక్టర్‌తో పాటు జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించినట్లు తెలిపారు. ప్రజా పాలనలో భాగంగా నియోజక వర్గానికి 3500 నుంచి 4000 ఇల్లు నిర్మించి ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఇందులో అగ్ని ప్రమాద బాధతులకు మొదటి ప్రాధాన్యతలో ఇల్లు నిర్మించి ఇస్తామని తెలిపారు. పూరి గుడిసెలతో పాటు ఇల్లు లేని పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇస్తామని తెలిపారు. జిల్లాలో కబ్జాకు గురైన ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకొని పేదలకు అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. జిల్లా ఇన్చార్జి మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి త్వరలో జిల్లాలో పర్యటించనున్నారని, ఈ మేరకు అన్ని సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని మంత్రి చెప్పారు. తమ ప్రభుత్వం పేదలకు అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ ఆర్డీవో కే.మహేశ్వర్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, స్థానిక కార్పొరేటర్ మేచినేని అశోక్‌రావు, కాంగ్రెస్ నాయకులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, వైద్యుల అంజన్‌కుమార్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సాగుకే రైతు భరోసా

## పంట పండించే భూములకే వర్తింపు

## బంజరు, కొండలు, గుట్టలకు చెక్

## ఉపగ్రహ ఛాయా చిత్రాల ద్వారా సర్వే

## పక్కాగా లెక్కలు తేల్చే పనిలో రేవంత్‌రెడ్డి సర్కార్

**హైదరాబాద్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని రేవంతరెడ్డి సర్కార్ ఆరు గ్యారంటీ పథకాల అమలులో కఠిన ఆంక్షలు, నిబంధనలు విధించేందుకే ప్రాధాన్యతన నిస్తోంది. ఈ నేపథ్యంలో రైతు భరోసా (రైతు బంధు) పథకాన్ని సాగు భూములకే పరిమితం చేయాలని కీలక నిర్ణయం తీసుకుంది. ఇందుకు పక్కాగా రాష్ట్రంలో వాస్తవంగా సాగు చేస్తున్న పంటలు, వాటి విస్తీర్ణానికి సంబంధించిన లెక్కలను తేల్చనుంది. రైతు భరోసా ఆర్థిక సహాయాన్ని అర్హులైన రైతులకు మాత్రమే అందించాలని భావిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం దాని అమలుకు కొత్త నిబంధనలపై దృష్టి సారించింది. ఇందులో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వాస్తవ సాగు భూములు, బీడు, బంజరు, ప్రభుత్వ భూములను లెక్కలు తేల్చేందుకు సిద్ధమవుతోంది. వీటిని గుర్తించేందుకు రిమోట్ సెన్సింగ్ సర్వే చేపట్టనుంది. తద్వారా సాగు భూముల వివరాలను సేకరించిన తదుపరి అర్హులను గుర్తించేందుకు అవసరమైన మార్గదర్శకాలను రూపొందించనుంది. ఈ ప్రక్రియ పూర్తి చేసిన తర్వాతనే రైతులకు పెట్టుబడి సాయం అందించనుంది.

వచ్చే వానాకాలం సీజనుకు ఎకరానికి 15 వేల రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందించనున్న దృష్ట్యా ఈ లోపు వాస్తవ సాగు భూముల వివరాలను సేకరించనుంది. దీనికి గాను ఉపగ్రహ ఛాయా చిత్రాల ద్వారా రాష్ట్రంలోని భూముల స్వరూపాన్ని తెలుసుకోనుంది. ఇందు కోసం హైదరాబాద్‌లోని నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ సహాయాన్ని తీసుకోనున్నట్లు తెలియవచ్చింది. ఇది కేంద్రం పరిధిలో ఉండటంతో అందుకు అనుమతుల కోసం ఇప్పటికే రాష్ట్ర వ్యవసాయ శాఖ అధికారులు ఢిల్లీ వెళ్లి సంప్రదింపులు జరిపినట్లు వెల్లడవుతోంది. రిమోట్ సెన్సింగ్ సర్వేకు అనుమతి ఇవ్వడంతో త్వరలోనే రాష్ట్రంలోని సాగు భూముల విస్తీర్ణం వివరాలను సేకరించే ప్రక్రియను ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తోంది. కాగా గత బిఆర్ఎస్ ప్రభుత్వం రైతు భంధు పేరుతో కొండలు, బంజరు భూములు, రోడ్లు, జాతీయ రహదారులు, చెరువులకు కూడా ప్రయోజనం కల్పించిందని నిర్ధారణకు వచ్చిన ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు వాటన్నింటికి చెక్ పెట్టనుంది. 2018లో రైతు బంధును ప్రవేశపెట్టి రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ (పెట్టుబడి సాయం)గా ఎకరానికి 8 వేల రూపాయలు ఇచ్చింది. తర్వాత దాన్ని 10 వేల రూపాయలకు పెంచింది. అయితే కాంగ్రెస్ పార్టీ ఇటీవల జరిగిన ఎన్నికల సందర్భంలో దాన్ని ఎకరానికి 15 వేల రూపాయలకు పెంచుతామని హామీ ఇచ్చింది.

అయితే రాష్ట్ర ఖజనా పరిస్థితి ఆశాజనకంగా లేకపోవడంతో ఉచితాల అమలును విచ్చల విడిగా కాకుండా, వాటిని నియంత్రించాలనే దిశగా ముందుకు వెళుతోంది. దీనికి గాను ప్రభుత్వ ఆర్థిక రోడ్ మ్యాప్ ప్రకారం రోజు వారీ కార్యకలాపాల్లో వృధా ఖర్చులను తగ్గించాలని, అలాగే అవసమైన మౌలిక సదుపాయాలపై వ్యయాన్ని అరికట్టేలా ఆర్థిక కట్టుబాట్లను అమలు చేస్తోంది. దీనికి తగినట్లుగానే రాష్ట్ర బడ్జెట్‌ను శాసనసభలో ప్రవేశపెట్టిన అనంతరం మీడియాతో చిట్‌చాట్ చేసిన సీఎం రేవంత్‌రెడ్డి రైతు భరోసా రైతుల కోసం ఉద్దేశించినదని, సాగుకు పనికిరాని భూమి కోసం కాదని స్పష్టం చేశారు. అందుకు అనుగుణంగానే ప్రభుత్వం కార్యాచరణ చేపట్టింది.

# ఆర్థిక కష్టం అనంత తీరాలకు..

## అప్పుల భారానికి తోడు చెల్లింపుల భారం

## ఈ యేడాదినుంచే చెల్లింపుల మోత

## వడ్డీలు, అసలు కూడా పదేళ్లూ గగనమే

**హైదరాబాద్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త :** సర్కార్‌కు ఆర్థిక కష్టాలు పొయ్యిమీద నుంచి పెనంలో పడనున్నాయి. ఇప్పటికే అప్పుల భారంతో సతమతమవుతున్న ప్రభుత్వం మరిన్ని ఆర్థిక కస్టనష్టాలకు చేరువవుతోంది. ఒక్క ఏడాది కాదు వచ్చే పదేళ్లు ఏటా రూ. 30వేలకోట్లకుపైగా కేవలం వడ్డీలు, రీపేమెంట్లకే చెల్లించాల్సి రానుంది. కొత్త ప్రభుత్వానికి ఈ ఏడాదినుంచి కొత్త కష్టాలు ఆర్థిక భారం రూపంలో ఎదురుకానున్నాయి. రానున్న పదేళ్లపాటు వడ్డీలు, అప్పుల రీపేమెంట్లకు ఈ ఏడాది బడ్జెట్ మొత్తం ఎంతుందో అంత వ్యయం చేయాల్సి రానుంది. ఈ ఏడాదినుంచి వడ్డీల భారంతోపాటు అప్పుల రీపేమెంట్లు మొదలు కానున్నాయి. ఇది కొత్త ప్రభుత్వానికి పెను సవాలుగా మారింది. రానున్న రోజుల్లో సంక్షేమ పథకాలతోపాటు, ఉద్యోగుల వేతనాలు, పింఛన్లు మరింత భారం కానున్నాయి. పీఆర్సీ ప్రకటిస్తే రాబడి వ్యయంలో ఇప్పుడున్న 49శాతం 55కు మించనున్నది. మిగతా 45శాతంలోనే అన్ని సంక్షేమ పథకాలను, ప్రభుత్వ ఖర్చులను, పాలననూ సాగించాల్సి రానుంది. రానున్న 10ఏళ్లపాటు చెల్లించాల్సిన అప్పులు, వడ్డీలు ఈ ఏడాదే మొదలవుతున్నాయి. దీంతో సర్కార్ ఖజానాకు ఎంత భారం పడనున్నదనేది ఇప్పటికే ఆర్థిక శాఖ గుర్తించింది. మొత్తంగా రూ. 2,31,782 కోట్లను చెల్లించాల్సి రానుందని అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో మొత్తం వివరాలను ఆర్థిక శాఖ సమగ్ర నివేదికను సిద్ధం చేసింది.

### ఏడాది వారీగా...

| ఏడాది | అప్పు | వడ్డీలు | మొత్తం |
|---|---|---|---|
| 2023-24 | 9341 | 17715 | 29245 |
| 2024-25 | 13118 | 16835 | 32142 |
| 2025-26 | 15850 | 15744 | 33783 |
| 2026-27 | 19786 | 14478 | 36453 |
| 2027-28 | 17050 | 12992 | 32231 |
| 2028-29 | 4461 | 11748 | 18398 |
| 2029-30 | 1949 | 11431 | 15569 |
| 2030-31 | 3000 | 11281 | 17470 |
| 2031-32 | 5161 | 11072 | 19348 |
| 2032-33 | 8087 | 10682 | 20809 |
| మొత్తం | 97803 | 1,33,978 | 231782 |

**ఈ ఏడాదినుంచే మొదలు కానున్న కష్టకాలం...**

ఈ ఏడాది 2023 24లో అప్పులలో ప్రిన్సిపల్ అమౌంట్ రూ. 9341 కోట్లను చెల్లించాల్సి ఉండగా, వడ్డీలే రూ. 17,715కోట్లను రుణ సంస్థలకు చెల్లించాల్సి రానుంది. దీంతో ఈ ఏడాది మొత్తం ఈ రెండు పద్దులకే రూ. 29,245కోట్లను తిరిగి చెల్లించాల్సి రానుంది. మొత్తంగా తీసుకున్న అప్పుల రీపేమెంట్లు ఈ ఏడాదితో ప్రారంభం కానుండగా రానున్న పదేళ్లలో రూ. 97803కోట్ల అసలు, రూ. 1,33,978కోట్ల వడ్డీలతో కలుపుకొని రూ. 2,31,782కోట్లను చెల్లించాల్సి రానుంది. ఇది రమారమీ రాష్ట్ర వార్షిక బడ్జెట్‌కు సమానం కానుంది. అంటే ఒక ఏడాది బడ్జెట్ అంత మొత్తాన్ని చెల్లింపుకు ఏటేటా సగటున రూ. 30వేల కోట్లకు సర్దుబాటు చేసుకోవాల్సి రానుంది. ఇప్పటికే ఉన్న ఖర్చులకు తోడు కొత్తగా ఈ ఖర్చులు ఈ ఏడాదినుంచే మొదలు కానున్నాయి. తీసుకునే అప్పుల్లో 0నుంచి ఒక ఏడాది లోపు తీర్చాల్సినవి 4.24శాతం రూ. 11768కోట్లుకాగా, 5నుంచి 7 ఏళ్లలోపు మెచ్యూరిటీకి 9.02శాతంతో రూ. 29231కోట్లు, 1నుంచి 3ఏళ్లలోపు 10.17శాతం రూ. 28వేల కోట్లఉ, 7నుంచి 15ఏళ్లలోపు 14.71శాతంతో రూ. 40,828కోట్లు, 3నుంచి 5ఏళ్లలోపు 14.50శాతంతో రూ. 48వేల కోట్లు, 15ఏళ్లపైబడి రుణాలు 42.98శాతంతో రూ. 1,17,893కోట్లుగా ఉంది. దీంతో రుణభారంతోపాటు కొత్త ప్రభుత్వానికి వడ్డీల చెల్లింపులు గుదిబండ కానున్నాయి.

తెలంగాణ ప్రభుత్వం
పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం
సంక్షిప్త టెండర్ నోటీసు
సంక్షిప్త టెండర్ ప్రకటన నం.TO/2/2023-24 తేది: 21.02.2024
పనుల మొత్తం సంఖ్య (11) : రూ. 80.00లక్షల అంచనా ధరతో టెండరు దరఖాస్తు 23.02.2024 నుండి 04.03.2024న సా॥ 5-00 గం.ల వరకు. టెండర్ షెడ్యూల్స్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, PR డివిజన్, ఇబ్రహీంపట్నం, రంగారెడ్డి జిల్లా కార్యాలయం నుండి 05-03-2024న పొందవచ్చును. మరియు జారీ అయిన తేది నుండి 06.03.2024న మ॥ 03-30 గం॥ వరకు పాల్గొనవచ్చును. ఇతర వివరాలు పైన పేర్కొన్న కార్యాలయం నుండి పొందవచ్చును. ఇమెయిల్ ID eepribp@gmail.com ఆఫీస్ ఫోన్ నెం 9440904198
సం/-. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, PR డివిజన్, ఇబ్రహీంపట్నం, రంగారెడ్డి జిల్లా
DIPR.No.2777-DP/CL/Advt/1/2023-24 తేది: 21.02.2024

తెలంగాణ ప్రభుత్వం
జైళ్ళ విభాగం
ఉత్పత్తి / సర్వీస్ పారిశ్రామిక కేంద్రాలు / యూనిట్‌లు ఆసక్తి వ్యక్తీకరణ (EOI)
తెలంగాణ జైళ్ళశాఖ తెలంగాణ రాష్ట్రంలోని జైళ్లలో ఖైదీల నైపుణ్యాభివృద్ధికి ఉత్పత్తి / సర్వీస్ పారిశ్రామిక కేంద్రాలు / యూనిట్‌లు కేంద్ర కారాగారం హైదరాబాద్, కేంద్ర కారాగారం సంగారెడ్డి మరియు జిల్లా జైలు ఖమ్మంలలో నిర్దేశిత ప్రదేశాల వద్ద నెలకొల్పడానికి ఉద్దేశించి వున్నారు. ఆసక్తి కలిగిన పేరొందిన సంస్థలు/ పార్టీల నుండి పైన పేర్కొన్న భౌగోళిక ప్రాంతాల నిర్దేశిత ప్రదేశాలలో ఫర్నీచర్ మరియు అసెంబ్లింగ్ యూనిట్‌లు నెలకొల్పడానికి ఆసక్తి వ్యక్తీకరణ కోరబడుతుంది. దరఖాస్తు దాఖలు మరియు ఈ విషయమై నియమ నిబంధనలు సవివర సమాచారాన్ని దయచేసి మా వెబ్‌సైట్ https://tsprisons.gov.in వద్ద అందుబాటులో ఉన్న సమాచార డాక్యుమెంట్‌ను సంప్రదించండి.
సం/-. డైరక్టర్ జనరల్ ఆఫ్ ప్రిజన్స్ అండ్ కరక్షనల్ సర్వీసెస్ తరపున
DIPR.No.2768-DP/CL/Advt/1/2023-24 తేది: 20.02.2024

NMDC Limited
(A Government of India Enterprise)
Regd Office: 10-3-311/A, "Khanij Bhavan", Castle Hills, Masab Tank, Hyderabad – 500 028
CIN: L13100TG1958GOI001674
NOTICE
DECLARATION OF INTERIM DIVIDEND AND RECORD DATE
The Board of Directors of the Company at its meeting held on Wednesday, the 14th February 2024, declared interim dividend of Rs. 5.75 (Rupees Five and Seventy Five Paise Only) per equity share of face value of Re. 1/- each for the financial year 2023-24. Further the Board of Directors fixed Tuesday, the 27th February 2024, as the record date for the purpose of payment of interim dividend.
The first interim dividend shall be paid / dispatched to the Equity Shareholders of the Company, as per the provisions of the Companies Act, 2013, whose names appear in the Register of Members of the Company or in the records of the Depositories as beneficial owners of the equity shares as on Tuesday, the 27th February 2024, which is the Record Date fixed for the purpose.
The above information is also available on the website of the Company: www.nmdc.co.in and also on the websites of Stock Exchanges: www.nseindia.com and www.bseindia.com.
For NMDC Limited
Sd/-
(A S Pardha Saradhi)
Executive Director (Board & Company Affairs)
and Company Secretary
Place: Hyderabad
Date : 20.02.2024


వార్త

ఉన్నత పదవిని అలంకరించినప్పుడు గర్వపడకండి. అప్పుడు పేదవారికి మీ కంటె తక్కువ స్థాయిలో ఉన్నవారికి అందుబాటులో ఉండండి.

-జరాత్రుష్ణ

# చరిత్రాత్మక తీర్పు

'రాజ్యం వీరభోజ్యం' అన్న రాజుల కాలం నాటి క్షాత్రధర్మాన్ని నేటికీ మన నేతలు మరిచిపోలేకపోతున్నారేమోననిపిస్తున్నది. డబ్బులు వెదజల్లో, మద్యం ఏరులాపారించో రిగ్గింగ్ చేసో, గజకర్ణ, గోకర్ణ, టక్కుటమార లాంటి విద్యలు ఎన్నిఅయినా ప్రదర్శించి విజయం సాధించాలనే ఏకైక లక్ష్యంగా చాలా మంది నేతలు, పార్టీలు వ్యవహరిస్తుండడంతో రాజకీయంలో గందరగోళ పరిస్థితులు నెలకొంటున్నాయి. రానురాను ఇది పెరిగిపోతుండడంతో రాజకీయ వ్యవస్థ పతనావస్థకు చేరుకుంటున్నది. ఇప్పుడు తాజాగా ఎన్నికల ప్రక్రియలో దుర్మార్గంగా వ్యవహరించి ఫలితాలు తారుమారు చేసిన సంఘటన చండీగఢ్ మున్సిపాలిటీ మేయర్ ఎన్నికల్లో చోటు చేసుకున్నది. ఏ పార్టీకి ఎంతమంది మద్దతు తెలుపుతున్నారో అంతా బహిరంగ రహస్యమే. కానీ మెజార్టీ ఉన్న పార్టీకి వచ్చిన ఓట్లలో కొన్నింటిని చెల్లవని పక్కన పెట్టి తక్కువఓట్లు వచ్చిన పార్టీ నేతను మేయర్‌గా ప్రకటించడం సుప్రీం ధర్మాసనం కల్పించుకొని తప్పును సరిదిద్దడం బహుశా దేశ చరిత్రలోనే మొదటిసారి కావొచ్చు. ఎన్నికల అధికారి హస్తలాఘవంతో చేసిన ఈ దగాను పరాజయం పాలైన పార్టీ దేశ అత్యున్నత న్యాయస్థానం తలుపుతట్టడంతో జోక్యం చేసుకొని ఈ అక్రమానికి అడ్డుకట్ట వేసింది. గత నెల30వ తేదీ చండీగఢ్ మేయర్ పదవికి జరిగిన ఎన్నికల్లో పదహారు ఓట్లతో బిజెపి అభ్యర్థి మనోజ్‌శంకర్ విజయం సాధించినట్లు రిటర్నింగ్ అధికారి ప్రకటించారు. ఆప్ అభ్యర్థికి పన్నెండు ఓట్లు మాత్రమే వచ్చినట్లు వివరించారు. ఎనిమిది ఓట్లు చుక్కలు ఉన్న కారణంగా పక్కన పెట్టామని లెక్కల్లోకి తీసుకోలేదని స్పష్టం చేశారు. దీంతో ఆమ్ ఆద్మీపార్టీ ఆప్ సుప్రీంకోర్టును ఆశ్రయించడంతో బ్యాలెట్ పత్రాలను, కౌంటింగ్ రోజు నమోదు అయిన సిసిటివీని పరిశీలించిన సుప్రీంప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం ఆమ్ ఆద్మీ అభ్యర్థి కుల్దీప్‌ను విజేతగా ప్రకటించింది. ఎన్నికల అధికారి ఎనిమిది ఓట్లపై 'ఎక్స్' అని రాసి వాటిని చెల్లనివిగా పరిగణిస్తూ తీసుకున్న నిర్ణయం సిసిటివీ ఫుటేజ్‌లో స్పష్టంగా నమోదైంది. బ్యాలెట్ పత్రాలను కౌన్సిలర్లే నిర్వీర్యం చేసుకున్నారని, అందుకే తాను వాటిపై 'ఎక్స్' మార్క్ రాసి చెల్లనివిగా లెక్కించానని ఎన్నికల అధికారి సుప్రీంకోర్టుకు సోమవారం తెలిపారు. మంగళవారం ఆ పత్రాలను తెప్పించి పరిశీలించిన ధర్మాసనం ఆ ఓట్లు ఎలా చెల్లలేదో వివరించాలని అధికారిని ధర్మాసనం నిలదీసింది. వాటిపై చిన్న చిన్న చుక్కలు ఉన్నాయని అధికారి తరపున సీనియర్‌న్యాయవాది వాదించారు. అందుకే అవి చెల్లనివిగా అంచనాకు వచ్చారని తెలిపారు. ఈ వాదనతో ధర్మాసనం ఏకీభవించలేదు. ఈ విషయంలో ఎన్నికల అధికారి ఉద్దేశ్యపూర్వకంగా ఎనిమిది ఓట్లను చెల్లనివిగా ప్రకటించారని ధర్మాసనం స్పష్టం చేసింది. ఇందులో ఆయన రెండు తప్పులు చేశారని, చట్టవిరుద్ధంగా మేయర్ ఎన్నికను తారుమారు చేశారు. రెండోది సుప్రీంకోర్టు ఎదుట తప్పుడు స్టేట్‌మెంట్ ఇచ్చారని ఇందుకు ఆయన బాధ్యతవహించాల్సిందేనని ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఎన్నికల అధికారి చర్యలు ప్రజాస్వామ్యానికి మచ్చతెచ్చేలా ఉన్నాయని అభివర్ణించింది. ఎన్నికల ఓట్ల లెక్కింపును సుప్రీం ధర్మాసనం స్వయంగా వీక్షించడం దేశ అత్యున్నత న్యాయస్థానం చరిత్రలో ఇది మొదటిసారి కావొచ్చు. న్యాయస్థానంజోక్యం కలిగించుకోకపోతే అక్రమాలకు పాల్పడిన ఎన్నికల అధికారి చేతివాటంతో తక్కువఓట్లు వచ్చిన అభ్యర్థి మేయర్‌గా ఎన్నికయ్యేవారు. సిసి కెమెరాల్లో ఎన్నికల ప్రక్రియ అంతా రికార్డు అవుతుందని తెలిసికూడా ఇంతటి అక్రమాలకు బరితెగించిపోయారంటే చట్టం, ఎన్నికలు కమిషన్ అంటే ఎంతటి భయభక్తులున్నాయో చెప్పకనే చెప్తుంది. ఇక్కడేకాదు అనేక చోట్ల జరుగుతున్న ఎన్నికల్లో అక్రమాలకు, అవకతవకలకు అంతేలేకుండాపోతున్నది. రాబోయే సాధారణ ఎన్నికలను దృష్టిలోఉంచుకొని గెలుపే లక్ష్యంగా దొంగ ఓట్లను నమోదు చేసే కార్యక్రమం దేశవ్యాప్తంగా జరుగుతూనే ఉన్నది. ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదులు అందుతూనే ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో ఇటీవల ఉన్నతాధికారులతోసహా కిందిస్థాయిలో ఉన్న అనేకమంది ఉద్యోగులపై చర్యలుతీసుకున్నారు. వేలాదిఓట్లు తొలగించారు. అయినా ఈ కార్యక్రమం ఆగడంలేదు. ఎన్నికల కమిషన్ అంటే భయభక్తులు సన్నగిల్లాయి. అధికారంలో ఉన్న రాజకీయ నాయకుల అడుగులకు మడుగులొత్తే అధికారులు ఈ ఘోరాలకు పాల్పడుతూ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారు. ప్రజాస్వామ్య మనుగడకు ఎన్నికలు ప్రాణం వంటివి. ఆ ఎన్నికలకు ఎన్నికల కమిషనేఊపిరి. అందుకే భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని రాజకీయ ఒత్తిడిలకు లొంగకుండా రాగద్వేషాలకు అతీతంగా వ్యవహరించగలిగే స్వతంత్ర ప్రతిపత్తి హోదాతో ఎన్నికల కమిషన్‌ను ఏర్పాటు చేస్తారు. రాష్ట్రాలకు సంబంధించి ప్రత్యేకంగా ఎన్నికల కోసమే కమిషన్ ఉంది. నియమ నిబంధనలు స్పష్టంగా ఉన్నాయి. కానీ కొన్ని ప్రాంతాల్లో బడితగలవారిదే బర్రె అన్నట్లు వ్యవహరిస్తున్నారు. రాజకీయాలు కలుషితమైపోతున్నాయి. ఏదోరకంగా అధికారం సంపాదించుకోవాలనే ఆరాటం పెరిగిపోతున్నది. ఈ ఆరాట పోరాటంలో నైతిక విలువలు,నియమ నిబంధనలుపాటించడంలేదు. ఈ అక్రమాలకు అడ్డుకట్ట వేయాల్సిన సమయమిది. ఇప్పుడు సుప్రీంకోర్టు వెలువరించిన నిర్ణయం ప్రజాస్వామ్య వాదుల్లో హర్షం వ్యక్తమవుతున్నది. ఎన్నికల కమిషన్‌కూడా రాజకీయాలకు, రాగద్వేషాలకు అతీతంగా నిష్పాక్షికత, విశ్వసనీయతే ఊపిరిగా పనిచేయాలి.



ఇతరులు అనుసరించడానికి, తమనే ఉదాహరణగా తీసుకోవాలని తమకు తామే ఎవరైతే అనుకుంటారో, వారు అభివృద్ధి చెందలేరు.

గోల్డ్‌స్మిత్



నిరంతరం నేర్చుకుంటూ ఉంటే తప్ప ఉపాధ్యాయుడనే వాడు నిజంగా మరొకరికి విద్య నేర్పలేడు.

ఠాగూర్

# బంధవిముక్తులను చేసిన సుప్రీం తీర్పు

**పార్టీలు ప్రజల మంచికోసం దేశంకోసం పనిచేసినప్పుడే ప్రజాస్వామ్య విలువలు కాపాడిన పార్టీలుగా గుర్తించబడతాయి. ఇంతవరకూ ఎన్నివేలకోట్లు రాజకీయ పార్టీలకు ఈ స్కీమ్‌వల్ల చేరాయో ఊహకు అందని విషయంగా ప్రస్తుతానికి ఉన్నా అన్నిలెక్కలు తేలి బయటకు వచ్చిననాడు, ప్రభుత్వాలూ,రాజకీయ పార్టీలు విరాళాల రూపంలో డబ్బుదండుకొని ఓట్లు దండుకోటానికి, ఇచ్చి పుచ్చుకోటానికి ఈ ఎలక్టోరల్ బాండ్స్ స్కీమ్‌ను ఉపయోగించుకున్న విధానం వల్ల ప్రజాస్వామ్యం విలువలు ఎంతగా దిగజారాయో అవగతమవుతుంది. ఈ స్కీమ్ ప్రవేశ పెట్టిన నాటి నుండి 'క్విడ్ ప్రోక్వో' ఏ విధంగా అమలు చేయబడింది. వెలుగులోకి తీసుకొని రాకతప్పదు. అప్పుడే సుప్రీంకోర్టు తీర్పువల్ల ప్రజలకు అంతిమ విజయం దక్కినట్లవుతుంది.**



రావులపాటి సీతారాంరావు

ఎలక్టోరల్ బాండ్స్ స్కీం-సుప్రీం కోర్టు ధర్మాసనం కొట్టివేయడంతో కొన్ని విషయాలు కొట్టొచ్చినట్లు బయటపడ్డాయి. ఎలక్టొరల్ బాండ్స్ ప్రవేశపెట్టక మునుపు కార్పొరేట్ సంస్థల విరాళాల మీద నియంత్రణ ఉండేది. ప్రభుత్వాన్ని ప్రభావితం చేయకుండా ఉండేందుకు చట్టంలో ఉంచిన నియంత్రణ ఇది. ఈ బాండ్స్ స్కీమ్ వల్ల కార్పొరేట్ సంస్థల లాభాల్లో ఎంతైనా విరాళంగా ఇవ్వొచ్చు. అంతేగాదు నష్టాలలో ఉన్న సంస్థలు కూడా 'డొనేట్' చేయొచ్చు. ఇది కేవలం షెల్ కంపెనీల ప్రోత్సాహం కోసమే అన్న లొసుగును ఎలక్షన్ కమిషన్ వేలెత్తి చూపింది కూడా! ప్రజాస్వామ్యాన్ని పరిహసించే ఈ స్కీమ్'బ్లాక్ మనీ'ని వెలికి తీయడం కోసం అని చెప్పడం కేవలం పైపై మాటగా మారటమే కాకుండా బ్లాక్‌మనీని మరింత ప్రోత్సాహకరంగా రాజకీయ పార్టీలకు అందించే వెసులుబాటు కల్పించిన వైనాన్ని సుప్రీంకోర్టు ఎత్తిచూపింది. విచిత్రకరమైన అంశం ఏమిటంటే ఫైనాన్స్ బిల్లుకు సవరణ ఈ స్కీమ్ కోసం లోక్‌సభ తేవటం! మరే దేశంలోనైనా కరెన్సీగానీ, బాండ్స్‌గానీ ఇష్యూ చేసే అధికారం సెంట్రల్ బ్యాంక్‌లకు మాత్రమే ఉంటుంది. మనదేశంలో ది రిజర్వ్ బ్యాంక్ యాక్ట్ సెక్షన్ 31 ప్రకారం 'ఆర్.బి.ఐ లేక ఆథరైజ్డ్ చేసిన సెంట్రల్ గవర్నమెంటు మాత్రమే డబ్బును బాండ్స్ కలిగిన వారికి ఇవ్వాలి. అయితే గవర్నమెంట్ ఆర్.బి.ఐ యాక్ట్‌ను ఫైనాన్స్ యాక్ట్‌ను ఉపయోగించుకొని సవరించి కొత్తగా ప్రవేశపెట్టిన క్లాజ్ 31(3) ప్రకారం గవర్నమెంట్ ఆథరైజ్ చేసిన ఏ షెడ్యూల్ బ్యాంక్ అయినా ఎలక్టొరల్ బాండ్స్ ఇష్యూ చేయొచ్చు అన్న వెసులుబాటును కలిగించింది. సుప్రీంకోర్టు ఈ సవరణను కూడా కొట్టివేయడం జరిగింది. ఫైనాన్స్ బిల్లులో ఆర్.బి.ఐ యాక్ట్‌ను సవరించడానికి గల కారణం రాజ్యసభలో బిల్లుపాస్ చేయాల్సిన అవసరం లేదు కనుక ఎలక్టొరల్ బాండ్స్ స్కీమ్‌ను ప్రవేశపెట్టినప్పుడు అధికారంలో ఉన్నపార్టీకి రాజ్యసభలో మెజార్టీ లేకపోవడంతో ఈ డొంక తిరుగుడు వ్యవహారం అవలంబించడం జరిగింది. అసలు ఫైనాన్స్ బిల్లులో ఇలాంటిది చొప్పించవచ్చా అన్న విషయం విజ్ఞులు కూలంకషంగా చర్చించాల్సిన అగత్యం ఏర్పడింది. అంతేగాదు చాలాచట్టాలు, ఈ బాండ్‌ను ప్రవేశపెట్టడానికి సవరించారు. ఆర్.బి.ఐ యాక్ట్ 1934, రిప్రజెంటేషన్ ఆఫ్ ప్యూపిల్స్ యాక్ట్, 1951, ఇన్‌కంటాక్స్ 1951) కంపెనీ యాక్ట్ 2013 సవరించక తప్పలేదు. సెంట్రల్ ఇన్‌ఫర్మేషన్ కమిషన్, రాజకీయ పార్టీలు విరాళాల వ్యవహారంలో పారదర్శకంగా ఉండాలి అన్న రూలింగ్






ఇవ్వడం వల్ల ఈ సవరణలు తప్పనిసరి అయ్యాయి. సి.ఐ.సి రూలింగ్‌ను తప్పించుకోటానికి రాజకీయంగా పారదర్శకతను పక్కకు నెట్టేయక తప్పలేదు. సామాన్య ఓటర్‌కు చట్టాల సవరణలు ఎందుకు చేస్తారో తెలియదు. సవరణలు ఎన్ని నష్టాలు రాజకీయంగా ఓటర్‌కు కలిగిస్తాయో అర్థం కాని పరిస్థితి. నాలుగు సవరణలు ఎలక్టొరల్ బాండ్స్ స్కీమ్‌ను ప్రవేశపెట్టడానికి చేయాల్సివచ్చింది. లాభం సామాన్యుడికి కలగలేదు. ధనికులను అత్యంత ధనికులుగా మార్చడానికి ఈ సవరణలు వచ్చాయన్నది సుప్రీంకోర్టు తీర్పువల్ల కొంతలో కొంత జనానికి తెలిసింది. క్విడ్‌ప్రోక్వో'కు అసలు అర్థం అవగతమయింది. ఇవ్వేమీ సాంకేతికతను ప్రతిబింబించే అంశాలు కాకపోగా ప్రజాస్వామ్య మూలాలు కదిలించే అంశాలుగా సుప్రీంకోర్టు తీర్పువల్ల తెలిసినట్లయింది. ప్రభుత్వానికి మెజార్టీ ఉంటే ఏ చట్టమైనా చేయొచ్చు. ఏ చట్టన్నయినా సవరించవచ్చు. అమెరికాలో శాసనాలు చేసే సభ్యులు స్వతంత్రంగా పార్టీ పాలసీ ప్రకారం కాకుండా తమ ఇష్టాన్ని ప్రతిబింబించేవిధంగా చట్టసభలో ఓటు చేయొచ్చని చెప్తారు. మనదేశంలో మాత్రం పార్టీలపరంగానే ఓటు చేయక తప్పదు. దీనివల్ల అధికారంలోని పార్టీ, మెజార్టీ నిలుపుకోగలిగితే ఏ బిల్లునయినా ఇష్టానుసారంగా ప్రవేశపెట్టవచ్చు. చట్టంగా మల్చనూవచ్చు. ఎలక్టొరల్ బాండ్స్‌స్కీమ్ విషయంలో పార్లమెంటులో చర్చలు జరిగిన దాఖలాలులేవు. సుప్రీంకోర్టు ఎలక్టొరల్ బాండ్స్ స్కీమ్‌ను కొట్టివేయడం ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించటమే. అన్ని సవరణలు (చట్టాలకు చేసినవి)కొట్టేయబడటం ముదావహం! రాజ్యాంగంలోని ఆర్టికల్స్ 19,14 సమాచార హక్కునూ, అందరూ సమానులే అన్న ఫండమెంటల్ రైట్స్‌ను గుర్తించేవి. ఈ హక్కులను ఎవరూ ఉల్లంఘించకూడదు. సుప్రీంకోర్టు బాండ్స్‌ను ఎక్స్‌ఛేంజ్ చేసే స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాను ఎలక్టొరల్ బాండ్స్‌ను ఇష్యూ చేయవద్దని ఆదేశించింది. అంతేకాదు అన్ని వివరాలు ఎస్.బి.ఐ ఎలక్షన్ కమిషన్‌కు మార్చి (2024) 6వ తేదీ కల్లా సమర్పించాలి. రెండు వారాల్లో ఎలక్షన్ కమిషన్ తమ వెబ్‌సైట్ ద్వారా ఈ వివరాలు అందరికీ తెలియచేయాలని కూడా నిర్దేశించింది. నిజానికి సుప్రీంకోర్టు ఎలక్షన్ కమిషన్ ప్రజాస్వామ్యాన్ని తమ చర్యల ద్వారా రక్షించినట్లయింది. పార్లమెంట్ పాస్ చేసే చట్టాలపై జ్యుడిషియల్ రివ్యూఎంత అవసరమో చెప్పకనే చెప్పినట్లయింది. నిరంతరం జాగ్రత్తగా ఉంటేనే ప్రజాస్వామ్యం పదికాలాలపాటు మనగలుగుతుంది. ప్రజాస్వామ్యంలో రాజకీయపార్టీల అవసరం ఎంతైనాఉంది. కానీ ఈ పార్టీలు ప్రజల మంచికోసం దేశంకోసం పనిచేసినప్పుడే ప్రజాస్వామ్య విలువలు కాపాడిన పార్టీలుగా గుర్తించబడతాయి. ఇంతవరకూ ఎన్నివేల కోట్లు రాజకీయ పార్టీలకు ఈ స్కీమ్‌వల్ల చేరాయో ఊహకు అందని విషయంగా ప్రస్తుతానికి ఉన్నా అన్ని లెక్కలు తేలి బయటకు వచ్చిన నాడు, ప్రభుత్వాలూ,రాజకీయ పార్టీలు విరాళాల రూపంలో డబ్బు దండుకొని ఓట్లు దండుకోటానికి, ఇచ్చి పుచ్చుకోటానికి ఈ ఎలక్టొరల్ బాండ్స్ స్కీమ్‌ను ఉపయోగించుకున్న విధానం వల్ల ప్రజాస్వామ్యం విలువలు ఎంతగా దిగజారాయో అవగతమవుతుంది. ఈ స్కీమ్ ప్రవేశపెట్టిన నాటి నుండి 'క్విడ్ ప్రోక్వో' ఏ విధంగా అమలు చేయబడింది. వెలుగులోకి తీసుకొని రాకతప్పదు. అప్పుడే సుప్రీంకోర్టు తీర్పు వల్ల ప్రజలకు అంతిమ విజయం దక్కినట్లవుతుంది. ●

# రాజకీయ ప్రయోజనమా! బిసిల సంక్షేమమా?

చిలగాని జనార్ధన్

బిసి గణనకు తెలంగాణ ప్రభుత్వం ఆమోదం తెలిపింది. అన్ని పార్టీలు మద్దతు తెలిపిన విషయం తెలిసిందే. ఇక్కడి వరకు బాగానే ఉన్నా సుమారు 60 శాతం జనాభా ఉన్న బిసిలకు జనాభా గణన ఆధారంగా ఏ మేరకు మేలు చేస్తారనే సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. గణన పూర్తి కాలపరిమితి లేదు. ఇది పూర్తయి నివేదిక ప్రభుత్వానికి అందే వరకు సంవత్సరాలు పట్టే అవకాశాలున్నాయి. అప్పటి వరకు అణగారిన వర్గాలకు ఏ మేరకు లబ్ధి చేకూర్చుతారనేది ప్రశ్నార్థకం. బిసి సంక్షేమ శాఖ, కార్పొరేషన్ ద్వారా చేపట్టే సంక్షేమాలపై స్పష్టత లేదు. ప్రస్తుత పార్లమెంటు ఎన్నికల సమయంలో అన్ని పార్టీలు బిసిల జపం చేస్తున్నారు. బిసిల సంక్షేమం, గణనపై దేశవ్యాప్త చర్చ జరుగుతోంది. బీహార్ ప్రభుత్వం బిసి గణన కూడా చేపట్టింది. కేంద్రంలోని బిజెపి సర్కార్ ఈ అంశానికి పెద్దగా ప్రాధాన్యత ఇవ్వడం లేదు. కాంగ్రెస్ అగ్రనేత బిసి కులగణనను ప్రధానాస్త్రంగా ప్రచారం చేస్తున్నారు. జనాభాలో అత్యధికంగా ఉన్న బిసిల సామాజిక,ఆర్థిక పరిస్థితులపై సర్వే చేయడం వరకు బాగానే ఉన్నా, తద్వారా చేపట్టబోయే సంక్షేమాలు, ఆర్థిక సంక్షేమ అభివృద్ధికి ఏమేరకు చర్యలు తీసుకుంటారనే దానిపై చర్చ జరగాల్సి ఉంది. దేశవ్యాప్తంగా ఆర్థిక అసమానతలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. దీని పరియావసానం ప్రజల జీవన స్థితిగతులు, ప్రమాణాలపై పడుతోంది. దేశంలో ఆర్థిక, సామాజిక అంశాలను పరిగణనలోకి తీసుకుని వాటి ఆధారంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పథకాలు రూపొందించి అమలు చేయాల్సి ఉంది. కాని దురదృష్టవశాత్తు ప్రభుత్వాలు, పార్టీలు, ఓట్లు, సీట్ల కోసం ఎత్తులు పై ఎత్తులు వేయడం, ప్రజలను ప్రలోభ పెట్టే అంశాలపై ప్రాధాన్యతిస్తున్నాయి. ఇవి పార్టీలను అధికారంలోకి తీసుకురావచ్చు. కాని దీర్ఘకాలిక ప్రయోజనాలను ఎప్పుడూ నెరవేర్చలేవనేది సత్యం. భారతదేశంలో ప్రధాన జనాభా పెరుగుదల, ఆకలి సమస్య సవాల్‌గా మారింది. ఎప్పుడో 2011లో చేసిన జనాభా లెక్కలనే ఇప్పటికీ అనేక శాఖలు పరిగణనలోకి తీసుకుంటున్నాయి. 2023 ఏప్రిల్‌లో భారతదేశం చైనాను అధిగమించి 142 కోట్లతో ప్రపంచంలోనే జనాభా అత్యధికంగా కలిగిన దేశంగా అవతరించినట్లు ఐక్యరాజ్యసమితి ప్రకటించినప్పటికీ కచ్చితమైన లెక్కలేవీ లేవు. చైనా కంటే రెండు కోట్లు అధిక జనాభా ఉన్నట్లు అంచనా వేసినప్పటికీ అది కేవలం ఊహాజనితమే తప్ప గణన ద్వారా తేల్చలేదని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. 2024 సార్వత్రిక ఎన్నికల తర్వాత జనాభా గణన చేస్తామని 2023 సెప్టెంబర్‌లో హోంమంత్రి ప్రకటించినప్పటికీ 2024 ఫిబ్రవరి ఒకటవ తేదీన ప్రవేశపెట్టిన బడ్జెట్లో జనాభా లెక్కల కోసం పరిమిత కేటాయింపులే చేసింది. కేంద్ర ప్రభుత్వంతోపాటు ఎన్నికల సంవత్సరంలో జనగణన అసాధ్యమన్న రిజిస్టర్ జనరల్ ఆఫ్ ఇండియా






అధికారిక ప్రకటన కూడా జనాభా లెక్కలు వాయిదా పడే ప్రమాదాన్ని తెలియచేస్తుంది. సంక్లిష్ట పరిస్థితులలో అమెరికా, రష్యా, యూకే, చైనా, బ్రెజిల్, బంగ్లాదేశ్ వంటి అనేక దేశాలు జనాభా లెక్కలను పూర్తిచేసి తమ ప్రాధాన్యతలను తెలిపినా, భారతదేశంలో ఆవైపుగా ప్రభుత్వం ఆలోచించకపోవడం సామాన్య అట్టడుగు పేద వర్గాల ప్రయోజనాలను తుంగలో తొక్కడమే అవుతుంది. దేశ సమగ్రాభివృద్ధి, సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన బడ్జెట్, పేదరికం, విద్య, వైద్యం, ఆరోగ్యం, ఉపాధి, తదితర ప్రధాన అంశాలను ఏ మాత్రం పరిగణనలోకి తీసుకోవడం లేదనేది స్పష్టమవుతోంది. 2023 గ్లోబల్ హంగర్ ఇండెక్స్ నివేదిక కేంద్ర ప్రభుత్వ వైఫల్యాన్ని స్పష్టం చేస్తుంది. ఆకలి సూచిలో ప్రపంచంలోని 125 దేశాల్లో మన ఇండియా 111వ స్థానంలో నిలువడం ఇందుకు నిదర్శనం. ఐదేళ్లలోపు పిల్లల్లో పౌష్టికాహార లోపం మరణాలు, ఎదుగుదల లోపాలను ఈ సర్వే స్పష్టం చేస్తుంది. పాకిస్థాన్, బంగ్లాదేశ్, నేపాల్, శ్రీలంక దేశాల కంటే మనదేశంలో అధ్వాన్నంగా ఉందనేది దీనివల్ల స్పష్టం అవుతుంది. ఈ నివేదిక వచ్చినప్పటికీ కేంద్ర ప్రభుత్వంలో సీరియస్‌నెస్ లేకపోవడం ఆందోళన కలిగిస్తోంది. ఇటీవల బడ్జెట్ సమావేశాల్లో జనాభా వృద్ధి వేగం, జనన మరణాల రేటు, వలసల పరిస్థితి. ఆదాయ స్థితిగతులు మదింపు చేసి ఎదురై సవాళ్లను అధిగమించడానికి తగిన సూచనలు చేయడానికి ఉన్నతాధికార సంఘాన్ని నియమిస్తామని ఆర్థికమంత్రి నిర్మల సీతారామన్ ప్రకటన చేసినా, ఆ దిశగా చర్యలు తీసుకునే అవకాశాలు కనబడడం లేదు. పదేళ్లకోసారి చేపట్టాల్సిన జనాభా గణన చేపట్టకపోవడం అందులోనూ ఆర్థిక, సామాజిక అసమానతల తొలగింపునకు ప్రాధాన్యత ఇవ్వకపోవడం వల్ల దేశంలో అనేక అనర్థాలు జరుగుతున్నాయి. 2011 నాటి లెక్కల ప్రకారమే సుమారు 10 కోట్ల మందికి రేషన్ కార్డులు లేవనేది విశ్లేషకులు చెబుతున్నారు. ఈ పదమూడేళ్ల కాలంలో 30 కోట్లకు పైగా సబ్సిడీ బియ్యం లాంటివి పొందే కార్డులు లేకపోవడం వల్ల పేదలు ఆకలితో అల్లాడుతున్నట్లు దీని ద్వారా స్పష్టమవుతుంది. దీనిపై ప్రధాన మంత్రి నీతి అయోగ్‌లో పలు అంశాలు ప్రస్తావించడం ఆశ్చర్యాన్ని కలిగిస్తున్నాయి. దేశవ్యాప్తంగా గత తొమ్మిదేళ్లలో 25 కోట్ల మందిని పేదరికం నుండి విముక్తి చేసినట్లు చేసిన ప్రకటనను అనేక సంస్థలు అధ్యయనాలు మేధావులు తప్పుపడుతున్నారు. ఈ విషయాన్ని వెల్లడించిన ప్రధాన మంత్రి ప్రస్తుత జనాభా అందులో పేదరికంలో ఉన్నవారు, కేంద్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఎక్కడా ప్రస్తావించకపోవడం గమనార్హం. జిఎస్టీ ద్వారా కేంద్ర ప్రభుత్వానికి ఆదాయం భారీగా పెరిగింది. అప్పులు సైతం ఈ పదేళ్లలో మూడింతలు పెరిగాయి. ఈ నేపథ్యంలో పేదరికం తగ్గాల్సి ఉండగా భారీగా పెరగడం, ఆకలి చావులు పెరగడంపై అటు ప్రభుత్వాలు, ఇటు మేధావి వర్గం దృష్టిపెట్టి నివారణ కృషి చేయాలి. ఈ అంశాలపై మీడియా కూడా ఎక్కువగా ఫోకస్ పెడితే కొంత వరకైనా ఉపయోగకరంగా ఉంటుంది. ●

# రష్యాలో ప్రజాస్వామ్యానికి చీకటి రోజులు

డాక్టర్ కోలాహలం రామ్ కిశోర్

రష్యా,చైనా మొదలైన కమ్యూనిస్టు దేశాలలో ఏమి జరుగుతుందో బయట ప్రపంచానికి అక్కడ సమాచారం తెలియదు. ఆ ఇనుప తెరలను చీల్చుకొని నిజాలు వెలుగు చూడవు. వారు తమంతట తాము ప్రెస్‌మీట్ పెట్టి వారికి సంబంధించిన సమాచారం అందిస్తే తప్ప అక్కడి చిదంబర రహస్యం ఎవరికీ తెలిసే అవకాశం లేదు. స్టాలిన్, మావో కాలం నుండి ఇప్పటివరకు చైనాలో, రష్యాలో ఎలాంటి పరిస్థితులు ఉత్పన్నం అవుతున్నాయో ఇప్పటివరకు నరమానవుడికి స్పష్టంగా తెలియదు. గోప్యత ఆదేశాల నైజం. అయితే ఈ సమాచారం ప్రపంచానికి ఎలా తెలుస్తుంది అంటే ఇప్పటికీ పాశ్చాత్యదేశాల నుండి అని చెప్పకతప్పదు. ముఖ్యంగా అమెరికా వార్తా సంస్థలు తమకు ఉన్న శాటిలైట్ శాస్త్ర సాంకేతిక వ్యవస్థ సహాయంతో సమాచారం సేకరించి ఈ వార్తలను ప్రపంచానికి తనదైన రీతిలో వండి వడ్డిస్తాయి. ఈ వార్తలలో నిజాయితీ ఎంతో ఎవరూ నిర్ణయించలేదు. ఇప్పుడు రష్యాలో అలెక్సీ నవాల్నీ మరణవార్త సంచలనం సృష్టిస్తున్నది. ఇటీవల కాలంలో రష్యాలో రాజకీయ ప్రత్యర్థులు అనుమానాస్పద పరిస్థితిలో మరణిస్తున్నారు. నిజానికి ఇదేమీ కొత్తవార్త కాదు. గతంలో అనేక మంది రష్యా ప్రభుత్వాన్ని వ్యతిరేకించి వారు అంతు తెలియని మరణాల పాలయ్యారు. ఇప్పుడు తాజాగా అలెక్సీ నవాల్నీ ఆకస్మిక మరణం ఆ కోవలోకే చేరింది. అలెక్సీ నవాల్నీ యధాప్రకారం ఉదయం వాకింగ్‌కు వెళ్లినప్పుడు అక్కడ ఒక్కసారిగా కుప్పకూలిపోయాడని ఆయన తిరిగి లేవలేదని రష్యా జైలు అధికారులు అంటున్నారు. గత మూడేళ్లుగా ఆయన రష్యాలో ఐకే-త్రీ లేదా 'పోలార్ వల్ఫ్'అనే జైలులో రాజకీయ ఖైదీగా శిక్ష అనుభవిస్తున్నారు. అంతేకాకుండా గత మూడు వందల రోజులుగా ఆయన సాలిటరీ సెల్‌లో ఏకాంత నిర్బంధంలో ఉన్నారు. అతనిని బయట వ్యక్తులు ఎవరూ కలుసుకోలేరు. దుర్భర ఒంటరితనం ఆవరించి ఉంటుంది. తన బాధలు, భావాలు పంచుకోవడానికి పరిసరాలలో ఎవరూ ఉండరు. ఒంటరి తనం భయంకరమైన నిశ్శబ్దం అక్కడ తాండవం ఆడుతూ ఉంటుంది. అలాంటి పరిసరాలలో ఎవరో ఒక్కరో ఇద్దరో మానసిక స్థైర్యం కలవారు తప్ప ఇతరులకు ఆనరకం అనుభవించడం సాధ్యం కాదు. తనలో తాను మాట్లాడుకుంటూ పిచ్చివాడు కావల్సిందే. అయితే మరణానికి ఒక రోజు ముందు అలెక్సీ నవాల్నీ ఆయన ఒక కోర్టు వీడియోలో సంపూర్ణ ఆరోగ్యంతో ఉత్సాహంగా కనిపించడాని విషయం బయటకు పొక్కింది. ఈ నేపథ్యంలో అలెక్సీ నవాల్నీ హఠాన్మరణం వార్త



సంచలనం సృష్టించింది. దానితోపాటు అనేక అనుమానాలకు ఆస్కారం కలిగింది. ఆయన తలపై, చాతిపై బలమైన గాయాలు ఉన్నట్టు ధృవీకృతం కాని అనాధికార వార్త ఒకటి బయటకొచ్చింది. అది ఎంతవరకు నిజమో తెలియదు. ఆకస్మికంగా ఆరోగ్యం దిగజారిందా? లేక హఠాత్తుగా గుండెపోటు వచ్చిందా? లేక మరి ఏదైనా ఇతర సంఘటనలు కారణమా? ఆయన ప్రాణాలు ఎలాపోయాయో ఇప్పటికిప్పుడు నిజానిజాలు వెలువడకపోవచ్చు. తనను చంపాలని రష్యా ప్రభుత్వం చూస్తున్నట్టు అలెక్సీ నవాల్నీ మొదటినుంచి చెబుతూనే ఉన్న వార్త ప్రచారంలో ఉంది. రష్యాలో జరుగుతున్న ప్రజా అణచివేతను ప్రతిఘటించినందుకు నవాల్నీ తన ప్రాణాలతో మూల్యం చెల్లించారని పాశ్చాత్య దేశాలు కోడై కూస్తున్నాయి. గత దశాబ్దకాలంగా నవాల్నీ రష్యా ప్రభుత్వంలో జరుగుతున్న అవినీతిని ఎండగడుతూనే ఉన్నాడు. నవాల్నీ ఆకస్మిక అనుమానాస్పద మరణాలపై 'క్రెమ్లిన్' మౌనం వహించింది. దాని మౌనాన్ని చూస్తుంటే ఇందులో తనకు ఎలాంటి సంబంధాలు లేవని ప్రకటించి, చేతులు దులిపేసుకునే తంతు కనపడుతుంది. అలెక్సీ నవాల్నీ రష్యా రాజకీయాల్లోకి కొత్తగా రంగప్రవేశం చేసినప్పుడు ఆయనకు ఎంతో అద్భుతమైన రాజకీయ భవిష్యత్తు ఉంటుందని అందరూ భావించారు. ఆయన ఏదో ఒకరోజున రష్యాతో ప్రజాస్వామిక పునరుద్ధరణ చేస్తాడని ఆశించారు. అలెక్సీ నవాల్నీ దక్షిణాఫ్రికా మాజీఅధ్యక్షుడు నెల్సన్ మండేలా తరహాలో రష్యాలో మహానాయకుడు అవుతాడనిఅంతా అనుకున్నారు. అయితే 2008 నుండి ఆయన రష్యాలో రాజకీయ విషయాలకన్నా పుతిన్ అవినీతి అంతానికి అత్యధిక ప్రాధాన్యత ఇచ్చినట్లు తెలుస్తుంది. పుతిన్ ప్రభుత్వ కార్పొరేషన్ల నుంచి కోట్లు కొల్లగొట్టే అధికారుల అవినీతిని ఆయన బహిర్గతం చేశాడు. 'పార్టీ ఆఫ్ గ్రూప్ అండ్ థీవ్స్' అంటే మోసగాళ్లతో కూడిన దొంగల పార్టీ అని ఆయన పుతిన్ ప్రభుత్వాన్ని సూటిగా, ఘాటుగా దుయ్యబట్టేవారు. అది ఇప్పుడు హంతకుల పార్టీగా కూడా పరిణామం చెందింది. అని అక్కడి జనం చెప్పుకుంటున్నారు. ఇప్పుడు రష్యాలో అధ్యక్ష ఎన్నికలు మరో నెల రోజుల్లో జరగనున్నాయి. ఈ తరుణంలో నవాల్నీ చనిపోవడం ఈ ఎన్నికల్లో పుతిన్ గెలిచి మరోఆరేళ్లపాటు రష్యాపై తన పట్టును నిలుపుకోవాలని పుతిన్ భావిస్తున్నారు. అధికారం ఒక వ్యక్తి చేతుల్లో కేంద్రీకృతమై ఉండడాన్ని ఎట్టిపరిస్థితుల్లోనూ అంగీకరించవద్దని, దానిని భగ్నం చేయాలని నవాల్నీ తరచూ ఉంటూ ఉండేవారు. రష్యాలో పుతిన్ నియంతృత్వాన్ని అడ్డుకోవాలి అంటే పార్లమెంటరీ రిపబ్లిక్ ఏర్పాటు ఒక్కటే శరణ్యమని ఆయన చెప్పేవారు. ప్రజల మాటే అంతిమం కావాలని వాదించిన నవాల్నీ అనుమానాస్పద స్థితిలో ఇలా మరణించటం ప్రజాస్వామ్యానికి అంత మంచిది కాదు. రష్యాకు ఆయన గొప్ప విషాదాన్ని మిగిల్చిపోయాడు. ఆయనను ఆకస్మిక మరణం రష్యా ప్రజాస్వామ్య పునరుద్ధరణ ఉద్యమానికి తీవ్ర విఘాతమేనని చెప్పాలి. ●

# ప్రజావాక్కు



## కొలనూర్‌లో ఎక్స్‌ప్రెస్ రైళ్లు ఆపాలి

ఇటీవలకాలంలో దక్షిణమధ్యరైల్వేవారుఖాజీపేట బలార్షా, ఖాజీపేట విజయవాడ సెక్షన్‌లో కొన్ని స్టేషన్లలో కొన్ని ప్యాసింజర్ రైళ్లను ఆపుటకు నిర్ణయం తీసుకుని అమలు కూడా చేస్తున్నారు. క్రాసింగ్ స్టేషన్లో మొత్తం ఐదు లైన్లు ఉన్నాయి. ఈ రైళ్లు ఆపడం వలన మూడు మండల కేంద్రాలలోగల దాదాపు 30గ్రామాలకు కేంద్ర బిందువుగాఉండి ప్రజలకు విస్తృతంగా ఉపయోగంగా ఉంటుంది. తద్వారా రైల్వే శాఖకు ఆదాయం పెంపొంది దేశ ఆర్థిక వ్యవస్థ కూడా వృద్ధిచెందుతుంది. కొలనూరు రైల్వే స్టేషన్, స్టేట్‌హైవే నెంబర్1,రాజీవ్ రహదారికి అనుసంధానంగాఉన్న కాల్వశ్రీరాంపూర్ నుండి సుల్తానాబాద్ వరకు గత 30 కిలోమీటర్ల డబుల్ లైన్ల రోడ్డుపై ఉన్నది. ఈరోడ్డుపై ప్రయాణించే ప్రజలు కొలనూరు రైల్వేస్టేషన్‌కు చేరుకోవడానికి బస్సులు, ఇతర ప్రైవేట్ వాహనాలు ఉంటాయి. కానీతక్కువ రవాణావ్యయం కోసంరైళ్లను ఆపాలి.

-దండంరాజు రాంచందర్ రావు, కొలనూర్

## న్యాయస్థానంలో జాప్యాన్ని అరికట్టాలి

ఈ మధ్యకాలంలో ఎక్కడ చూసినా ఉమ్మడి కుటుంబాల ఆస్తుల విషయంలో అన్నదమ్ములమధ్య వచ్చే పొరపచ్చలు, ఘర్షణ వాతావరణం, బహిరంగ కొట్లాటలు, ఒకరిపై ఒకరు దుమ్మెత్తిపోసుకుంటూ, పరస్పరదాడులుచేసుకుంటూ తమది న్యాయం అంటే తమది న్యాయం అంటూ చివరకు పోలీసు స్టేషన్‌కు, కోర్టుకు వెళ్లడం వంటివి సంభవించడం ఒక సర్వసాధారణవిషయంగా మారిపోవడం ఈసమాజానికి సంబంధించి ఏమాత్రం ఆరోగ్యకరమైన పరిణామంకాదు. ముఖ్యంగా ఈ ఉమ్మడి ఆస్తుల విషయంలో ఎవరికి చెల్లించాల్సిన ఆస్తులు వారికే చెందకుండా అంతా ఆస్తిని తాము ఒక్కరమే అనుభవించాలనే దురాశతో అన్నదమ్ముల ఆస్తులను కూడా దొడ్డిదారిలో కాజేయాలని చూస్తుండటం, నీతిమాలిన చర్య.

-బుగ్గన మధుసూదన రెడ్డి, బేతంచెర్ల, నంద్యాలజిల్లా

## బస్సుల సంఖ్యను పెంచాలి

విజయవాడ నుంచి రాయచూర్‌కు ఎక్కువబస్సులు నడుపుటకు చర్యలుతీసుకోవాలి. ప్రస్తుతం చాలా తక్కువ సంఖ్యలో బస్సులు నడుస్తున్నాయి. కర్ణాటక ప్రాంతమైన రాయచూర్ ప్రాంతంలో ఉన్న ప్రజల సత్సంబంధాలు దృష్టిలోఉంచుకొని బస్సులసంఖ్యను అధికంగా పెంచాలి. రాత్రిపూట విజయవాడ నుంచి అధిక బస్సులు నడపాలి.

-షేక్ అస్లాం షరీఫ్, శాంతినగర్

## సైన్యంలో లింగ వివక్ష నిర్ణయాలు

మహిళా ఉద్యోగులకు సంబంధించి సైన్యానికి అనుబంధంగా పనిచేసే మిలటరీ నర్సింగ్ సర్వీసెస్‌లో తీసుకొచ్చిన నిబంధనలులింగవివక్షతను ఎత్తిచూపుతున్నాయి. వివాహం చేసుకున్న మహిళలను ఉద్యోగాలనుంచి తొలగించాలన్నది ఆ నిబంధనల సారాంశం. ఇవి రాజ్యాంగ విరుద్ధమని సుప్రీంకోర్టు సైన్యం తీర్పుపైఅసంతృప్తి వ్యక్తం చేస్తూ ఉత్తర్వుల్లో వ్యాఖ్యానించింది. లింగ ప్రధానమైన పక్షపాతాల ప్రాతిపదికన చట్టాలు, నిబంధనలు రూపొందించడం రాజ్యాంగపరంగా యోగ్యం కాదని స్పష్టం చేసింది. మిలటరీ నర్సింగ్ సర్వీసులో ఒక మహిళా ఆఫీసర్ హక్కులను పరిరక్షిస్తూ కోర్టు ఈ వ్యాఖ్యలు చేసింది. ఆమె వివాహం చేసుకుంటోందన్న కారణంగా ఆమెను విధుల నుండి తొలగించారు. ఆమెకు రూ. 60 లక్షల నష్టపరిహారంగా చెల్లించాలని కోర్టు బెంచి ఆదేశించింది. ఆమెను తొలగించడం తప్పు, అక్రమం అని కోర్టు స్పష్టం చేసింది.

-చల్లా చంద్రశేఖర్ రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

## నిపుణుల్ని నియమించాలి

నిత్యం వేలాదిమంది ప్రజలు ప్రభుత్వ ఆస్పత్రులకు వస్తున్నా, ఉచిత వైద్యం అరకొరగానే అందుతుంది. ప్రభుత్వ ఆస్పత్రుల్లో పలు చోట్ల అత్యాధునిక వైద్య పరికరాలున్నా, పూర్తి స్థాయిలో వినియోగించడంలేదు. లక్షలు వ్యయం చేసి కొనుగోలు చేసినా, పరికరాలను ఉపయోగించే నిపుణులు లేక నిరుపయోగంగా మారుతున్నాయి. కొన్నింటికి నెలలైనా మరమ్మతులు జరగడం లేదు. ఉచితవైద్యం లక్ష్యంనెరవేరటానికి మరమ్మతులు జరిపించాలి. నిపుణుల్ని నియమించాలి.

-మా.శ్రీ.రాజు, పాల్వంచ

## సోషల్ మీడియా కొత్త పుంతలు

ఎంతోమంది సోషల్ మీడియా వేదికగా కొత్తపుంతలు తొక్కుతున్నా టెక్నాలజీని వ్యాపారాభివృద్ధికి, తన టాలెంట్‌ను గుర్తింపు తెచ్చుకోవడానికి సక్రమంగా వినియోగించుకుని ఉన్నత శిఖరాలకు చేరుతున్నారు. కానీఇప్పుడది అసహనపు అంచులు దాటి, క్రూరత్వపు కోరలు చాచి నచ్చని వ్యక్తులను వేధించేందుకు, రాజకీయాల్లోను, సినిమారంగంలోను ఉన్న మహిళలను, పురుషులను అసభ్యపు మాటలతోను, అభ్యంతరకర క్రియేషన్లతోను వ్యక్తిగతంగా ట్రోల్ చేస్తూ పైశాచికానందం పొందేందుకు సాధనంగా మార్చుకున్నారు. శుష్క వాగ్దానాలతో శూన్య హస్తాలతో ప్రజలను మభ్యపెడుతున్నారు.

-జోస్యుల వేణుగోపాల్, హైదరాబాద్

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# నవాజ్, బెనజిర్ పార్టీ ఫిఫ్టీఫిఫ్టీ!



## • పాక్‌లో అధికారం చెరిసగం పంచుకోవాలని ఆ రెండు పార్టీలు నిర్ణయం • రాజకీయ అనిశ్చితికి తెర!

**ఇస్లామాబాద్, ఫిబ్రవరి 21:** తీవ్ర రాజకీయ, ఆర్థిక సంక్షోభంతో కొట్టుమిట్టాడుతున్న పాకిస్థాన్‌లో సార్వత్రిక ఎన్నికలు ముగిసి ఫలితాలు వెలువడి రెండు వారాలు గడచినా కొత్త ప్రభుత్వ ఏర్పాటు కాలేదు. ఈ నేపథ్యంలో పాకిస్థాన్ ముస్లిం లీగ్-నవాజ్(పిఎంఎల్-ఎన్), బెనజిర్‌కు చెందిన పాకిస్థాన్ పీపుల్స్ పార్టీ (పిపిపి)లు కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు అంగీకరించాయి. పిఎంఎల్-ఎన్ అధ్యక్షుడు షెహబాజ్ షరీఫ్ మళ్లీ ప్రధాని పదవిని చేపట్టనున్నట్లు పిపిపి అధ్యక్షుడు బిలావల్ భుట్టో ప్రకటించారు. మంగళవారం అర్ధరాత్రి షరీఫ్, బిలావల్ భుట్టోలు అత్యవసరంగా సమావేశమై సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటుపై చర్చలు జరిపారు. ఒప్పందం ప్రకారం ప్రధానిగా షెహబాజ్ షరీఫ్, బిలావల్ భుట్టో తండ్రి ఆసిఫ్ జర్దారీ పాక్ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టాలని నిర్ణయించారు. దేశంలో ఉన్న అంతర్గత సమస్యలను కలిసికట్టుగా ఎదుర్కొంటామని షెహబాజ్ షరీఫ్ వెల్లడించారు. ప్రభుత్వ ఏర్పాటుకు తమకు తగిన సంఖ్యాబలం ఉందని బిలావల్ ప్రకటించారు. దీంతో రెండు వారాలుగా కొనసాగుతున్న ప్రతిష్టంభనకు త్వరలో తెరపడనుంది. ఫిబ్రవరి 29లోగా కొత్త ప్రభుత్వం ఏర్పాటై పార్లమెంట్ సమావేశం కావాల్సి ఉందని ఆపద్ధర్మ ప్రభుత్వంలోని సమాచార మంత్రి ముర్తాజా సొలంజి తెలిపారు. ఫిబ్రవరి 8న జరిగిన పాకిస్థాన్ ఎన్నికల్లో మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ మద్దతుదారులు అత్యధికంగా 101 స్థానాల్లో విజయం సాధించారు. మొత్తం 265 స్థానాలున్న పాక్ జాతీయ అసెంబ్లీలో ప్రభుత్వ ఏర్పాటుకు సాధారణ మెజార్టీ 133. దీంతో 75 సీట్లు సాధించిన పిఎంఎల్-ఎన్, 54 స్థానాల్లో నెగ్గిన పిపిపిలు, 17 సీట్లు గెలిచిన ఎంక్యూఎం-పి సహా చిన్న చితకా పార్టీలతో కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి ముందుకొచ్చాయి. ఇరు పార్టీల మధ్య పలుసార్లు చర్చలు ఫలించడంతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు పిఎంఎల్ఎన్, పిపిపి ప్రకటించాయి. కాగా ఈ పరిణామాలపై ఇమ్రాన్ ఖాన్ పార్టీ పాకిస్థాన్ తెహ్రీక్ ఇ-ఇన్సాఫ్ మద్దతుదారులు ఎలా స్పందిస్తారనేది ఉత్కంఠగా మారింది. ఎన్నికల్లో రిగ్గింగ్ ఆరోపణలపై ఇప్పటికే పిటిఐ మద్దతుదారులు పెద్దఎత్తున నిరసనలకు దిగారు. అవినీతి సహా పలు కేసుల్లో ఆరోపణలు ఎదుర్కొంటున్న మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ ప్రస్తుతం జైల్లో ఉన్నారు. ఆయన్ను ఎన్నికల్లో పోటీ చేయకుండా పాక్ ఎన్నికల కమిషన్ నిషేధించింది. అలాగే ఆయన పార్టీ పిటిఐ గుర్తు అయిన బ్యాట్‌ను కూడా రద్దు చేయడంతో స్వతంత్రులుగా పోటీచేయాల్సి వచ్చింది. పాక్‌లో ఏర్పడే కొత్త ప్రభుత్వానికి కఠినసవాళ్లు స్వాగతం పలుకుతున్నాయి. ఆసియాలో అత్యంత వేగవంతమైన ద్రవ్యోల్బణంతో కొట్టుమిట్టాడుతున్న ఆర్థిక వ్యవస్థను గాడినపెట్టాలి. అంతర్జాతీయ ద్రవ్య నిధితో కొత్త రుణం కోసం చర్చలు జరపాలి. షరీఫ్ ప్రధాని అయితే తన మొదటి ప్రాధాన్యతలలో ఇది ఒకటని చెప్పారు. కాగా దేశంలో సంకీర్ణ ప్రభుత్వ ఏర్పాటులో ప్రతిష్టంభన ఏర్పడుతుందని తాను ముందుగానే భావించినట్లు బిలావల్ భుట్టో చెప్పారు. దేశాన్ని ఏ ఒక్క పార్టీ కూడా నడపలేదని, అందరూ కలిసికట్టుగా పనిచేయాలన్నదే ప్రజల సందేశమని ఆయన వ్యాఖ్యానించారు.



బుధవారం రాష్ట్రపతి భవన్‌వద్ద గ్రీస్ ప్రధానికిరియాకోస్ మిట్సోటకిస్ దంపతులకు స్వాగతం పలుకుతున్న ప్రధాని మోదీ

## ప్రధాని మోడీ ప్రపంచానికి నిజమైన స్నేహితుడు

### గ్రీస్ ప్రధాని కిరియాకోస్ మిట్సోటకిస్

### ఉభయ దేశాలమధ్య పలు ద్వైపాక్షిక ఒప్పందాలు

**హైదరాబాద్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త :** ప్రధాని మోడీ దూరదృష్టి కల్గిన నాయకుడని, ప్రంచానికి నిజమైన స్నేహితుడని గ్రీస్ ప్రధాని కిరియాకోస్ మిట్సోటకిస్ కొనియాడారు. భారత ప్రధాని మోడీపై ఆయన బుధవారం ప్రశంసలు కురిపించారు. ప్రధాని మోడీ నాయకత్వాన్ని కీర్తించారు. భారత గ్రీస్ సంబంధాలు ద్వైపాక్షిక సంబంధాలకు అతీతమైనవని అభిప్రాయపడ్డారు. బుధవారం గ్రీస్ ప్రధాని కిరియాకోస్ మిట్సోటకిస్ భారత్ పర్యటనకు విచ్చేశారు. ఆయన అధికారుల బృందంతో కలిసి భారత పర్యటనలో పాల్గొంటున్నారు. రాష్ట్రపతి భవన్‌లో గౌరవ వందనం స్వీకరించారు. 15 ఏళ్ల తర్వాత తొలి సారిగా గ్రీస్ ప్రధాని భారత్‌లో పర్యటించడం ప్రాధాన్యతను సంతరించుకుంది. కిరియాకోస్ మిట్సోటకిస్‌తోపాటు ఆయన సతీమణి మరియా ఇవా విర్జీనియా ఈ పర్యటనలో ఉన్నారు. వారికి రాష్ట్రపతి భవన్‌లో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గ్రీస్ ప్రధాని మాట్లాడుతూ కొన్ని నెలల క్రితం భారత ప్రధాని మోడీ గ్రీస్ పర్యటనకు వచ్చారని చెప్పారు. ఇందుకు ప్రతిఫలంగా తాను వచ్చానని, ఇది ఎంతో సంతోషకరమైన విషయమని అభిప్రాయపడ్డారు. ఈ అధికారిక పర్యటనలో గ్రీస్, భారత్‌కు మధ్య పలు వ్యూహాత్మక భాగస్వామ్యాలు ఉంటాయన్నారు. భారత్‌తో వ్యూహాత్మక భాగస్వామ్య ఒప్పందం గ్రీస్‌కు చాలా ముఖ్యమైందన్నారు. ప్రధాని మోడీతో ద్వైపాక్షిక చర్చల కోసం తాను ఎదురు చూస్తున్నానని తెలిపారు. ఈ రెండు దేశాలకు ఈ విషయంలో ప్రత్యేక ప్రాముఖ్యత ఉందన్నారు. రెండు దేశాల ఆర్థిక వ్యవస్థలను బలోపేతం చేయడం, ఆర్థిక సంబంధాలను పెంపొందించుకునే చర్యలు ఉంటాయని చెప్పారు. రాజకీయ సంప్రదింపులు, వ్యూహాత్మక భాగస్వామ్యం, పలు విస్తృత శ్రేణిలో చర్చలకు అవకాశాలున్నాయన్నారు. మంగళవారంఅర్ధరాత్రి ఆయన దేశ రాజధాని ఢిల్లీకి చేరుకు న్నారు. విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ గ్రీస్ ప్రధానికి స్వాగతం పలికారు. ఆయనతోపాటు భారత విదేశాగం సహాయ మంత్రి మీనాకాశి లేఖి కూడా ఉన్నారు. కాగా భారత ప్రధాని మోడీ 2023 ఆగష్టు 25న ఏథెన్స్‌ను సందర్శించారు.



## కాంగ్రెస్ ఖాతా నుంచి రూ.65 కోట్ల బకాయిల రికవరీ

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21:** కాంగ్రెస్ ఖాతా నుంచి ఆదాయ పన్ను శాఖ రూ.65 కోట్ల బకాయిలను రికవరీ చేసింది. ఆదాయపన్ను శాఖకు కాంగ్రెస్ రూ.115 కోట్ల పన్ను బకాయిలు చెల్లించాల్సి ఉండగా ఐటి శాఖ రూ.65 కోట్లు రికవరీ చేసింది. కాంగ్రెస్ పార్టీ బ్యాంక్ ఖాతా నుంచి ఈ నిధులను ఐటి శాఖ రికవరీ చేసింది. రూ.65 కోట్ల రికవరీని సవాల్ చేస్తూ కాంగ్రెస్ పార్టీ ఇన్‌కంటాక్స్ అప్పిలేట్ ట్రిబ్యునల్‌ను ఆశ్రయించి రికవరీకి వ్యతిరేకంగా ఫిర్యాదు చేసింది. బెంచ్ ముందుకు విచారణ ఫలితం కోసం వేచిచూడకుండానే బ్యాంకుల వద్ద కాంగ్రెస్ ఖాతాల్లో ఉన్న డబ్బుల్లో కొంత ఐటి శాఖ బకాయిల కింద రికవరీ చేసిందని ఫిర్యాదులో పేర్కొంది. కాంగ్రెస్ పార్టీ దాఖలు చేసిన స్టే దరఖాస్తు వ్యవహారం తేలేవరకు ఆదాయ పన్ను శాఖ చర్యలను నిలువరించాలని కోరింది. ఈ వ్యవహారంపై తదుపరి ఉత్తర్వులు ఇచ్చే వరకు యధాతథస్థితి కొనసాగుతుందని ట్రిబ్యునల్ ఆదేశించింది.

## భారత్ -చైనా మధ్య కార్ప్స్ కమాండర్ స్థాయి చర్చలు..

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21:** వాస్తవధీన రేఖ వెంట సహా సరిహద్దు ప్రాంతాల్లో శాంతి, సుస్థిరతను కొనసాగించేందుకు భారత్,చైనా అంగీకరించాయి. ఈ వారంలో జరిగిన అత్యుత్తమ స్థాయి సైనిక చర్చల్లో ఇరుదేశాల మధ్య అంగీకారం కుదిరింది.అయితే, మూడేన్నరేళ్లుగా కొనసాగుతున్న వివాద పరిష్కారంపై స్పష్టమైన ముగింపును కనుగొనలేకపోయారు. భారత్-చైనా మధ్య21వ కార్ప్స్ కమాండర్‌స్థాయి చర్చలు ఈ నెల 13న చుషల్-మోల్డో బోర్డర్‌లో మీటింగ్ పాయింట్‌లో జరిగినట్లు విదేశీ వ్యవహారాల మంత్రిత్వశాఖ తెలిపింది.సరిహద్దు ప్రాంతాల నుంచి ఇరుదేశాల సైన్యాలను ఉపసంహరించుకోవడంపై గతపర్యటనల్లో జరిగిచర్చలు భారత్-చైనా మధ్య సరిహద్దు శాంతికి ముఖ్యమైన ప్రాతిపదిక అని మంత్రిశ్వ శాఖ ఓ ప్రకటనలో పేర్కొంది. చర్చల సందర్భంగా ఇరు దేశాలు తమ అభిప్రాయలను పరస్పరం స్నేహపూర్వకంగా ముందుంచాయని తెలిపింది.మధ్యంతర కాలంలో సరిహద్దు ప్రాంతాల్లో శాంతి, సుస్థిరతను కాపాడేందుకు ఇరు పక్షాలు కట్టుబడి ఉన్నాయని మంత్రిత్వశాఖ పేర్కొంది.

## యుద్ధం ఆగినా.. 8వేల మరణాలు!



**గాజా,ఫిబ్రవరి 21:** వేల సంఖ్యలో గాజా ప్రజల ప్రాణాలను బలి తీసుకుంటోంది. ఒకవైపు యుద్ధం చేస్తోన్న గాయాలు.. మరోవైపు వ్యాధుల విజృంభణతో మృతుల సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. ఇజ్రాయెల్-హమాస్ యుద్ధంతో గాజాలో దుర్భర పరిస్థితులు నెలకొన్నాయి. సామన్యుల బతుకు ఛిద్రమవుతోంది. ఇప్పటి కిప్పుడు యుద్ధం ఆపినా .. రానున్న ఆరు నెల్లల్లో సుమారు 8 వేల మంది మృతిచెందే అవకాశం ఉంది. ఈ మేరకు అమెరికా, లండన్‌లకు చెందిన నిపుణులు రూపొందించిన నివేదిక పేర్కొంది.లండన్ స్కూల్ ఆఫ్ హైజీన్ అండ్ ట్రాపికల్ మెడిసిన్, జాన్స్ హాప్కిన్స్ సెంటర్ ఫర్ హ్యుమేనిటేరియన్ హెల్త్‌కు చెందిన నిపుణుల ఈ గణాంకాలు వెల్లడించారు.ఈ యుద్ధం కారణంగా 2.3 మిలియన్ల గాజాజనాభాలో 85శాతం మంది తాముంటున్న ఇళ్లను వదిలేసి వెళ్లిపోవాల్సి వచ్చింది. ఆసుపత్రులు ధ్వంసమయ్యాయి. కిక్కిరిసిన షెల్టర్లలో ప్రజలను పోషకాహార లోపం వెంటాడుతోంది. అతిసారం కేసులు పెరుగుతున్నాయి.

ఈ సమయంలో వైద్యవ్యవస్థ పటిష్ఠంగా ఉండటంతో ఇజ్రాయెల్‌లో ఇలాంటి పరిస్థితులు ఉండవని పేర్కొన్నారు.రెండు వర్గాల మధ్యఘర్షణ ఉధృతమైతే గాయాలు మరిన్ని మరణాలకు దారితీస్తాయని ఆ నివేదిక వెల్లడించింది. ఆగస్టునాటికి 85,570 మంది మృతిచెందచ్చని, వారిలో తీవ్ర గాయాలవల్లే 68,650మంది ప్రాణాలు కోల్పోతారని తెలిపింది. కాల్పుల విరమణ ప్రకటించిన నప్పటికి 11 వేల మంది ప్రాణాలు పోతాయని అంచనావేసింది గత ఏడాది అక్టోబర్ 7న ఇజ్రాయెల్‌పై హమాస్ ఉగ్రదాడి జరిపింది.అందు ప్రతిగా గాజాలో ఇజ్రాయెల్ చేస్తున్నభీకర దాడుల్లో 29వేలమందికి పైగా ఆసువులు బాసారని స్థానిక ఆరోగ్య విభాగం వెల్లడించింది.

## పుణేలో రూ. 2,200 కోట్ల మాదకద్రవ్యాలు పట్టివేత

### ఐదుగురు నిందితుల అరెస్టు



**పుణే ఫిబ్రవరి 21:** మహారాష్ట్ర, ఢిల్లీలో భారీ ఎత్తున మ్యావ్ మ్యావ్ (మెఫెడ్రిన్) అనే మాదక ద్రవ్యాన్ని అధికారులు స్వాధీనం చేసుకొన్నారు. పుణె నగరం నుంచి 75 కిలోమీటర్ల దూరంలోని షోలాపూర్ వద్ద కుర్‌కుంభ సమీపంలోని ఓ ఫార్మాస్యూటికల్ ప్లాంట్‌లో 700 కేజీల డ్రగ్‌ను సీజ్ చేశారు. మరోవైపు ఢిల్లీలోని హౌజా ఖాస్ ఏరియాలో దాడులు నిర్వహించి 400 కేజీలను పట్టుకొన్నారు. ఈ మొత్తం మార్కెట్ విలువ ఏకంగా రూ.2,200 కోట్లుగా అంచనా వేశారు. ఐదుగురు నిందితులను అరెస్టు చేశారు. ఈ ఘటనపై అదనపు పోలీస్ కమిషనర్ శైలేష్ బాల్కవాడే మాట్లాడుతూ, 'మేము ఆ ఫార్మా ప్లాంట్ ఓనర్‌ను అరెస్టు చేశాం. భీంబీ అలియస్ అనిల్ పరశురాం, కెమికల్ ఇంజినీర్ యువరాజ్ బబన్ భుజ్‌భాయ్‌నవ దీంతో సంబంధం ఉంది' అని పేర్కొన్నారు. తమ బృందం ఢిల్లీ వెళ్లి స్థానిక పోలీసుల సాయంతో అక్కడ దాడులు నిర్వహించినట్లు వెల్లడించారు. ఈ రాకెట్‌లో కొందరు విదేశీయులు, విదేశాల్లోని భారతీయుల హస్తం కూడా ఉన్నట్లు తాము గుర్తించామని పోలీసు కమీషనర్ చెప్పారు. డ్రగ్స్‌ను ప్యాక్ చేయడానికి నిందితులు ఉప్పు గోదాములను వినియోగించినట్లు పేర్కొన్నారు. ఫార్మా కంపెనీ యజమాని, ఈ డ్రగ్ మాఫియా మాస్టర్‌మైండ్ మధ్య సంబంధాలు ఎలా మొదలయ్యాయో గుర్తించేందుకు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మెఫెడ్రిన్ తయారీ, విక్రయంపై పూర్తిస్థాయిలో నిషేధం ఉంది. దీనిని ఉల్లంఘిస్తే ఎన్‌డిపిఎస్ చట్టం కింద కేసులు నమోదు చేయవచ్చు. ప్రస్తుతం స్వాధీనం చేసుకొన్న మాదక ద్రవ్యాన్ని కుర్‌కుంభ నుంచి ఢిల్లీలోని స్టోరేజీ పాయింట్లకు తరలించి భద్రపరుస్తున్నారు. తాజా దాడుల్లో వీటి సరఫరా దారులను కూడా అరెస్టు చేశారు. వీరి నుంచి రూ.3.58 కోట్లు విలువైన మెఫెడ్రిన్‌ను స్వాధీనం చేసుకొన్నారు. గతేడాది ముంబైలో ఒక కర్మాగారంపై దాడి చేసి రూ.1400 కోట్లు విలువైన మాదక ద్రవ్యాన్ని స్వాధీనం చేసుకొన్నారు.

## నేడు భూమిపై కూలనున్న ఐరోపా ఉపగ్రహం

**బ్రసెల్స్,ఫిబ్రవరి 21:** ఐరోపాకు చెందిన భారీఉపగ్రహం నేడు భూ వాతావరణంలోకి ప్రవేశించనుంది.యూరోపియన్ స్పెస్ ఏజెన్సీకి చెందిన ఓ ఉపగ్రహం నేడు భూమిపై కూలిపోనుందని శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. దాదాపు రెండు టన్నుల బరువున్న ఈ ఆర్ఎస్-2 కక్ష్య నుంచి జారిపోయి భూ వాతావరణానికి సమీపంలో చేరింది. దీనిని 1995లో భూమిని పరిశీలించేందుకు ప్రయోగించారు. 2011లో దీని కాలపరిమితి తీరింది. ఇది నేడు వాతావరణంలోకి ప్రవేశించనుంది. వేగం కారణంగా తలెత్తె ఘర్షణలకు మార్గ మధ్యలోనే చాలా వరకు కాలిపోయిన కొన్ని విడిభాగాలు భూమిపై పడే అవకాశముందని అంచనా వేశారు. నివాస ప్రదేశాలపై ఇవి పడే అవకాశాలు తక్కువ ఉన్నట్లు చెబుతున్నారు. చాలా వరకు శకలాలు సముద్రంలోనే పడతాయి. అంచనా వేస్తున్నారు.'భూ వాతావరణంలోకి చేరే ఈ ఉపగ్రహంలో ఎటువంటి రేడియోధార్మిక, విషపూరిత పదార్థాలు లేవు' అని ఐరోపా స్పేస్ ఏజెన్సీకి చెందిన ఎర్త్ అబ్జర్వేషన్ గ్రౌండ్ సెగ్మెంట్ డిపార్ట్‌మెంట్ పేర్కొంది. 1990లో ప్రయోగించిన రెండు అత్యంత కీలకమైన ఉపగ్రహాల్లో ఇది కూడా ఒకటి. వీటిని ఐరోపా భూ పరిశీలనలో గ్రౌండ్ ఫాదర్స్‌గా అభివర్ణిస్తున్నారు.

ఇఆర్ఎస్-2 ఓజోన్‌పొర పని తీరును అంచనా వేసేందుకు కూడా వినియోగించారు. తొలుత దీనిని 780 కిలోమీటర్ల ఎత్తుకు చేర్చగా 2011లో తుది ఇంధనం మండించే నాటికి ఇది 570కిలో మీటర్ల ఎత్తుకు చేరింది. మరో 15 ఏళ్ల తర్వాత భూమిపై పడుతుందని అప్పట్లోనే అంచనా వేశారు. అంతర్గత ఫ్యానల్స్,లోహపు విడిభాగాలు, ఇంధన, ప్రెజర్ టాంకులు వంటివి భూమిపై పడే అవకాశాలున్నాయి.

## అన్నదాతలకు ఆసరాగా నిలుస్తాం: మల్లికార్జున్ ఖర్గే

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21:** కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించాలని కోరుతూ అన్నదాతలు చేపట్టిన ఆందోళనకు కాంగ్రెస్ అన్నిరకాలుగా బాసటగా నిలుస్తుందని ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లి కార్జున్ ఖర్గే బుధవారం స్పష్టం చేశారు.కనీస మద్దతు ధరకు చట్టబద్ధతు కల్పించాలని కోరుతూ అన్నదాతలు చేపట్టిన ఆందోళనకు చేపట్టిన రైతులకు కాంగ్రెస్‌పార్టీ వెన్నంటి ఉంటుందని, వారి న్యాయమైన డిమాండ్లనుకేంద్రం పరిష్కరించాలని తమ పార్టీ కోరుతుందని వివరించారు.రైతుల సమస్యలను తామ ఎన్నికల మ్యానిఫెస్టోలో పొందుపరుసామని, ఎంఎస్‌పీకోసం చట్టాన్ని తీసుకు వస్తామని ఖర్గే హామీఇచ్చారు.రైతులకు ప్రభుత్వం అందించే ఎంఎస్‌సీ రెట్టింపు చేస్తామని 2014 ఎన్నికల ముందు హామీ ఇచ్చిన ప్రధాని నరేంద్రమోడీ ఇప్పటి వరకు హామీల ఊసేత్తలేదని అన్నారు. ఎంఎస్‌పీ అమలు చేయాలని రైతులు ఎప్పటి నుంచో కోరుతున్నా మోడీ సర్కారు పట్టించుకోలేదని మధ్యప్రదేశ్ కాంగ్రెస్ చీఫ్ పట్వారి ఆందోళన వ్యక్తం చేశారు.ఎంఎస్ స్వామినాథన్ నివేదిక సిఫారుసలను మోడీ ప్రభుత్వం గాలికి వదిలేసిందని కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ కాషాయ పాలకులపై విరుకుచుకు పడ్డారు. దేశంలో 14లక్ష లకోట్ల విలువైన బ్యాంకు రుణాలను మాఫీ చేశారుని, రూ.1.8లక్షల కోట్ల కార్పొరేట్ రుణాలను మాఫీ చేశారిన,కానీ కొద్ది మొత్తంలోనైనా రైతు రుణాలను మాత్రం మాఫీ చేయలేదని రాహుల్ ఎద్దేవా చేశారు.

## ప్రముఖ రేడియో ప్రెజెంటర్ అమీన్ సయానీ మృతి



**ముంబై, ఫిబ్రవరి 21:** ప్రముఖ రేడియో ప్రెజెంటర్ అమీన్ సయానీ మంగళవారం గుండెపోటుతో మృతి చెందారు. పాపులర్ 'బినాకా గీత్ మాలా' కార్యక్రమం వెనుక ఉండే వాయిస్ ఆయనదే. ఈ కార్యక్రమం ఆయనకు ఎంతగానో పేరు తెచ్చిపెట్టింది. ఆయనకు ప్రస్తుతం 90 యేళ్ల వయసు. మంగళవారం రాత్రి అకస్మాత్తుగా గుండెపోటు రావడంతో హుటాహుటినా ఆసుపత్రికి తరలించినట్లు ఆయన కుమారుడు రాజిల్ సయానీ తెలిపారు. రాత్రి ఆయన తుదిశ్వాస విడిచినట్లు చెప్పారు. ఆయన రేడియోలో తనను తాను 'నమస్కార్ భాయి యోం ఔర్ బెహ్నో, మై ఆప్కా దోస్త్ అమీన్ సయానీ బోల్ రహా హూన్' అనే డైలాగ్‌తో పరిచయం చేసుకునేవారు. ఇదే ఆయన్ను ప్రేక్షకులకు మరింత దగ్గర చేయడమే కాకుండా మంచి పేరు తెచ్చిపెట్టింది. ఆయన డిసెంబర్ 21, 1932న ముంబైలో సాహితివేత్తల కుటుంబంలో జన్మించారు. కాగా ఆయన మృతి పలువురు ప్రముఖులు సంతాపం తెలిపారు. ప్రముఖ టెలివిజన్ రాజ్‌దీప్ సర్దేశాయి అమీన్ సయానీని ఉద్దేశించి ఓ లెజెండర్ గాత్రం మన నుంచి దూరమయింది. ఆయన 'బినాకా గీత్ మాలా', బోర్న్ విటా క్విజ్ వంటి కార్యక్రమంల్లో తన గాత్రంతో ప్రేక్షకులను అలరించారు. అంతేకాకుండా 50 వేలకుపైగా రేడియో షోలు చేసిన వ్యక్తిగా రికార్డు సృష్టించిన గొప్ప వ్యక్తి కనుమరుగవ్వడం బాధకరమైన విషయమంటూ తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

## దేశంలో కరోనా తాజాకేసులు-161

### మరో ఇద్దరు మృతి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి21:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 161 కేసులు నమోదయ్యాయి. కరోనా కారణంగా ఇద్దరు మృతి. దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,50,28,429కు చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,94,075 మంది కోలుకోగా 879 మంది దేశంలోని వివిద ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.

ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,33,475కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18 శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,75,831కి చేరగా,80,27,006మంది వరకు కోలుకున్నారు.

## సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది ఫాలీ నారిమన్ కన్నుమూత



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21:** ప్రముఖ న్యాయ నిపుణుడు, సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది ఫాలీ నారీమన్ (95) కన్నుమూశారు. బుధవారం ఉదయం ఢిల్లీలోని ఆయన స్వగృహంలో తుదిశ్వాస విడిచారు. బాంబే హైకోర్టులో న్యాయవాదిగా తన వృత్తి జీవితాన్ని ప్రారంభించిన నారీమన్, సుప్రీంకోర్టు న్యాయవాదిగా నియమితులు కావడంతో ఢిల్లీ వెళ్లారు. 1972లో కేంద్ర ప్రభుత్వం ఆయన్ను అడిషనల్ సొలిసిటర్ జనరల్‌గా నియమించింది. 1975లో అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ ఎమర్జెన్సీ ప్రకటించడాన్ని నిరసిస్తూ తన పదవికి రాజీనామా చేశారు. ఆయన కుమారుల్లో ఒకరైన జస్టిస్ రోహింటన్ నారీమన్ సుప్రీంకోర్టు న్యాయ మూర్తిగా పని చేశారు. 2011 నుంచి 2013 వరకు ఆయన కూడా సొలిసిటర్ జనరల్‌గా విధులు నిర్వర్తించారు. 1991 నుంచి 2010 వరకు బార్ అసోసియేషన్ ఆఫ్ ఇండియాకు ఫాలీ నారీమన్ అధ్యక్షుడిగా పనిచేశారు. 1991లో పద్మభూషణ్, 2007లో పద్మవిభూ షణ్ పురస్కారాలు అందుకున్నారు. 1999నుంచి 2005వరకు రాజ్యసభ సభ్యుడిగా కొనసాగారు.

తాను రాసిన బిఫోర్ మెమరీ ఫేడ్స్ ఆటోబయోగ్రఫీలో ' సెక్యులర్ దేశంలో జీవించాను..మంచి పేరు తెచ్చుకున్నాను.. దేవుడు దయ చూపితే సెక్యులర్ భారత్‌లో తుదిశ్వాస విడుస్తా'...అని సగర్వంగా ప్రకటించారు. మైలురాయి అనదగ్గ కేసులను ఆయన వాదించారు. శంకరి ప్రసాద్ దియో వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా, కేశవానంద భారతి వర్సెస్ స్టేట్ ఆఫ్ కేరళ, ఐటి గోలక్‌నాథ్ వర్సెస్ స్టేట్ ఆఫ్ పంజాబ్ , మినర్వా మిల్స్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా, టిఎంఎ పాయ్ వర్సెస్ స్టేట్ ఆఫ్ కర్నాటక..అయితే, ఆయన జీవితంలో వాదించిన కేసుల్లో భోపాల్ గ్యాస్ విషాదం కూడా ఒకటి..ఈ విషాదానికి యూని యన్ కార్బైడ్ కార్పోరేషన్‌దే బాధ్యత... ఈ కేసులో యాజమాన్యం తరపున వాదించడం తాను చేసిన పెద్ద తప్పిదంగా ఆయన అంగీకరిం చడం విశేషం. అంతేగాక గొప్ప మానవతావాది కూడా...నర్మదా ప్రాజెక్టు నిర్మాణం సందర్భంగా గుజరాత్ ప్రభుత్వం తరపున వాదించేందుకు నిరాకరించారు. బాధితులకు న్యాయం చేయాలని ఆనాడు గుజరాత్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసి తనలోని మానవతావాదాన్ని చాటుకున్నారు. ఒక తరం ముగిసిందంటూ నారీమన్ మృతిపై కాంగ్రెస్ నేత అభిషేక్ సింఘ్వీ, సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వంటి న్యాయ నిపుణులు సంతాపం ప్రకటించారు.

## వివాహం తర్వాత సైన్యంలో నర్సు తొలగింపు

### రూ.60 లక్షలు, ఉద్యోగం ఇవ్వాలని సుప్రీం ఆదేశం



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21:** వివాహం కారణంగా ఒక మహిళను ఉద్యోగం నుంచి తొలగించడం వివక్షాపూరితమైనదని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. లింగ వివక్షను చూపే ఏ చట్టాన్ని రాజ్యాంగం అనుమతించబోదని స్పష్టం చేసింది. సైన్యంలో నర్సుగా పనిచేసిన ఓ మహిళను వివాహం అనంతరం తొలగించిన కేసు విచారణలో భాగంగా ఈ కీలక వ్యాఖ్యలు చేసింది. అలాగే ఆమెకు రూ.60 లక్షల బకాయిలు చెల్లించాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. వివాహం అనంతరం సెలినాజాన్ అనే నర్సును 1988లో విధుల నుంచి తొలగించారు. అప్పుడు ఆమె సైన్యంలో లెఫ్టినెంట్ హోదాలో ఉన్నారు. తనను తొలగించడంపై 2012లో సాయుధ దళాల ట్రిబ్యునల్‌ను ఆశ్రయించగా, తిరిగి విధుల్లోకి తీసుకోవాలంటూ తీర్పు ఇచ్చింది. ఆ ఆదేశాలను

2019లో అత్యున్నత న్యాయస్థానంలో కేంద్రం సవాలు చేసింది. ఇరు వర్గాల వాదనలు విన్న జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ దీపాంకర్ దత్తా ధర్మాసనం ఇటీవల తీర్పు వెలువరించింది. ట్రిబ్యునల్ తీర్పులో ఎలాంటి జోక్యం అవసరం లేదని ధర్మాసనం పేర్కొంది. వివాహ కారణాలతో మిలిటరీ నర్సింగ్ సర్వీస్ నుంచి తొలగించేందుకు అనుమతించే నిబంధనలను 1995లో ఉపసంహరరించుకున్న విషయాన్ని ఈ సందర్భంగా ప్రస్తావించింది. బాధితురాలు ప్రైవేటుగా కొంతకాలం నర్స్‌గా పనిచేసిన విషయాన్ని గుర్తుచేసింది. అయితే తిరిగి విధుల్లోకి తీసుకోవాలంటూ ట్రిబ్యునల్ ఇచ్చిన తీర్పును సవరించింది. ఆమెకు బకాయిల రూపంలో రూ.60లక్షలు చెల్లించాలని కేంద్రాన్ని ఆదేశించింది. సుప్రీం ఆదేశాలు అందిన ఎనిమిది వారాల్లోగా ప్రభుత్వం ఈ చెల్లింపులు చేయాలని ఆదేశించింది.

# 24న కలెక్టర్లతో ధరణి కమిటీ భేటీ

## రేపు విడియో కాన్ఫరెన్స్‌లో పలు వివరాలపై సమగ్ర అధ్యయనం

### అజెండా పంపిన కమిటీ, కలెక్టర్లు సిద్ధంగా ఉండాలని ఆదేశం

**హైదరాబాద్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త :** ఆర్వోఆర్ చట్ట సవరణ, పాత రెవెన్యూ పాలనే లక్ష్యంగా ఈ నెల 24న ధరణి కమిటీ కలెక్టర్లతో భేటీ కానుంది. అన్ని స్థాయిల్లో తహశీల్దార్లు, ఆర్డీవోలు, జేసీలకు మళ్లీ బాధ్యతల విభజన, క్షేత్ర స్థాయిలో వీఆర్ఏ, వీఆర్వోల పునరుద్ధరణ, మెరుగైన భూపరిపాలనకు కలెక్టర్లతో సమావేశమై ప్రభుత్వానికి అందించే నివేదికలో పొందుపర్చేందుకు కమిటీ రెడీ అయింది. ఈ నేపథ్యంలో అన్ని జిల్లాల కలెక్టర్లతో శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ విధానంలో ధరణి సమస్యలు, లోపాలు, పరిష్కార మార్గాలతో ఉదయం 10.30 గంటలకు చర్చించనుంది.

ఈ సమావేశంలో ధరణిలో పెండింగ్ దరఖాస్తులు, ఎందుకు పెండింగ్‌లో పెట్టారో వాటి కారణాలు, వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలు వంటి వాటితోపాటు పలు వివరాలను రెడీగా పెట్టుకోవాలని ఆదేశాలు జారీ అయ్యాయి. నిషేధిత జాబితా(సెక్షన్ 22ఏ)లోని ఆస్తుల వివరాలు ఈ జాబితా సవరణకు, తప్పొప్పుల నివారణకు తీసుకోవాల్సిన చర్యలు, అడ్‌హక్ ల్యాండ్ ట్రిబ్యునల్స్ డిస్పోజ్ చేసిన కేసులు, ముందుకు వెళ్లేందుకు తీసుకోవాల్సిన చర్యలు, సాదాబైనా మాల స్టేటస్ వివరాలు, ఆర్ఎస్ఆర్, సేత్వా ర్‌లలో నమోదుకాని, తప్పుడు నమోదు భూముల వివరాలు, ఆర్వోఆర్ చట్టంలో మార్పులు, వివిధ స్థాయిల్లో రెవెన్యూ వ్యవస్థల పనితీరు, తహశీదార్లందరు, ఆర్డీవోలు, జాయింట్ కలెక్టర్లకు బాధ్యతల వికేంద్రీకరణ, భూముల రిజిస్ట్రేషన్లలో వివాదాలు, సమస్యలు, భూ సమస్యలు, వివాదాలు, కేసులు, ఇతర చట్టాలు, ఇనాం, జాగీర్, ఎవెక్యూ ప్రాపర్టీ, వాటి పెండింగ్‌ల పరిష్కారం, షెడ్యూల్ ఏరియాలలోని భూముల సమస్యలు, రెవెన్యూ అటవీ శాఖల మధ్య సమస్యలు, ఎండోమెంట్ వక్ఫ్ రెండింటి మధ్య భూ వివాదాలు, రికార్డుల లోపాలు, రెవెన్యూ పాలనలో మార్పులు, సమర్థవంతమైన భూ పరిపాలనా దిశగా మార్పులు, చేర్పులు, సలహాలు, సూచనలు కోరేందుకు కమిటీ సమావేశమవుతోంది.

# జగజ్యోతికి రెండు వారాల రిమాండు

**హైదరాబాద్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:** కాంట్రాక్టర్ నుంచి 84 వేల రూపాయల లంచం తీసుకుంటూ ఎసిబికి దొరికిపోయిన గిరిజన సంక్షేమ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ జగజ్యోతికి నాంపల్లి ఎసిబి కోర్టు రెండు వారాల రిమాండు విధించింది. ఈ మేరకు ఎసిబి కోర్టు న్యాయమూర్తి బుధవారం ఆదేశాలు జారీ చేశారు. మంగళవారం జగజ్యోగి నగరంలోని గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయంలో లంచం తీసుకుంటూ పట్టుబడడం తెలిసిందే. ఈ సందర్భంగా ఆమె కార్యాలయాన్ని, ఇంటిని సోదా చేయగా 65 లక్షల 50 వేల రూపాయల నగదు, కోటీ 51 లక్షల 8175 రూపాయల విలువచేసే 3.639 కిలోల బంగారు నగలతో పాటు ప్లాట్లు, వ్యవసాయ భూముల పత్రాలు లభ్యమవడం విదితమే. అయితే ఎసిబికి పట్టుబడిన తరువాత బోరున విలపించి అనారోగ్యం పాలైన జగజ్యోతిని ఎసిబి అధికారులు ఉస్మానియా ఆసుపత్రికి తరలించి వైద్యం అందించగా బుధవారం కోలుకుంది. దీని తరువాత ఆమెను ఎసిబి అధికారులు నాంపల్లిలోని ఎసిబి కోర్టులో హాజరు పరిచారు.

ఈ కేసును విచారించిన ఎసిబి కోర్టు న్యాయమూర్తి నిందితురాలికి రెండు వారాల రిమాండు విధించారు. అనంతరం జగజ్యోతిని చంచల్‌గూడ మహిళా జైలుకు తరలించారు.

# నేటి నుంచి జైల్ వార్డర్లకు శిక్షణ

**హైదరాబాద్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:** రాష్ట్ర జైళ్ల శాఖలో వార్డర్లుగా ఎంపికైన వారికి గురువారం నుంచి శిక్షణ మొదలు కానుంది. చంచల్‌గూడ జైలులోని సికా ప్రాంగణంలో మొదలుకానున్న ఈ శిక్షణను జైళ్ల శాఖ డిజి డాక్టర్ సౌమ్యా మిశ్రా ప్రారంభించనున్నారు. ఇటీవల పోలీసు రిక్రూట్‌మెంట్ బోర్డు నిర్వహించిన భర్తీలలో జైళ్ల శాఖ నుంచి 136 మంది వార్డర్లు (పోలీసు శాఖలో కానిస్టేబుళ్లతో సమానం) ఎంపికయ్యారు. అయితే ఇందులో 85 మంది మాత్రమే శిక్షణలో చేరడం గమనార్హం. వీరిలో ఏడుగురు మహిళలు వున్నారు. మిగతా వారు ఇటీవల విడుదలైన గ్రూప్ 4 సహా పోలీసుశాఖలోని ఇతర కొలువులకు ఎంపికవడంతో వారు ఈ ఉద్యోగాన్ని త్యజించారు. కాగా జైలు వార్డర్లకు తొమ్మిది నెలల పాటు శిక్షణ వుంటుందని జైళ్లశాఖ అధికారులు తెలిపారు. దేహదారుఢ్య అంశాలతోపాటు ఆయుధాల వినియోగం, కరాటే, స్వీయ రక్షణ, యోగా, న్యాయ పరమైన అంశాలు, ఐపిసి, సిఆర్‌పిసి చట్టాల గురించి శిక్షణలో వివరిస్తారు.

**దేశ వ్యాప్తంగా అనేక రాష్ట్రాల జైళ్ల సిబ్బందికి శిక్షణ ఇచ్చిన ఘనత రాష్ట్ర జైళ్ల శాఖది:** ఇదిలావుండగా రాష్ట్ర జైళ్ల శాఖ సర్కారీ విభాగల్లో చిన్నదే అయినా ఇతర రాష్ట్రాల జైళ్ల శాఖల సిబ్బందికి కూడా శిక్షణ ఇచ్చిన ఘనతను సొంతం చేసుకుంది. ఇంతకు ముందు దేశంలోనే ప్రసిద్దిగాంచిన తీహాడ్ జైలుకు చెందిన రెండు వందల పైచిలుకు సిబ్బంది సుమారు ఏడాది పాటు ఇక్కడ శిక్షణ తీసుకున్నారు. ఇతర రాష్ట్రా జైళ్లకు చెందిన వందలాది మంది సిబ్బంది ఇక్కడ శిక్షణ పొంది తమ తమ రాష్ట్రాల్లో విధులు నిర్వహిస్తుండడం గమనార్హం. ఇందుకోసం చంచల్‌గూడ జైలుకు ఎదురుగా గల ప్రింటింగ్ స్టేషనరీ విభాగం వెనుక భాగంలో విశాలంగా వున్న ప్రాంతంలో రాష్ట్ర జైళ్ల శాఖ అధునాతన శిక్షణా కేంద్రాన్ని నిర్మించింది. శిక్షణార్థుల కోసం మహిళలు, పురుషులకు విడివిడిగా బ్యారక్‌లు వుండగా అభ్యర్థులు శిక్షణ పొందేందుకు వీలుగా పోలీసు శిక్షణా కళాశాలలో వునటువంటి మౌలిక వసతులు ఇక్కడ వుండడం విశేషం. ఈ క్రమం లోనే తెలంగాణ జైళ్లశాఖ దేశంలోని ఇతర రాష్ట్రల జైళ్ల శాఖల సిబ్బందికి శిక్షణ ఇచ్చేస్థాయికి ఎదిగింది.

# మేం ఆడుకునే పార్కును కాపాడండి

### హైకోర్టు సిజేకు ఆదిలాబాద్ పిల్లల లేఖ

### పిల్‌గా స్వీకరించిన సిజే

### ప్రభుత్వానికి నోటీసులు

### విచారణ మార్చి 7కి వాయిదా

**హైదరాబాద్, ఫిబ్రవరి 21 , ప్రభాతవార్త :** తాము ఆడుకుంటున్న పిల్లల పార్కు కబ్జాలకు గురవుతోందని, కాపాడాలని హైకోర్టు ప్రధాన న్యాయమూర్తికి చిన్నారులు రాసిన లేఖను హైకోర్టు ప్రజాప్రయోజన వ్యాజ్యం (పిల్ )గా స్వీకరించింది. వివరాలు ఇలా ఉన్నాయి. అదిలాబాద్ పట్టణంలోని హౌసింగ్ బోర్డు కాలనీలో ఉన్న పార్కు స్థలాన్ని కొందరు కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారని, కబ్జాబారి నుంచి పార్కును కాపాడాలని డిసెంబర్‌లో అదే పట్టణానికి చెందిన 23 మంది పిల్లలు సంతకాలతో సిజేకు లేఖరాశారు. అంతేగాక అప్పటి మున్సిపల్ కమిషనర్ తమ ఫిర్యాదును పట్టించుకోలేదని కూడా తమ లేఖలో పేర్కొన్నారు. ఈ లేఖను పిల్‌గా స్వీకరించి ప్రధాన న్యాయమూర్తి అలోక్ అరాధే ధర్మాసనం విచారించింది. కబ్జాకు సంబంధించిన పూర్తి వివరాలు సమర్పించాలని అదిలాబాద్ పురపాలక సంఘం కమిషనర్, జిల్లా కలెక్టర్, రాష్ట్ర పురపాలన, పట్టణాభివృద్ధిశాఖ ముఖ్య కార్యదర్శి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను మార్చి 7కి వాయిదా వేసింది.

# కానిస్టేబుళ్ల శిక్షణను ప్రారంభించిన కొత్వాల్

**హైదరాబాద్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా పోలీసు కానిస్టేబుళ్ల శిక్షణ మొదలయ్యింది. ఏడాదిన్నర క్రితం పోలీసు నియామక మండలి చేబట్టిన భర్తీలలో 16 వేలకు పైగా పోస్టులు భర్తీ కావడం తెలిసిందే. ఇందులో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలలో కానిస్టేబుళ్ల శిక్షణ బుధవారం మొదలుకాగా నగరంలోని పేట్లా బూర్జులో గల సిటీ సాయుధ బలగం హెడ్ క్వార్టర్స్‌లో సాయుధ బలగం (మహిళలు) 260 మంది, పోలీసు రవాణా విభాగంలో చేరిన 17 మందికి సంబంధించిన శిక్షణను సిటీ కొత్వాల్ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు.

ఈ సందర్భంగా పేట్లాబూర్జులోని పోలీసు శిక్షణా కాలేజి ప్రిన్సిపాల్ మద్దిపాటి శ్రీనివాసరావు కొత్వాల్ శ్రీ నివాస్ రెడ్డికి మొక్క ఇచ్చి స్వాగతం పలికారు. అంతకు ముందు కొత్వాల్‌కు సాయుధ పోలీసులు గౌరవ వందనం సమర్పించారు. ఈ సందర్భంగా కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి



బుధవారం పేట్లాబూర్జులో కానిస్టేబుళ్ల శిక్షణను ప్రారంభించేందుకు వచ్చిన కొత్వాల్ శ్రీనివాస్ రెడ్డికి మొక్క ఇచ్చి స్వాగతం పలుకుతున్న కాలేజి ప్రిన్సిపాల్ మద్దిపాటి శ్రీనివాస రావు. చిత్రంలో సాయుధ బలగం జాయింట్ సిపి సత్యనారాయణ కూడా ఉన్నారు.

మాట్లాడుతూ పోలీసు ఉద్యోగాల కోసం లక్షలాది మందితో పోటీపడి ఉద్యోగాలు సాధించిన యువతీ, యువకులు శిక్షణను పట్టుదలతో, నైపుణ్యంతో పూర్తి చేయాల ని కోరారు. రాబోయే 35 ఏళ్ల పాటు మీరంతా పోలీసు ఉద్యోగంలో వుండాల్సి వుండడంతో శిక్షణలో నేర్పే అన్ని విషయాలను కులంకుశంగా నేర్చుకోవాలని ఆయన కోరారు. విధి నిర్వహణలో ఎదురయ్యే సవాళ్లను ఎలా ధైర్యంగా ఎదుర్కొ నాలో? ఇక్కడ నేర్పుతారని ఆయన తెలిపారు. అంతర్గతంగా ఎదురయ్యే సవాళ్లను ధీటుగా ఎదుర్కొనాలని, పోలీసు శాఖలో కీలకంగా వుండే క్రమశిక్షణను విడనాడరాదని ఆయన కోరారు. పోలీసు శాఖ ప్రధాన ఉద్దేశం శాంతి భద్రతల పరి రక్షణయేనని, ఇందుకోసం పోలీసులంతా నిరంతరం పాటుపడాలని ఆయన కోరారు. ఇతర సర్కారీ విభాగాల ఉద్యోగులు సాయంత్రం అయితే ఇళ్లకు వెళ్లిపోయే వీలున్నా పోలీసులు మాత్రం 24 గంటల పాటు విధుల్లో వుండాల్సి వుంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సాయుధ బలగం జాయింట్ సిపి సత్యనారాయణ సహా ఇతర అధికారులు పాల్గొన్నారు.

# పర్యాటక ప్రాంతంగా ఖమ్మం ఖిల్లా అభివృద్ధి

## మంత్రి క్యాంపు కార్యాలయంలో ఆర్కియాలజీ అధికారులతో సమీక్ష

### డీపీఆర్ తయారు చేయాలని అధికారులను ఆదేశించిన తుమ్మల





బుధవారం ఖమ్మంలో ఆర్కియాలజీ అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**ఖమ్మం ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి :** కాకతీయ రాజులు నిర్మించిన వందల ఏళ్ళ చరిత్ర కలిగిన ఖమ్మం ఖిల్లాను పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. ఖిల్లా ప్రాంతాన్ని అందంగా తీర్చిదిద్ది పర్యాటకులను ఆహ్లాదపరిచే విధంగా తయారు చేసేందుకు అవసరమైన డీటెయిల్ ప్రాజెక్టు రిపోర్ట్ డీపీఆర్‌ను వెంటనే తయారు చేసి అందజేయాలని ఆయన ఆర్కియాలజీ అధికారులను ఆదేశించారు. బుధవారం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఖమ్మంలోని తన క్యాంపు కార్యాలయాల్లో ఆర్కియాలజీ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఖమ్మం ఖిల్లాను తీర్చిదిద్దేందుకు అవసరమైన చర్యలకు సంబంధించి ఆయన అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పర్యాటకులను ఆకర్షించే విధంగా నిపుణులైన కన్సల్టెంట్లతో మౌలిక సదుపాయాలు, ఖమ్మం ఖిల్లాలో రోప్‌వే, త్రాగునీరు, టాయిలెట్స్, పార్కింగ్, ఫుడ్ కోర్టు, మెట్ల రైలింగ్, లైటింగ్ వంటివి ఏర్పాటు చేయాలన్నారు. గజిబోస్, సిట్టింగ్ బెంచీలు, విద్యుత్ సరఫరాకోట ప్రాంత పరిరక్షణతో కూడిన ఇతర పర్యాటక సదుపాయాల కల్పనకు ప్రతిపాదనలు సమర్పించాలని మంత్రి అన్నారు. ఆర్కియాలజీ అండ్ మ్యూజియంశాఖ డిప్యూటీ డైరెక్టర్ నారాయణ, తెలంగాణ రాష్ట్రపర్యాటక శాఖ డెవెలప్‌మెంట్ కార్పొరేషన్‌ఇంజనీర్‌లు రామకృష్ణ, శ్రీధర్, జిల్లా పర్యాటక శాఖ అధికారి సుమన్ చక్రవర్తి, స్థానికప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఉక్రెయిన్‌లో చిక్కుకుపోయిన భారతీయులను వెనక్కి తీసుకురండి

### కేంద్రానికి ఎంపి అసదుద్దీన్ ఓవైసీ విజ్ఞప్తి

**హైదరాబాద్,ఫిబ్రవరి 21,ప్రభాతవార్త:** ఉక్రెయిన్‌లో చిక్కుకుపోయిన 12మంది భారతీయులను తిరిగి వెనక్కు తీసుకురావాలని ఎంఐఎం అధినేత ,హైదరాబాద్ ఎంపి అసదుద్దీన్‌ఓవైసి కేంద్రాన్ని విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్‌లోని నాంపల్లి బజార్ ఘాట్ ప్రాంతానికి చెందిన మహమూద్ అస్ఫాన్‌తోపాటు ఇతర రాష్ట్రాలకు చెందిన 12మంది లేబర్ పనికోసం గత ఏడాది గల్ఫ్ దేశానికి వెళ్లారు. అక్కడి వెళ్ళిన తర్వాత సెక్యూరిటీలేబర్‌గా పనిచేస్తే ఎక్కువ జీతం వస్తుందని స్థానిక ఏజెంట్లు ఆశచూపి రష్యాకు పంపించారు. అక్కడ రష్యన్ ఆర్మీలో సెక్యూరిటీ లేబర్‌గా పనిచేయించుకుంటున్నారు. రష్యా -ఉక్రెయిన్ యుద్దం నేపథ్యంలో గతేడాది డిసెంబర్ 31న రష్యన్ ఆర్మీతో కలిసి వారు ఉక్రెయిన్‌కు వెళ్ళారు. ఆతర్వాత వారి దగ్గర నుంచి ఎలాంటి సమాచారం అందలేదు. దీంతో బాధితుల కుటుంబాలు ఎంపి అసదుద్దీన్ ఆశ్రయించగా ఆయన కేంద్రప్రభుత్వాన్ని సంప్రదించారు. మొత్తం 12మంది భారతీయుల్లో తెలంగాణతోపాటు కర్ణాటక, గుజరాత్, యూపి, జమ్మూకాశ్మీర్‌కు చెందిన వారు ఉన్నట్లు తెలిపారు.

# కిలో మల్లెలు రూ.1,300

### పెళ్లిళ్ల సీజన్‌తో భారీగా పెరిగిన డిమాండ్

**హైదరాబాద్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:** తెలంగాణలో మల్లెపూల ధరలకు రెక్కలొచ్చాయి. ప్రస్తుతం వివాహాల సమయం కావడంతో మల్లెలకు పెద్ద ఎత్తున డిమాండ్ పెరిగింది. దీంతో వాటి ధరలు భారీగా పెరిగాయి. రాష్ట్రంలో పెళ్లిళ్ల సీజన్ కావడంతో మార్కెట్‌లో డిమాండ్‌కు తగినట్లుగా మల్లెపూలు అందుబాటులో లేకపోవడంతో ధరలు విపరీతంగా పెరిగినట్లు మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. ప్రస్తుతం తెలంగాణలో కిలో మల్లెపూలు డిమాండ్‌ను బట్టి 1,100 రూపాయల నుండి 1,300 రూపాయల వరకూ రేటు పలుకుతోంది. అయితే సీజన్ జోరుగా సాగుతుండటంతో మల్లెపూలకు మంచి ధర పలుకుతున్నప్పటికీ మంచింగ్ తుపాను ప్రభావంతో ఈ సారి ఆశించిన స్థాయిలో పూలు పూయ లేదు. దీంతో మల్లెపూలకు కొరత ఏర్పడింది. దీన్ని అవకాశంగా చేసుకుని వాటి ధరలను ఇష్టారాజ్యంగా నిర్ణయిస్తున్నారనే ఆరోపణలు చోటు చేసుకుంటున్నాయి.

# అణగారిన ఆడబిడ్డలకు కాంగ్రెస్ సర్కార్ అన్యాయం చేస్తోంది

### ఆ జీవోను వెంటనే ఉపసంహరించుకోవాలి: కవిత ట్వీట్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, ఫిబ్రవరి21:** అణగారిన వర్గాల ఆడబిడ్డలకు కాంగ్రెస్ సర్కార్ అన్యాయం చేస్తోందని బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ఆరోపించారు. ఇటీవల జారీ చేసిన గ్రూప్-1 నోటిఫికేషన్‌లో రోస్టర్ పాయింట్లు ఇవ్వకుండా, హారిజంటల్ పద్దతిలో రిజర్వేషన్లు అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారని విమర్శించారు. తద్వారా ఎస్సీ,ఎస్టీ,బీసీ మహిళలు ఉద్యోగాలు కోల్పోయే ప్రమాదం ఉందని వాపోయారు. రోస్టర్ పాయింట్లు లేకుండా మహిళలకు 33.3 శాతం రిజర్వేషన్లు కల్పించగలరా అని ప్రభుత్వాన్ని కవిత ప్రశ్నించారు. 546 గ్రూప్-1 పోస్టుల్లో మహిళలకు ఎన్ని పోస్టులు కేటాయించారని కవిత ప్రశ్నించారు. రోస్టర్ పాయింట్లను రద్దు చేస్తూ జారీ చేసిన జీవో నెంబర్ 3ను వెంటనే ఉపసంహరించుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పాత పద్దతిలోనే రిజర్వేషన్లు అమలు చేయాలని, మహిళల ప్రయోజనాలను, హక్కులను తెలంగాణ సర్కార్ కాపాడాలని కవిత ట్వీట్ చేశారు.



# పోలీసు డ్యూటీ మీట్ విజేతలను సన్మానించిన డిజిపి

**హైదరాబాద్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:** ఉత్తరప్రదేశ్‌లో జరిగిన అఖిల భారత పోలీసు డ్యూటీ మీట్‌లో ఛాంపియన్ షిప్ సాధించిన తెలంగాణ పోలీసు జట్టును డిజిపి రవి గుప్తా బుధవారం నాడు సన్మానించారు. డిజిపి కార్యాలయంలో జరిగిన ఓ కార్యక్రమంలో ఆయన డ్యూటీమీట్‌లో పాల్గొని పతకాలు సాధించిన క్రీడాకారులను సన్మానించి రివార్డులను అందించారు. ఈ సందర్భంగా డిజిపి మాట్లాడుతూ 12 సంవత్సరాల తరువాత తెలంగాణ పోలీసు జట్టు ఓవరాల్ ఛాంపియన్ షిప్ సాధించడం ఆనందంగా వుందని అన్నారు. జాతీయ స్థాయిలో తెలంగాణ పోలీసు క్రీడాకారులు ఐదు బంగారు, ఏడు వెండి పతకాలతో పాటు ప్రొఫెషనల్ ఫోటోగ్రఫిలో ఓవరాల్ విన్నర్స్‌తో పాటు, ప్రొఫెషనల్ వీడియోగ్రఫిలో ఓవరాల్ రన్నర్స్ ట్రోఫిని గెలుపొందిన క్రీడాకారులను ఆయన అభినందించారు. జాతీయ క్రీడల్లో మంచి ప్రతిభ కనబరచిన క్రీడాకారులు భవిష్యత్తులో మరింతగా రాణించాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఇతర రాష్ట్రాలకు చెందిన వారికి మన పోలీసులు అనేక అంశాలలో శిక్షణ ఇచ్చేస్థాయికి ఎదగడం శుభ పరిణామని ఆయన అన్నారు. భవిష్యత్ డ్యూటీ మీట్‌లు రాష్ట్ర స్థాయితో పాటు జిల్లా స్థాయిలో నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను కోరారు.

కాగా డ్యూటీమీట్ చీఫ్ కోచ్, ఐఎస్‌డబ్ల్యు ఎస్‌పి రామకృష్ణ యుపిలోని లక్నోలో జరిగిన డ్యూటీమీట్ తీరుతెన్నులను డిజిపి వివరించారు. ఈ కార్యక్రమంలో పోలీసు క్రీడలు, హోంగార్డుల ఐజి స్టీపెన్ రవీంద్ర, ఏఐజి రమణ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ మునిగిపోతున్న నావ: కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

## తెలంగాణలో 17 స్థానాలు గెలుస్తాం : డికె అరుణ

### మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్రలో విజయసంకల్ప యాత్ర



**మహబూబ్‌నగర్ బ్యూరో, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:** పాలమూరు జిల్లాకు బిజేపితోనే న్యాయం జరుగుతుందని బిజేపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి అన్నారు. బిజేపి తలపెట్టిన బిజేపి పాలమూరు విజయసంకల్ప బస్సు యాత్ర బుధవారం మహబూబ్‌నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గ కేంద్రానికి చేరుకున్నది. ఈ సందర్భంగా స్థానిక కొత్త బస్టాండు కూడలి వద్ద పార్టీ దేవరకద్ర నియోజకవర్గం ఇంచార్జి కొండ ప్రశాంత్‌రెడ్డి అధ్వర్యంలో నిర్వహించిన కార్నర్ సమావేశంలో బిజేపి రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి ప్రసంగించారు. బీజేపి పార్టీ ప్రతి పేద ప్రజానీకానికి రేషన్ బియ్యం, రైతులకు పెట్టుబడి నిధులు,మహిళలకు గ్యాస్ కనెక్షన్ ఇస్తుందన్నారు. 500 ఏళ్ళ నాటి హిందువుల అకాంక్ష నెరవేర్చి అయోధ్యలో రామమందిరం కట్టిన మహానాయకుడు మోడి అని అన్నారు. తెలంగాణలో బీఆర్ఎస్,కాంగ్రెస్‌కు ఓట్లు వేస్తే మీ ఓటు వృథా అయినట్లేనని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఓ మునిగిపోతున్న నావ అని అన్నారు. వికారాబాద్-కృష్ణా రైల్వే లైన్ తెచ్చింది మోడి అన్నారు. పాలమూరు యూనివర్సిటికి రూ.100 కోట్లు ఇచ్చింది, జాతీయ రహదారులు వేయించింది మోడినే అని అన్నారు. ప్రజలు బాగా ఆలోచించి వచ్చే ఎన్నికల్లో ఓట్లు వేయాలని కిషన్‌రెడ్డి కోరారు. వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో 17 స్థానాలు గెలుస్తామని బిజేపి జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ ధీమా వ్యక్తపరిచారు. అందులో మహబూబ్‌నగర్ కూడ ఉంటుందన్నారు. అబ్‌కి బార్ మోడి సర్కార్ అని ఆమె నినదించారు. మాజీ ఎంపీ జితేందర్‌రెడ్డి, రాష్ట్ర కోశాధికారి బండారి శాంతికుమార్, మహబూబ్‌నగర్ పార్లమెంట్ ఇంచార్జి డోకూర్ పవన్ కుమార్‌రెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, పాల్గొన్నారు.

# ఆర్ఆర్ఆర్ సూపర్ గేమ్ ఛేంజర్

### కాంగ్రెస్‌ను టచ్ చేస్తే రాష్ట్రంలో బిజెపి ఉండదు: కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**హైదరాబాద్, ఫిబ్రవరి 21 , ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీని టచ్ చేస్తే రాష్ట్రంలో బిజేపి నామరూపాలు లేకుండా పోతుందని రాష్ట్ర రహదారులు,భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి హెచ్చరించారు. పార్లమెంట్ ఎన్నికల తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం కూలిపోతుందని కేంద్రమంత్రి జి కిషన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై మంత్రిపై విధంగా స్పందించారు. రీజినల్ రింగ్‌రోడ్డు (ఆర్ఆర్ ఆర్ ) తెలంగాణ రాష్ట్రానికి సూపర్ గేమ్ ఛేంజర్‌గా మంత్రి అభివర్ణించారు. బుధవారం ఇక్కడ కోమటిరెడ్డి విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. నల్లొండ బైపాస్ నిర్మాణానికి రూ. 700 కోట్లు మంజూరు చేసినందుకు కేంద్రమంత్రి నితిన్ గడ్కరీకి మంత్రి కృతజ్ఞతలు తెలిపారు. బైపాస్ రోడ్డు నిర్మాణంవల్ల నల్గొండ పట్టణం శరవేగంగా అభివృద్ధిలో దూసుకుపోతుందన్నారు. ఆనాడు వైఎస్ రాజశేఖరరెడ్డి ఔటర్ రింగ్ రోడ్డు నిర్మించి హైదరాబాద్ గేం ఛేంజర్‌గా మార్చారని తెలిపారు. రాష్ట్రంలోని 16 రాష్ట్ర రహదారులను జాతీయ రహదారులుగా మార్చేందుకు గడ్కరీ సానుకూలత వ్యక్తం చేశారని చెప్పారు. అంతేగాక సిఆర్ఐఎఫ్ కింద మరో రూ.855 కోట్లు మంజూరు చేయాలని కేంద్రాన్ని కోరినట్లు వెంకటరెడ్డి వెల్లడించారు. కేసిఆర్ కాళేశ్వరం కట్టి రూ.లక్షలు వృధా చేస్తే , సిఎం రేవంత్ రెడ్డి సారధ్యంలో రాష్ట్ర దశ,దిశ మార్చేందుకు ప్రయత్నిస్తున్నట్లు చెప్పారు.

# యేళ్లకు యేళ్లు జైలు జీవితం..

### ఎట్టకేలకు సొంత గ్రామాలకు బాధితులు

### దుబాయ్ దేశంలో 18 సంవత్సరాల జైలు నుంచి విముక్తి

### కుటుంబ సభ్యుల ఆనందబాష్పాలు...

**సిరిసిల్ల బ్యూరో, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త :** ఉన్న ఊర్లో ఉపాధి లేక దుబాయ్ వెళ్ళిన వారు అనుకోకుండా కేసుల్లో ఇరుక్కోవడంతో వారితో పాటు కుటుంబ సభ్యులు అనుభవించిన కష్టాలు వర్ణణా తీతంగా ఉంటాయి. ఏండ్లకు ఏండ్లు జైలు జీవితం అనుభవించి ఎట్టకేలకు సొంత గ్రామాలకు బాధితులు రావడంతో వారి కుటుంబ సభ్యులు ఆనందబాష్పాలు రాల్చారు. జైలు నుంచి విడుదల కోసం మాజీ మంత్రి, సిరిసిల్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల తారకరామరావు ప్రత్యేక చొరవతో సొంత గ్రామాలకు చేరుకున్నారు. హత్య కేసులో ఇరుక్కొని జైలు జీవితం గడుపుతున్న ఐదుగురు జిల్లా వాసులలో కోనరావుపేట మండలంకు చెందిన దండుగుల లక్ష్మన్ రెండు నెలల క్రితం దుబాయ్ జైలు నుంచి విడుదల అయ్యాడు. మరోకరు రుద్రంగి మండలం మానాల గ్రామానికి చెందిన శివరాత్రి హన్మంతు రెండురోజుల క్రితం విడుదల అయి ఇంటి చేరుకున్నాడు. ప్రస్తుతం దుబాయ్ కోర్టు క్షమాబిక్షతో ఒక్కొక్కరు సొంత గ్రామాలకు చేరుకుంటున్నారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని పెద్దూరు గ్రామానికి చెందిన శివరాత్రి మల్లేశం, రవి అనే ఇద్దరన్నదమ్ములు బుధవారం ఇంటికి చేరుకున్నారు. చందుర్తి మండలంకు చెందిన మరో వ్యక్తి వెంకటేశ్ వచ్చే నెలలో విడుదల





ఎయిర్ పోర్టులో కుటుంబ సభ్యులతో బాధితులు

కానున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. పెదూరుకు చెందిన ఇద్దరు అన్నదమ్ములు 18 ఏండ్లపాటు జైలులో ఉండడంతో ఆ కుటుంబం నరకయాతన అనుభవించింది. ఎమ్మెల్యే కెటిఆర్ ఇద్దరు అన్నదమ్ములకు విమాన టికెట్లు సమకూర్చారు. బతుకుదెరువు కోసం వెళ్ళి జైలు జీవితం గడిపి సొంత గ్రామానికి అన్నదమ్ములు రావడంతో కుటుంబ సభ్యులు ఎయిర్‌పోర్ట్‌కు వెళ్లారు. వారిని చూడగానే కుటుంబ సభ్యులు కన్నీరు పెట్టారు. వీరు దుబాయ్ వెళ్లిన ఆరు నెలల తరువాత నేపాల్‌కు చెందిన బహదూర్ సింగ్ అనే వాచ్‌మెన్ అక్కడ హత్యకు గురయ్యాడు. అక్కడ పని చేస్తున్న జిల్లాకు చెందిన ఐదుగురు ఈ కేసులో ఇరుక్కున్నారు. నేరం రుజువు కావడంతో దుబాయ్ కోర్టులో జైలు శిక్ష విదించారు. దుబాయ్ చట్టాల ప్రకారం హత్యకు గురైన వ్యక్తి కుటుంబ సభ్యులు క్షమాబిక్ష పెడితే విడుదల చేసేందుకు అవకాశం ఉండడంతో 2011లో ఎమ్మెల్యే కెటిఆర్ చొరవ తీసుకుని నేపాల్‌కు చెందిన బహదూర్ కుటుంబ సభ్యులతో లాయర్ అనురాద, ఇతర ప్రతినిధుల సహకారంతో క్షమాబిక్షపై సంతకాలు చేయించారు. వారందరికి కెటిఆర్ ఆర్థికంగా పదిహేను లక్షల రూపాయలను అందించారు. అప్పుడే దుబాయ్‌లో చట్టాలు మారడంతో విడుదల కష్టతరంగా మారి క్షమాబిక్ష పిటిషన్‌ను కొట్టివేసింది.

సెప్టెంబర్ నెలలో మంత్రి కెటిఆర్ దుబాయ్ కోర్టులో బాధిత కుటుంబ సభ్యులతో తిరిగి కేసు వేయించి కేంద్ర విదేశాంగ సహకారంతో దుబాయ్ రాజు అపాయింట్‌మెంట్ సాదించి ఈ కేసులో క్షమాబిక్ష కోరడం అక్కడి అధికారులతో సమీక్షించారు. ఎట్టకేలకు ఇద్దరన్నదమ్ములు సొంత గ్రామాలకు రావడంతో కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే కెటిఆర్‌కు కృతజ్ఞతలు తెలుపుతూ జీవింతాంతం రుణపడి ఉంటామని తెలిపారు.

# విజ్ఞాన జ్యోతి ఆచార్య విద్యాసాగర్‌జీ: ప్రధాని మోడీ

## ఇటీవల సమాధి చెందిన సంత్ శిరోమణి ఆచార్యశ్రీ 108 విద్యాసాగర్‌జీ మహారాజ్‌కు ప్రధాని నివాళి

**హైదరాబాద్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:** సంత్ శిరోమణి ఆచార్య శ్రీ 108 విద్యాసాగర్ మహా రాజ్ జీ సమాధి పొంది మనందరిని విషాదంలో ముంచెత్తారని ప్రధాన మంత్రి నరేంద్రమోడి అన్నారు. ఇటీవల సమాధి చెందిన సంత్ శిరో మణి ఆచార్య శ్రీ 108 విద్యాసాగర్ జీ మహారాజ్ నివాళులు అర్పిస్తూ ప్రధాని మోడి వ్యాసం రాశారు. లోతైన జ్ఞానం, ఎల్ల లెరుగని దయ, మానవాళిని ఉద్ధరించాలన్న అచంచలమైన నిబద్ధతతో ఆయన జీవితం ఆధ్యాత్మికంగా సుసంపన్నం అయిందన్నారు. అనేక సందర్భాల్లో ఆయన ఆశీస్సులు అందుకున్న గౌరవం నాకు దక్కిందన్నారు. అందువల్ల నాతో సహా లెక్కలేనన్ని ఆత్మలకు మార్గాన్ని ప్రకాశవంతం చేసిన మార్గదర్శక కాంతిని కోల్పోయినట్లుగా నేను తీవ్రమైన లోటును అనువభస్తున్నాన్నారు. ఆయన అనురాగం, ఆప్యాయత, ఆశీస్సులు కేవలం సహృద్భావ సంకేతాలు మాత్రమే కాదు, ఆధ్యాత్మిక శక్తిని ప్రసరింపజేసి, ఆయనతో సన్నిహితంగా మెలిగిన అదృష్టవంతులందరిని శక్తివంతం చేసిన స్ఫూర్తిదాయకంగా నిలిచాయన్నారు.

జ్ఞానం, కరుణ, సేవ కలిగిన త్రివేణిగా పూజ్య ఆచార్య జీ ఎప్పటికీ గుర్తుండిపోతారన్నారు. ఆయన నిజమైన తపస్వీ, ఆయన జీవితం భగవాన్ మహావీర్ ఆదర్శాలకు ప్రతీక అన్నారు. ఆయన జీవితం జైన మతం, మూల సూత్రాలకు ఉదాహరణంగా నిలిచిందన్నారు. దాని ఆదర్శాలకు తన సొంత చర్యలు, బోధనల ద్వారా



ప్రతిబింబించి చేశారన్నారు. సకల జీవరాశుల పట్ల ఆయనకున్న శ్రద్ధ జైన మతానికి జీవితం పట్ల ఉన్న అమితమైన గౌరవానికి అద్దం పట్టిందన్నారు. ఆలోచనలతో, మాటల్లో, చేతల్లో నిజాయితీకి జైన మతం ఇచ్చిన ప్రాధాన్యాన్ని ప్రతిబింబిస్తూ ఆయన నిజాయితీతో కూడిన జీవితాన్ని గడిపారు. ఆయన చాలా సరళమైన జీవనశైలిని కూడా అనుసరించారన్నారు. జైత మతం, భగవాన్ మహావీర్ జీవితం నుంచి ప్రపంచ ప్రేరణ పొందడానికి ఆయన వంటి మహానుభావులే కారణం అన్నారు. జైన సామాజిక వర్గానికి పరిమితం కాలేదని, మతాలు, ప్రాంతాలు, సంస్కృతులకు అతీతంగా ప్రజలు ఆయన వద్దకు వచ్చారని, ఆధ్యాత్మిక జాగృతికి, ముఖ్యంగా యువతలో ఆధ్యాత్మిక జాగృతికి ఆయన అవిశ్రాంతంగా కృషి చేశారన్నారు. విద్య ఆయన హృదాయినికి చాలా దగ్గరైన రంగం, విద్యాధర్ నుంచి విద్యాసాగర్ వరకు ఆయన ప్రయాణం విజ్ఞానాన్ని సంపాదించడం, అందించడంలో లోతైన నిబద్ధతతో కూడకున్నదన్నారు. న్యాయమైన, విజ్ఞానవంతమైన సమాజానికి విద్యా, మూలస్తంభమని ఆయన ప్రగాఢ విశ్వాసం. వ్యక్తులను శక్తివంతం చేయడానికి లక్ష్యం, సహకారంలో కూడిన జీవితాలనుతో గడపడానికి వీలు కల్పించే సాధనంగా జ్ఞానం లక్ష్యాన్ని అతను సమర్థించాడు. న్యాయమైన, జ్ఞానోదయమైన సమాజికి విద్య, మూల స్తంభమని ధృడ విశ్వాసం, విద్యను వ్యక్తులకు సాధికారత కల్పించి ఒక ప్రయోజనం, సేవాభావంతో జీవితం గడిపేందుకు దోహదపడే సాధనంగా ఆయన భావించారు. వారి బోధనలు స్వీయ-అధ్యయనం, స్వీయ-అవగాహన ప్రాముఖ్యతను నిజమైన విజ్ఞానాన్ని మార్గాలుగా నొక్కి చెప్పారు. జీవితకాల అభ్యాసం, ఆధ్యాత్మిక ఎదుగుదలలో నిమగ్నం కావాలని వారి అనుచరులను ప్రబోధించారు.

అదే సమయంలో, మన సాంస్కృతిక విలువలో ముడిపడి ఉన్న విద్యను మన యువత పొందాలని సంత్ శిరోమణి ఆచార్య విద్యాసాగర్ జీ మహారాజ్ జీ ఆకాంక్షించారు. నీటి ఎద్దడి వంటి కీలక సవాళ్లకు పరిష్కారం కనుగొనలేకపోయామని, గతం నుంచి నేర్చుకున్న పాఠాలకు దూరంగా ఉండటం వల్లే ఈ పరిస్థితి ఏర్పడిందని ఆయన తరుచు చెప్పేవారు, సంపూర్ణ విద్య అనేక నైపుణ్యం, నూతన ఆవిష్కరణలపై దృష్టి సారించేదని ఆయన విశ్వాసించారు. భారతదేశ భాషా వైవిధ్యం, పట్ల ఆయన ఎంతో గర్వపడ్డారు. భారతీయ భాషలను నేర్చుకోవడానికి యువతను ప్రోత్సహించారు.

ఆరోగ్య సంరక్షణ రంగంలో కూడా పూజ్య ఆచార్య జీ చేసిన కృషి చిరస్మరణీయం అన్నారు. ముఖ్యంగా నిరుపేదల నివాస ప్రాంతాల్లో ఆయన అనేక ప్రయత్నాల్లో పాలుపంచుకున్నారు. ఆరోగ్య సంరక్షణ పట్ల ఆయన విధానం సంపూర్ణమైనదని, శారీరక శ్రేయస్సును ఆధ్యాత్మిక శ్రేయస్సుతో మిళితం చేస్తుంది. తద్వారా వ్యక్తి మొత్తం అవసరాలను తీర్చిచిందన్నారు.

సంత్ శిరోమణి ఆచార్య శ్రీ 108 విద్యాసాగర్ జీ మహారాజ్ జీ లేని లోటును ఆయన గురించి తెలిసిన వారు, ఆయన బోధనలు, జీవితం, స్పృశించినవారు శూన్యంగా భావిస్తారు. అయితే ఆయన వల్ల స్ఫూర్తి పొందినవారి హృదయాల్లో వారి ఎప్పటికీ చిరస్థాయిగా నిలిచిపోతారన్నారు. ఆయన జ్ఞాపకాలను గౌరవించడంలో, వారి బోధించిన విలువలను ప్రతిబింబించడానికి కట్టుబడి ఉన్నామన్నారు. ఈ విధంగా, మన ఒక గొప్ప ఆత్మకు నివాళులు అర్పించడమే కాకుండా, మన దేశం, ప్రజల కోసం ఆయన లక్ష్యాన్ని ముందుకు తీసుకెళ్తామని ప్రధానమంత్రి నరేంద్రమోడి అన్నారు.

# ప్రపంచంతో తెలంగాణ పోటీ పడాలన్నదే మా విధానం

**వైఎస్,చంద్రబాబు,కెసిఆర్ హైదరాబాద్ అభివృద్ధిని కొనసాగించారు**

**గత పాలకుల మంచి నిర్ణయాలను కొనసాగిస్తాం**

**సిఐఐ-తెలంగాణ నిర్వహించిన సమావేశంలో రేవంత్ ప్రసంగం**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, ఫిబ్రవరి21:** రాష్ట్ర ప్రగతికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రపంచ దేశాలతో తెలంగాణ పోటీ పడాలన్నదే మా విధానమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. పెట్టుబడులకు రక్షణ కల్పించడమే కాకుండా.... లాభదాయకంగా ఉండేలా నిర్ణయాలు తీసుకుంటామని చెప్పారు. బుధవారం ఉదయం సిఐఐ తెలంగాణ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మట్లాడారు. పెట్టుబడిదారులు, పారిశ్రామికవేత్తలకు అన్ని విధాలుగా అండగా ఉంటామన్నారు. ఇందిరాగాంధీ విధానపరమైన నిర్ణయం తీసుకుని ఐడిపిఎల్‌ను ప్రారంభించినందునే ఫార్మా రంగంలో హైదరాబాద్ మెరుగైన స్థితిలో ఉందన్నారు. రాజకీయాలు ఎలా ఉన్న వైఎస్, చంద్రబాబు, కెసిఆర్ హైదరాబాద్ అభివృద్దిని కొనసాగించారు. అభివృద్ధి విషయంలో మా ప్రభుత్వానికి ఎలాంటి బేషజాలు లేవన్నారు. నగర అభివృద్ధి కోసం గత పాలకులు తీసుకున్న మంచి నిర్ణయాలను కొనసాగిస్తామన్నారు. పాలకుల నిర్ణయాలు, విధానాలు రాష్ట్ర ఆర్థిక పురోగతికి తోడ్పడతాయని చెప్పారు. గత పాలకుల నిర్ణయాల వల్లే హైదరాబాద్ ఐటీ హబ్‌గా మారిందని గుర్తు చేశారు. తెలంగాణలో విద్య, ఉపాధి అవకాశాల కల్పనలో సిఐఐతో కలిసి ముందుకు నడుస్తామన్నారు. ఈ సందర్భంగా విద్య, నైపుణ్యాభివృద్ధి-వ్యవస్థాపక అవకాశాలు అనే అంశంపై రేవంత్‌రెడ్డి ప్రసంగించారు. ఐటిఐల్లో స్కిల్ డెవలప్‌మెంట్ కోసం టాటా సంస్థతో ఒప్పందం చేసుకున్నామని గుర్తు చేశారు. 64 ఐటిఐలను స్కిల్‌డెవలప్‌మెంట్ సెంటర్లుగా రూ.2000 కోట్లతో డెవలప్ చేయబోతున్నామన్నారు. స్కిల్లింగ్ యూనివర్సిటీల ఏర్పాటు కోసం సంప్రదింపులు జరుపుతున్నామన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్‌లో జాయిన్ అయిన విద్యార్థులకు డిగ్రీ సర్టిఫికేట్స్ ఇవ్వబోతున్నామన్నారు. తెలంగాణలో డ్రైపోర్ట్ ఏర్పాటు చేస్తామన్నారు. గతంలో అవుటర్ రింగ్ రోడ్ అవసరం లేదని కొందరు అన్నారని, కానీ ఇప్పుడది హైదరాబాద్‌కు లైఫ్‌లైన్‌గా మారిందన్నారు. కొత్త ప్రభుత్వంతో వేధింపులు ఉంటాయని వ్యాపారులు భయపడాల్సిన అసరం లేదని రేవంత్‌రెడ్డి వెల్లడించారు. ప్రభుత్వం మారినంత మాత్రాన విధానాలు మారుతాయోనని ఎవరూ భేషజాలు పెట్టుకోవద్దన్నారు. గతంలో పెండింగ్‌లో ఉన్న అనుమతులను రాకుండా పోతాయేమోనని ఆనుమానించాల్సిన అవసరం లేదన్నారు.

# అధికారులైనా సరే... పరీక్షా కేంద్రాల్లోకి మొబైల్స్ తీసుకెళ్లొద్దు!

## ఇంటర్ పరీక్షలు సమర్థవంతంగా నిర్వహించేందుకు పటిష్టమైన చర్యలు

**సిఎస్ శాంతికుమారి కలెక్టర్లు, ఎస్పీలతో టెలికాన్ఫరెన్స్**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, ఫిబ్రవరి21:** ఈనెల 28 తేదీ నుంచి మార్చి 19వ తేదీ వరకు జరుగనున్న ఇంటర్మీడియట్ పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించేందుకు పటిష్టమైన చర్యలు చేపట్టినట్లు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి తెలిపారు. రాష్ట్రంలో జరుగనున్న ఇంటర్మీడియట్, 10 తరగతి పరీక్షల సన్నద్ధతపై జిల్లా కలెక్టర్లు, జిల్లా పోలీస్ అధికారులు, విద్యా శాఖాధికారులు, సంబంధిత అధికారులతో బుధవారం సాయంత్రం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎస్ శాంతికుమారి మాట్లాడుతూ... ఇంటర్ పరీక్షలలో మొదటి, రెండు సంవత్సరాలకు సంబంధించి సుమారు 9,80,000 మంది విద్యార్థులు హాజరవుతున్నారని చెప్పారు. మొత్తం 1541 పరీక్ష కేంద్రాలలో నిర్వహించే ఈ పరీక్షా కేంద్రాలలోనికి ఉన్నతాధికారులతో సహా ఏ ఉద్యోగి కూడా సెల్‌ఫోన్‌లను తీసుకెళ్లడం నిషేధించినట్లు స్పష్టం చేశారు. పరీక్షా ప్రశ్నా పత్రాలను స్ట్రాంగ్ రూమ్‌లకు లేదా మూల్యాంకన కేంద్రాలకు తీసుకెళ్లేటప్పుడు పటిష్టమైన బందోబస్తు ఉండాలని తెలిపారు. ఏ విధమైన పరీక్షా పత్రాలు కూడా లీక్ అవ్వకూడదని రాష్ట్ర ముఖ్యమంత్రి పలుమార్లు హెచ్చరించిన విషయాన్ని గుర్తు చేస్తూ పరీక్షా పేపర్ల తరలింపుపై జిల్లా స్థాయిలో సంబంధిత పోలీస్ సూపరింటెండెంట్‌లు, పోస్టల్ డిపార్ట్‌మెంట్ అధికారులు, ఇతర సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించాలని సూచించారు. ప్రతీ పరీక్షా కేంద్రంలో సీసీ టీవీ కెమెరాలను ఏర్పాటు చేయాలన్నారు. సమస్యాత్మక ప్రాంతాలలో ఉన్న పరీక్ష కేంద్రాల వద్ద ప్రత్యేక భద్రతా చర్యలు చేపట్టాలని అన్నారు. అదే విధంగా మార్చి 18వ తేదీ నుంచి ప్రారంభమయ్యే పదవ తరగతి పరీక్షలు ఏప్రిల్ 2వ తేదీ వరకు జరుగుతాయని, 5లక్షల 8వేల మంది విద్యార్థినీ, విద్యార్థులు, 2676 కేంద్రాలలో హాజరవుతారని, ఈ పరీక్షలు కూడా పటిష్టంగా నిర్వహించాలని సిఎస్ స్పష్టం చేశారు. తగు పటిష్టమైన ఏర్పాట్లతో ఇంటర్మీడియట్, 10వ తరగతి పరీక్షలు సజావుగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాలకు హాజరయ్యే విద్యార్థినీ, విద్యార్థులకు ఆర్టీసి బస్సులు తగు విధంగా అందుబాటులో ఉంచాలని సిఎస్ అధికారులకు సూచించారు.

# సర్కారీ విభాగాల్లో నీరుగారిన అంతర్గత విజిలెన్స్

**అక్రమార్కులపై కొరవడిన నిఘా...**

**రాజకీయ సిఫార్సులతో పోస్టింగులతో రగడ**

**హైదరాబాద్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:** సర్కారీ విభాగాల్లో అక్రమార్కులపై నిరంతరం నిఘా వుంచేందుకు ఏర్పాటైన అంతర్గత విజిలెన్స్ విభాగం నీరుగారి పోయి ంది. ఒకటి కాదు, రెండు కాదు పదుల సంఖ్యలో నిత్యం లంచావతారులు ఎసిబికి పట్టుబడుతున్నా వీరి గురించి ముందుగానే సమాచారం సేకరించి ప్రభుత్వ విభాగా ల్లో గోల్‌మాల్ వ్యవహారాలను నిలువరించడంలో అంతర్గత విజిలెన్స్ విభాగం పూర్తిగా విఫలమవుతోంది. ప్రభుత్వంలో కీలకమైన రెవెన్యూ, పోలీసు, రవాణాతో పాటు హెచ్ఎండిఎ, అబ్కారీ విభాగాల అధికారులు వరుసగా ఎసిబికి దొరికిపోతూ ప్రభుత్వ పరువు బజారు కీడుస్తున్న వైనం అంతర్గత విజిలెన్స్ విభాగం పనితీరును ఎండ గడుతోంది. హెచ్ఎండిఎ డైరక్టర్‌గా వుంటూ 250 కోట్ల రూపాయలకు పైగా అక్రమాస్తులు కూడబెట్టి ఎసిబికి దొరికిపోయిన శివబాలకృష్ణ వ్యవహారం ఇప్పుడు రాష్ట్రంలో హాట్ టాఫిక్‌గా మారింది. అంతకు ముందు అబ్కారీ, రెవెన్యూ, పోలీసు, రవాణా విభాగాల అధికారులు పలువురు ఎసిబికి దొరికిపోయినా శివబాలకృష్ణ తరహాలో వ ంద కోట్ల రూపాయల అక్రమాస్తుల సంపాదన 'మైలురాయి'కి చేరక పోవడం విశేషం. రాజకీయ సిఫార్సులతో పోస్టింగులు లభిస్తుండడం వల్లే అక్రమార్కులు రెచ్చి పో వడానికి కారణంగా నిపుణులు చెబుతున్నారు. నిజాయితీపరులైన అధికారులను కాదని రాజకీయ నాయకులు, బడా బాబుల సిఫార్సులకే సర్కారు మొగ్గ చూపుతుండ డంవల్లే ప్రభుత్వ ప్రతిష్ట దిగజారుతోందనే విమర్శలు వున్నాయి.

అవినీతి నిరోధక విభాగానికి సర్కారీ ఉద్యోగులు పట్టుబడడం సాధారణమే అయినా కొన్నిసార్లు ప్రభుత్వం ఎంతో నమ్మకం వుంచిన వారు సైతం లంచాలకు అలవా టు పడి దొరికిపోవడం, కీలక హోదాలో వున్న అధికారులు సైతం వంద కోట్ల రూపాయలు, అంతకు పైగా అక్రమాస్తులు కూడ బెట్టుకుని పట్టుబడడం, ఒక వర్గానికి అనుకూలంగా సెటిల్మెంట్లు చేయడం ఇటీవల కాలంలో బాగా పెరిగిపోయింది. ఈ తరహా ఘటనలు రాష్ట్రంలోని మారుమూల ప్రాంతాలలో జరిగితే ఎవరూ పెద్దగా పట్టించుకోరు. హైదరాబాద్ మహా నగరం సహా రాష్ట్రంలో ప్రముఖ నగరాలుగా పేరొందుతున్న పట్టణాలలో ఇటువంటి గోల్‌మాల్ వ్యవహారాలు తరచూ వెలుగు చూస్తు ండడం సర్కారీ విభాగాల్లో అవినీతిని అంతమొందించేందుకు, అక్రమార్కుల భరతం పట్టేందుకు వున్న అంతర్గత విజిలెన్స్ వైఫల్యాన్ని ఎత్తి చూపుతోంది. సర్కారీ వి భాగాల్లో అతి ముఖ్యమైన రెవెన్యూ, రవాణా, పోలీసు, హెచ్ఎండిఎ, మున్సిపల్ విభాగాలలోనే అవినీతి అధికారులు పట్టుబడుతుండడం చెప్పుకోదగ్గ అంశం. మూడేళ్ల క్రితం కీసర తహసీల్దార్ నాగరాజుతో పాటు మరో ఇద్దరు ఓ భూ వివాదంలో కోటీ పది లక్షల రూపాయల లంచంతో రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడడం అప్పట్లో రాష్ట్ర వ్యా ప్తంగా సంచలనం రేపింది. తెలుగు రాష్ట్రాలలో కోటి పది లక్షల రూపాయల లంచం సొమ్మును ఎసిబి అ ధికారులు జప్తు చేయడం నిందితులను లంచం డబ్బులతో పట్టుకోవడం అదే తొలిసారి. ఈ కేసులో ఎలాంటి ఫిర్యాదు లేకున్నా తమకు అందిన సమాచారం మేరకు ఎసిబి అధికారులు రహస్యంగా విచారణ చేసి దాని ఆధారంగా ముందుకుపోయి తహసీల్దార్ నాగరాజుతో పాటు మరో ఇద్దరిని కటకటాల్లో నెట్టారు. ఇక తాజాగా శామీర్‌పేట్ తహసీల్దార్ సత్యనారాయణ తన డ్రైవర్ ద్వారా పది లక్ష ల రూపాయల లంచం తీసుకుంటూ ఎసిబికి దొరికిపోయాడు. అంతకు ముందు బంజారాహిల్స్ లో సర్కారు భూమిని కాజేసేందుకు ఓ వ్యక్తి అక్రమాలకు తెరలేపగా ఈ వ్యవహారంలో ఏకంగా తహసీల్దార్‌తో పాటు ఆర్ఐ, చివరగా ఎస్ఐ భారీగా లంచం డబ్బులతో దొరికిపోయారు. ఈ ఘటన తరువాత షాబాద్ పోలీసు స్టేషన్‌లో సిఐ, ఏఎస్ఐలు భూ వివాదంలో లక్షా 20 వేల రూపాయల లంచంతో ఎసిబికి దొరిక పో యారు. ఈ కేసులో సిఐ వద్ద నాలుగున్న ర కోట్ల రూపాయల అక్రమాస్తులు వెలు గు చూశాయి. అంతకు ముందు సిద్దిపేటలో అదనపు డిసిపిగా పనిచేసిన ఓ అధికారి ఏకంగా ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో ఎసిబికి దొరికిపోయారు. ఆయన వద్ద 15 కోట్ల రూపాయలకు పైగా అక్రమాస్తులు గుర్తించారు. దీని తరువాత వికారాబాద్ జిల్లాలో ఓ మహిళా తాహసీల్దార్ 30 లక్షల రూపాయల లంచంతో దొరికిపోగా ఆమె భర్త సాంఘీక సంక్షేమ అధికారి సైతం దొరికిపోయాడు. వీరివద్ద నాలుగు కోట్ల రూపాయల అక్రమాస్తులు పట్టుబడ్డాయి. రెవెన్యూ, పోలీసు విభాగాలతో పాటు రవాణా, విద్యా శాఖ, అబ్కారీ విభాగాల అధికారులు కూడా ఎసిబికి అనేకమార్లు దొరికి పోయారు. ఈ జాబితాలో హెచ్ఎండిఎ అధికారులు వరుసగా పటుబ డుతుండడం ఇటీవల కాలంలో పెరిగింది. ఇలా లంచాలు తీసుకుంటూ దొరికిపోతున్న వారు కొందరైతే ఆదాయానికి మించి ఆస్తులు కలిగిన కేసులతో పట్టుబడుతున్న వారు ఇంకొందరు. రాష్ట్రంలో కీలకమైన విభాగాలకు జమాల్ జట్టీలాంటి అధికారులే బాస్‌లుగా వున్నా, వీరంతా విధి నిర్వహణలో నిక్కచ్చిగా వుండే అధికారులుగా పేరొందినా అవినీతి అధికారుల హల్‌చల్, అక్రమార్కుల హంగామా మాత్రం యధేచ్ఛగా కొనసాగుతుండడం విశేషం. ఇదే సమయంలో సర్కారీ విభాగాల్లో అక్రమార్కు లను గుర్తించేందుకు వున్న అంతర్గత విజిలెన్స్ విభాగం ఎందుకూ కొరగాకుండా పోతోంది.

**రాజకీయ పోస్టింగులతో సర్కారు పరువు మూసీ పాలు**

ఇదిలావుండగా సర్కారీ విభాగాల్లో అక్రమార్కులు వరుసగా లంచాలు తీసుకుంటూ దొరికిపోతుండడానికి, అంతర్గత విజిలెన్స్ విభాగాలు నాంకే వాస్తేగా మారడా నికి రాజకీయ పోస్టింగులే కారణమని విమర్శలు వున్నాయి. సాధారణంగా కిందిస్థాయిలో వుండే అధికారులపై ఉన్నతాధికారుల పర్యవేక్షణ క్రమం తప్పకుండా వుండా ల్సి వుంది. వీరి పనితీరు, విచారించే కేసులు, వీటిపై సాగుతున్న విచారణ ఎలా వుంది.. .? తమ వద్దకు వచ్చే వారి నుంచి అధికారులు ఏమైనా ఆశిస్తున్నారా...? అనే దానిపై అంతర్గతంగా వేగుల నుంచి సమాచారం సేకరించాల్సి వుంది. ఈ పనులన్నీ అంతర్గత విజిలెన్స్ విభాగాలు చేయాల్సి వుంది. కానీ ఇప్పుడంతా హైటెక్ వ్యవస్థ అవతరించడం, వేగుల్లో కూడా కొందరు అవినీతి అధికారులకు కొమ్ముకాస్తుండడంతో అంతా గోల్‌మాల్ వ్యవహారంగా మారింది.

# వైఎస్సార్సీకి ఎంపి వేమిరెడ్డి గుడ్‌బై

**నెల్లూరు రూరల్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:** వ్యక్తిగత కారణాల వల్ల శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్ష పదవికి, పార్టీ సభ్యత్వానికి రాజీనామ చేస్తున్నట్లు రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. ఇందుకు సంబంధించిన లేఖను తాడేపల్లిలోని ముఖ్యమంత్రి కార్యాలయానికి పంపారు. అదే విధంగా పత్రికా ప్రకటన ద్వారా రాజ్యసభ సభ్యత్వానికి సైతం రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. వైఎస్సార్ సీపీలో తనకు సహకారం అందించిన ప్రతి ఒక్కరికి ధన్యావాదాలు తెలిపారు. రాజీనామాను తక్షణమే ఆమోదించాలని ఆయన కోరారు. ఆధ్యాత్మిక, సేవ కార్యక్రమాలతో నెల్లూరు జిల్లాలోనే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా తనకంటూ ప్రత్యేకతను సంపాదించుకున్న వేమిరెడ్డి వైసీపీని వీడటం పట్ల పార్టీ శ్రేణులను తీవ్ర నిరాశ పరిచింది. గత సార్వత్రిక ఎన్నికల్లో నెల్లూరు జిల్లాలో 10కి 10 స్థానాలను క్లీన్ స్వీప్ చేసి వైసీపీ అడ్డా నెల్లూరు జిల్లాగా పేరు పొందడంలో వేమిరెడ్డి కీలకంగా వ్యవహరించారు.

స్వతహాగా సౌమ్యుడిగా పేరున్న వేమిరెడ్డి ఎన్నికల వేళ తన మార్కు రాజకీయానికి పదునుపెట్టి నమ్ముకున్న పార్టీని గట్టెక్కించడంలో చక్కగా పనిచేస్తారు. వైఎస్సార్ మరణానంతరం జగన్‌మోహన్‌రెడ్డికి అండగా వైసీపీ అభివృద్ధికి శక్తివంచన లేకుండా పని చేశారు. వేమిరెడ్డి తాజా నిర్ణయంతో వైసీపీ కేడర్ ఆందోళనలోపడగా జిల్లా టీడీపీ శ్రేణుల్లో నూతన ఉత్తేజం నింపింది. ఈ క్రమంలో పెద్ద ఎత్తున ఆయన అభిమానులు, టీడీపీ కార్యకర్తలు నివా సానికి చేరుకుని వేమిరెడ్డికి మద్దతుగా నిలిచారు.

# రైతులపై బాష్పవాయు ప్రయోగం

>> క్రమంలో పార్లమెంట్ ముందు ఆందోళనకు రైతులు సిద్ధమయ్యారు. ఢిల్లీ వీధుల్లోకి ప్రవేశించేందుకు తీవ్రంగా ప్రయత్నించారు. రైతులను పోలీసులు అడ్డుకోవడంతో తీవ్ర ప్రతిఘటన ఎదురైంది. దీంతో రైతులపై పోలీసులు మరోసారి భాష్పవాయు గోళాలను ప్రయోగించారు. దీంతో పలువరు రైతులు అస్వస్థతకు గురయ్యారు. రైతులు మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించాలనే డిమాండ్‌తో ఆందోళన చేస్తున్న సంగతి తెలిసిందే. రైతుల సమస్యల పరిష్కారం కోసం కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ఐదేళ్ల కాంట్రాక్టును రైతులు తిరస్కరించారు. దీంతో ఉద్యమం తీవ్రమైంది. ఢిల్లీ సరిహద్దుల్లో తిష్టవేసిన రైతులతోపాటు స్థానిక రైతులు వేలాదిగా తరలిరావడంతో పరిస్థితి చేయిదాటుతోంది. ఈ నేపథ్యంలో రైతులను ఢిల్లీ సరిహద్దుల్లో పోలీసులు అడ్డుకున్నారు. ఇప్పటికే ముళ్ల కంచెలు, బారికేడ్ల సాయంతో ముందుకు రాకుండా అడ్డుకుంటున్నారు. ట్రాక్టర్ల సాయంతో రైతులు బారికేడ్లను తొలగించే ప్రయత్నం చేస్తుండగా టియర్‌గ్యాస్ ప్రయోగించారు. తాము శాంతియుతంగా నిరసన చేపడుతుంటే పోలీసులు రెచ్చగొడుతున్నారని రైతు సంఘాల నేతలు ఆరోపించారు. ఆదివారం జరిగిన చర్చల్లో ఐదేళ్ల కాంట్రాక్టుతో పప్పు ధాన్యాలు, పత్తి సహా పలు పంటలను కొనుగోలు చేస్తామని, ఈ బాధ్యతను సహకార సంఘాలకు అప్పగిస్తామని కేంద్ర ప్రతిపాధనను రైతు సంఘాల నేతలు తిరస్కరించారు. సోమవారం రాత్రి వరకు కేంద్ర ప్రతిపాదనపై చర్చించిన నేతలు కేంద్ర ప్రతిపాదనలు అసంబద్ధంగా ఉన్నాయని, దీనికి అంగీకరించబోమని తెలిపారు. అన్ని పంటలనూ కనీస మద్ధతు ధరకు కొనాలని, కనీస మద్ధతు ధరకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు. తమ డిమాండ్లు సాధించుకునే వరకు ఢిల్లీ సరిహద్దులనుంచి తిరిగి వెళ్లేదిలేదని భీష్మించారు. సరిహద్దుల్లోనే ఉంటూ ఢిల్లీలోకి వెళ్లేందుకు ప్రయత్నిస్తున్నారు. పార్లమెంట్ ఎదుట నిరసనలకు ఉద్యుక్తులయ్యారు. ఈ క్రమంలో బుధవారం కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి అర్జున్ ముండాతో ఐదో దఫా చర్చలకు రావాలంటూ రైతు సంఘాల నేతలకు పిలుపునిచ్చారు.

**సరిహద్దుల్లో రైతులు ఎవరూ చనిపోలేదు:హర్యానా**

చండీఘడ్: ఢిల్లీ సరిహద్దుల్లో చోటు చేసుకున్న ఉద్రిక్తల్లో ఇద్దరు రైతులు ప్రాణాలు కోల్పోయినట్లుగా వచ్చిన వార్తలపై హర్యానా పోలీసులు తాజాగా స్పందించారు. ఈ రోజు సరిహద్దుల్లో జరిగిన ఉద్రిక్తల్లో రైతులు ఎవరు చనిపోలేదని వెల్లడించారు. ఇప్పటి వరకు సరిహద్దుల్లో రైతులు ఎవరు చనిపోలేదని కేవలం పుకారు మాత్రమే. డేటా సింగ్ ఖనోరీ సరిహద్దులో ఇద్దరు పోలీసులు, ఒక నిరసనకారుడు గాయపడినట్లు సమాచారం ఉంది అని హర్యానా పోలీసులు స్పష్టం చేశారు.

**కెసిఆర్ కట్టిన ప్రాజెక్టుతో నీరు ఇవ్వొద్దనే భేషజంతోనే**

# రేవంత్ మళ్లీ కొత్త ఎత్తిపోతలకు శ్రీకారం: మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, ఫిబ్రవరి 21:** కృష్ణా తుంగభద్ర నదులే పాలమూరు జిల్లాకు జీవనాధారం అని మాజీ మంత్రి, బిఆర్ఎస్ నేత నిరంజన్‌రెడ్డి స్పష్టం చేవారు. 360 రోజులు నీటిని ఉపయోగించేలా కెసిఆర్ పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు తల పెట్టారని, కొడంగల్, నారాయణపేటకు నీరు ఇవ్వడానికి పాలమూరు నుంచి రెండు కెనాల్స్ ప్రతిపాదించారని తెలిపారు. బుధవారం తెలంగాణ భవన్‌లో నిరంజన్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. ప్రస్తుతం పాలమూరు- రంగారెడ్డి లో కేవలం 7 నుంచి 10శాతం పనులు మాత్రమే పెండింగ్‌లో ఉన్నాయని, ఆ పనులు పూర్తి చేస్తే గ్రావిటీ ద్వారా అందించవచ్చని పేర్కొన్నారు. కానీ ఆ రెండు కెనాల్స్ పనులను కాంగ్రెస్ ప్రభుత్వం రద్దు చేసిందని, కొత్తగా రూ.2900 కోట్లతో ఆ రెండు నియోజకవర్గాల కోసం కొత్త ప్రాజెక్టును ప్లాన్ చేసిందని, కెసిఆర్ కట్టిన ప్రాజెక్టుతో నీరు ఇవ్వొద్దనే భేషజంతోనే సిఎం రేవంత్ మళ్లీ కొత్త ఎత్తిపోతలకు శ్రీకారం చుట్టారని ఆరోపించారు. జూరాలపై కొత్త ఎత్తిపోతల ప్రాజెక్టు నిర్మాణం వల్ల ప్రజలపై భారం పడుతుందని పేర్కొన్నారు. భేషజాలకు వెళ్లకుండా కెనాల్స్ పూర్తి చేస్తే తక్కువ ఖర్చుతో నీరు ఇవ్వొచ్చాన్నారు. శ్రీశైలంకు వచ్చే నీటిని ఆపేసేలా కర్ణాటక ప్రభుత్వం తుంగభద్ర నదిపై బ్యారేజ్ నిర్మాణం తలపెడుతోందని ముందు దాన్ని అడ్డుకోవడంపై ప్రభుత్వం దృష్టి పెట్టాలని డిమాండ్ చేశారు.

# రాజ్యసభ ఎంపీ కావడం బహుమతి కాదు..బాధ్యత పెరిగింది

## ఎంపీగా ధృవీకరణ పత్రం అందుకున్న రేణుకాచౌదరి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, ఫిబ్రవరి21:** తెలంగాణ నుంచి రాజ్యసభ ఎంపీగా కాంగ్రెస్ సీనియర్ నేత రేణుకా చౌదరి ఎన్నికైన విషయం తెలిసిందే. ఈ క్రమంలో బుధవారం అసెంబ్లీలో రిటర్నింగ్ అధికారులు డాక్టర్ వేదాంతం నరసింహాచార్యులు, ఉపేందర్‌రెడ్డి, సుధాకర్‌ల నుంచి రాజ్యసభ ఎంపీగా ఎన్నికల ధృవీకరణ పత్రం తీసుకున్నారు. అనంతరం ఆమె గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతూ రాజ్యసభకు తనను పంపినందుకు సోనియా గాంధీ, ఖర్గే, రాహుల్ గాంధీకి థాంక్స్ చెప్పారు. రాజ్యసభ ఎంపీ అవ్వడం బహుమతి కాదని, బాధ్యత పెరిగిందని చెప్పారు. ఈ క్రమంలో బిజెపిపై విరుచుకుపడ్డారు. ఎన్నికలు అనగానే నాయకుల ఇళ్లకు ఈడీ అధికారులు చేరుకుం




టున్నారని ఆరోపించారు. పదేళ్లు ఇదే చూశాం. ఇకపై సాగనివ్వమని అన్నారు. దేశంలో యువతకు ఉద్యోగాలు ఇవ్వకుండా మోసం చేశారని మోడీపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

# పలు ఉద్యోగ పరీక్షల ఫలితాలు విడుదల

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఫిబ్రవరి21:** పలు ఉద్యోగ పరీక్షలకు సంబంధించిన ఫలితాలను తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ విడుదల చేసింది. వీటిలో మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవలప్ మెంట్, జూనియర్, సీనియర్ అకౌంటెంట్ పోస్టులకు సంబంధించిన ఫలితాలు ఉన్నాయి. మొత్తం 12,186 మంది అభ్యర్థుల ర్యాంకులను ప్రకటించగా, ధృవపత్రాల పరిశీలనకు ఎంపికైన వారి జాబితాను త్వరలో విడుదల చేయనున్నట్లు టిఎస్‌పిఎస్సీ తెలిపింది. ఈ ఉద్యోగాలకు గతేడాది ఆగస్టులో పరీక్షలు నిర్వహించిన విషయం తెలిసిందే.

# అద్దెకు టిటిడి కల్యాణమండపాలు!

## - ఐదేళ్లపాటు 18 మండపాలు కేటాయింపు

**తిరుమల,ఫిబ్రవరి 21ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలతిరుపతిదేవస్థానమ్ యాజమాన్యం గతంలో పలువురు ఒత్తిళ్ళు, అవసరాల మేరకు అనేక చోట్ల నిర్మించిన 300కుపైగా కల్యాణమండపాలను పూర్తిస్థాయిలో నడపలేని పరిస్థితిలో ఉంది. ఈ నేపథ్యంలో కొన్ని కల్యాణమండపాలను బారీస్థాయిలో ఆధునీకరించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురాగా, మరికొన్నిచోట్ల కల్యాణమండపాలను ఏకంగా అద్దెకు ఇచ్చేందుకు నిర్ణయించింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణా రాష్ట్రాలతోబాటు కర్నాటకరాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో ఉన్నటువంటి దాదాపు 18కల్యాణమండపాలను ఐదేళ్ళకు అద్దెకు ఇచ్చేందుకు కార్యాచరణ రూపొందించింది. ఇందుకోసం ఆసక్తి ఉన్న నిర్వాహకులు, అవసరమైన వాళ్ళు ముందుకు రావాలని పిలుపునిచ్చింది. ఒక్కో కల్యాణమండపాన్ని ఐదేళ్ళపాటు లైసెన్స్ ప్రాతిపదికన నిర్వహించేందుకు టిటిడి ప్రతిపాదనలు సిద్ధంచేసి ఆహ్వానిస్తోంది. ఆసక్తి ఉన్న హిందూ ఆలయాలు, మఠాలు, ట్రస్టులు, సంస్థలు, వ్యక్తులు దరఖాస్తుచేసుకోవచ్చని టిటిడి తెలిపింది. మరిన్ని వివరాలకు 'డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు. తిరుమల. ఓఆర్‌జి, డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు. తిరుపతిబాలాజీ. ఎపి. జిఒవి. ఇన్, లేక డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు. టెండర్. ఎపిఇప్రొక్యూర్‌మెంట్. జిఒవి. ఇన్ వెబ్‌సైట్లను సంప్రదించాలని టిటిడి తెలిపింది. ఇదిలా ఉండగా ఇప్పటికే చాలావరకు కొన్నిప్రాంతాల్లో కల్యాణమండపాలను టిటిడి అద్దెకు కేటాయించింది.

# 'కంగువ' డబ్బింగ్ స్టార్ట్ చేసిన సూర్య

నేషనల్ అవార్డు విన్నర్, స్టార్ హీరో సూర్య నటిస్తున్న తాజా చిత్రం కంగువ.. ఈసినిమాను భారీ నిర్మాణ విలువలతో ప్రముఖ నిర్మాణ సంస్థలు స్టూడియో గ్రీన్, యూవీ క్రియేషన్స్ నిర్మిస్తున్నాయి. పీరియాడిక్ యాక్షన్ ఫిల్మ్‌గా దర్శకుడు శివ రూపొందిస్తున్నారు.. దిశాపటానీ హీరోయిన్‌గా నటిస్తోంది.. కంగువలో బాబీడియోల్ కీరోల్ ప్లే చేస్తున్నారు. తాజాగా కంగువ సినిమాకు సంబంధించిన డబ్బింగ్ పనులు స్టార్ట్ చేశారు హీరో సూర్య. డబ్బింగ్ పనులు జరుగు



తున్న అద్నాన్ ఆర్ట్స్ స్టూడియోస్‌లో హీరో సూర్యతో డైరెక్టర్ శివ, ఇతర టెక్నీషియన్స్ ఫొటో షేర్ చేశారు. పాన్ వరల్‌నడ మూవీగా మొత్తం 10 భాషల్లో తెరకెక్కుతున్న కంగువలో వరల్డ్ క్లాస్ మేకింగ్, సూర్య పెర్ఫామెన్స్ హైలెట్ కానుది.. హీరో సూర్య కెరీర్‌లో హైబడ్జెట్ మూవీగా రూపొందుతున్న కంగువ ఇండియన్ సిల్వర్‌స్క్రీన్‌పై ఒక స్పెషల్ ఫిల్మ్ కాబోతోంది.. త్వరలోనే ఈసినిమా థియేట్రికల్ రిలీజ్ డేట్‌ను ప్రకటించనున్నారు. త్రీడీలోనూ కంగువ ప్రేక్షకుల ముందుకు రానుంది.

# 'హలో బేబీ' పోస్టర్ లాంచ్



ఎస్ కెఎల్‌ఎం పిక్చర్స్ నిర్మాణంలో హీరోయిన్ కావ్య కీర్తి ప్రధాన పాత్రలో హలో బేబీ చిత్రాన్ని నిర్మించారు.. నిర్మాత కాండ్రేగుల ఆదినారాయణ, ఈచిత్రం పోస్టర్‌ను దర్శకుల సంఘం అధ్యక్షుడు వీరశంకర్ విడుదల చేశారు. భారతదేశ చరిత్రలోనే తొలి హాకింగ్ విత్ సోలో క్యారెక్టర్‌తో నిర్మించబడ్డ చిత్రమిది.. అతి త్వరలో రిలీజ్ కాబోతున్న ఈచిత్రం పోస్టర్ చూడ్డానికి హాలీవుడ్ స్టైల్‌లో ఉందని కొత్త స్థానాన్ని ఎపుడూ కూడ పేక్షకులు ఆదరిస్తారని మంచి ఫ్యాషన్ ప్రొడ్యూసర్ అయిన ఆదినారాయణకు వీరశంకర్ శుభాకాంక్షలు తెలిపారు.. నిర్మాత ఆదినారాయణ మాట్లా డుతూ, ఇది చాలా డిఫరెంట్‌మూవీ అన్నారు. ఈమూవీ చేసేటపుడు కచ్చితంగా హిట్ అవుతుందని నమ్మకంతోచేశామన్నారు.. ఒక అమ్మాయి మొబైల్ హ్యాక్ చేస్తే, ఏం జరగబోతుంది, ఏం జరిగింది? అనే కథతో సినిమాను అద్భుతంగా తీశామని అన్నారు. అతి త్వరలో సినిమాను విడుదలచేస్తామని తెలిపారు.

# 'కింగ్-జాకీ-క్వీన్'

'దసరా' మూవీలో దీక్షిత్ శెట్టి తన నటనతో ఆకట్టుకున్నారు. నటుడు శివ ఓదెల, దీక్షిత్‌శెట్టి ,యుక్తి తరేజా కాంబోలో ఎస్ఎల్‌వి సినిమాస్ బ్యానర్‌పై ఓ సినిమా రాబోతోంది.. ఈ ప్రాజెక్టు ఈ ప్రతిష్టాత్మక బ్యానర్‌లో 8వ చిత్రంగా తెరకెక్కుతోంది.. కెకె ఈచిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. ఈచిత్రాన్ని సుధాకర్ చెరకూరి, 90ల నాటి ఒక ప్రత్యేకమైన కథాంశంతో పీరియా



డికల్ క్రైమ్ డ్రామాగా నిర్మిస్తున్నారు. మేకర్స్ ఇటీవల కాన్సెప్ట్ గ్లింప్స్‌తో ప్రాజెక్టును ప్రకటించిన సంగతి తెలిసిందే. తాజాగా పూజా కార్యక్రమాలు కూడ పూర్తిచేశారు. ఈకార్యక్రమంలో దసరా ఫేమ్ శ్రీకాంత్ ఓదెల ప్రారంభ సన్నివేశానికి క్లాప్ ఇచ్చారు. కాగా బుధవారం ఈచిత్రానికి సంబంధించిన టైటిల్‌ను ప్రకటించారు.. ఈచిత్రంలో కింగ్‌గా దీక్షిత్‌శెట్టి, జాకీగా శశి ఓదెల, క్వీన్‌గా యుక్తి తరేజా కన్పించబోతున్నారు.. అందుకే ఈచిత్రానికి కింగ్-జాకీ-క్వీన్ అనే టైటిల్‌ను ఫిక్స్ చేసినట్టు తెలిపారు. టైటిల్ పోస్టర్ ఆకట్టుకుంది. త్వరలో రెగ్యులర్ షూటింగ్ ప్రారంభంకానుందని మేకర్స్ తెలిపారు.

# '14 డేస్ లవ్' రిలీజ్ డేట్

సుప్రియ ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై హరిబాబు దాసరి నిర్మాతగా అఖిల్ అండ్ నిఖిల్ సమర్పణలో నాగరాజు బోడెం దర్శకత్వంలో నిరినమంచిన యూత్‌ఫుల్ అండ్ కుటుంబ కథా



చిత్రం 14డేస్ లవ్.. అత్యధిక థియేటర్లలో విడుదల అవుతున్న ఈచిత్రంలో మనోజ్ పుట్టూర్, చాందిని భాగవని హీరోహీరోయిన్లుగా నటించారు. రాజా రవీంద్ర, సనా సుమార్ కీలక పాత్రలు పోషించగా, అంజలి ఐడ్రీమ్ రాజా శ్రీధర్ తదితరులు నటించారు.. కడుటుంబ విలువలను కాపాడే యత్నంలో ఆ ఇంటి వారసులు ఎదుర్కొన్న సమస్యలు ఏంటి వారి మధ్య చిగురించిన ప్రేమకు ఎలాంటి ముగింపు దొరికింది అన్న కోణంలో దర్శకుడు నాగరాజు బోడెం అత్యంత ఆసక్తికరంగా ఈచిత్రాన్ని తెరకెక్కించారు. సంప్రదాయ విలువలున్న ఈచిత్రం అన్ని కార్యక్రమాలు పూర్తిచేసుకుని ఫిబ్రవరి 23న విడుదల అవుతుంది.

vaartha.com

# 'దాదా సాహెబ్ ఫాల్కే ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్-2024' అవార్డుల ప్రదానం

ప్రతిష్టాత్మక 'దాదా సాహెబ్ ఫాల్కే ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్-2024' అవార్డుల వేడుక వైభవంగా జరిగింది.. తాజాగా ముంబాయిలో జరిగిన ఈ వేడుకలో చలనచిత్ర రంగానికి చెందిన ప్రముఖులు సందడి చేశారు.. కాగా, 2023లో విడుదలై బాక్సాఫీసు వద్ద ఘన విజయం సాధించిన 'యానిమల్'




చిత్రానికి దర్శకత్వం వహించిన సందీప్ వంగా ఉత్తమ దర్శకుడిగా ఎంపికయ్యారు. కాగా అట్లీ దర్శకుడిగా రూపొందిన 'జవాన్' మూవీ రికార్డు స్థాయిలో వసూళ్లు రాబట్టిన సంగతి తెలిసిందే. ఇందులో హీరోగా నటించిన షారూక్‌ఖాన్ ఉత్తమ నటుడుగా, స్టార్ బ్యూటీ నయనతార ఉత్తమ నటిగా ఎంపికయ్యారు..

**విజేతల వివరాలు ఇలా ఉన్నాయి:**

ఉత్తమ నటుడు (విలన్ పాత్ర)-బాబీ దేవోల్ (యానిమల్)
క్రిటిక్స్ ఉత్తమ నటుడు: విక్కీ కౌశల్ (సామ్ బహదూర్)
ఉత్తమ గీత రచయిత: జావేద్ అక్తర్ (నిక్లే ది కభి హమ్ ఘర్‌సే దున్కీ)
ఉత్తమ సంగీత దర్శకుడు: అనిరుధ్ రవిచందర్
ఉత్తమ ప్లేబ్యాక్ సింగర్ (పురుషుడు): వరుణ్‌జైన్
ఉత్తమ ప్లేబ్యాక్ సింగర్ (మహిళ): శిల్పారావు
ఉత్తమ ఔట్ స్టాండింగ్ కంట్రిబ్యూషన్ ఇన్ మ్యూజిక్ ఇండస్ట్రీ: యేసుదాసు







ఉత్తమ ఔట్ స్టాండింగ్ కంట్రిబ్యూషన్ ఇన్ ఫిల్మ్ ఇండస్ట్రీ: మౌషమీ చటర్జీ ఎంపికయ్యారు.

**టివి విభాగంలో :**

టెలివిజన్ సిరీస్ ఆఫ్‌ది ఇయర్ -ఘుమ్ హై కిసీకే ప్యార్ మెయిన్
ఉత్తమ నటుడు: నెయిల్ భట్ (ఘుమ్ హై కిసీకే ప్యార్ మెయిన్)
ఉత్తమ నటి: రూపాలీ గంగూలీ (అనుపమ)

**వెబ్‌సిరీస్‌లో:**

క్రిటిక్స్ ఉత్తమ నటి: కరిష్మా తన్నా (స్కూప్) ఎంపికయ్యారు.

# వరుణ్‌తేజ్ అతిథిగా 'మస్తు షేడ్స్ ఉన్నాయ్‌రా' ప్రీరిలీజ్

మంచి కెమెరామెన్‌గా పాపులారిటీ సంపాదించుకుని, తనకంటూ ఓ మార్క్‌ను క్రియేట్ చేసుకున్న నటుడు అభినవ్ గోమఠం.. తాజాగా మస్తు షేడ్స్ ఉన్నాయ్‌రా.. టైటిల్‌తో ఆయన హీరోగా ఓ చిత్రం రాబోతోంది.. వైశాలి రాజ్ హీరోయిన్.. కాసుల క్రియేటివ్ వర్క్స్ పతాకంపై తిరుపతిరావు ఇండ్ల దర్శకత్వంలో భవాని కాసుల. ఆరెమ్ రెడ్డి, ప్రశాంత్.వి ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఫిబ్రవరి 23న ఈచిత్రం విడుదల కానుంది. ఈనేపథ్యంలో ప్రీరిలీజ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ప్రముఖ హీరో వరుణ్‌తేజ్ హాజరయ్యారు. అనంతరం




బిగ్ టికెట్‌ను ఆయనవిడుదల చేశారు. వరుణ్‌తేజ్ మాట్లాడుతూ, అభినవ్ తొలిసారిగా లీడ్‌రోల్ చేస్తున్నారని అన్నారు. విభిన్న పాత్రల ద్వారా ప్రేక్షకుల మనసు గెలుచుకున్నారని అన్నారు. ఈచిత్రంతో అభినవ్‌కు మంచి సక్సెస్‌రావాలని కోరుకుంటున్నానని తెలిపారు. కంటెంట్‌న నమ్మి చేసిన సినిమాగా అన్పిస్తోందన్నారు. టీం అంతా కాన్ఫిడెంట్‌గా ఉందన్నారు. అభినవ్ మాట్లాడుతూ, వరుణ్‌తేజ్ అంటేఎంతో ఇష్టమన్నారు. టీం అంతా కష్టపడ్డామన్నారు.. ఈసినిమా నా కెరీర్‌లోఎంతో స్పెషల్ అన్నారు. అందరి ఆదరణతో ఈచిత్రం విజయంసాధిస్తుందనే నమ్మకం ఉందన్నారు. దర్శకుడు తిరుపతిరావు, నిర్మాతల్లో ఒకరైన భవాని కాసుల, నిరానమతలు ఆరేమ్‌రెడ్డి, ప్రశాంత్,తోపాటు ఆలీరైజా, రాధామోహన్, కార్తికేయ, మెహిన్, సంజీవ్, లావణ్య, సిద్ధార్థ్ స్వయంభూ తదితరులు పాల్గొన్నారు.

# ఛాలెంజ్‌గా తీసుకుని చేశా: దీపక్ సరోజ్

టాలీవుడ్‌లోని దాదాపు అందరు స్టార్‌హీరోలతో పనిచేసిన పాపులర్ చైల్డ్ ఆర్టిస్టు, యంగ్ హీరో దీపక్ సరోజ్.. ఇపుడు సిద్ధార్థ్‌రాయ్ మూవీతో హీరోగా ఎంట్రీ ఇస్తున్నారు.. యశస్వీ ఈచిత్రానికి దర్శకుడు.. శ్రీరాధా దామోదర్ స్టూడియోస్, విహాన్ అండ్ విహిన్ క్రియేషన్స్ పతాకాలపై ప్రొడక్షన్ నెంబర్1గా జయ అడపాక, ప్రదీప్ పూడి, సుధాకర్ బోయిన సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈనెల 23న ఈచిత్రం రాబోతోంది. ఈసందర్భంగా హీరో దీపక్ సరోజ్ మీడియాతో మాట్లాడారు. ఆయన మాటల్లోనే.. బాలనటుడిగా చాలా సినిమాలు చేశాను.. 2016వరకూ యాక్టివ్‌గా చేస్తూనే ఉన్నాను. ఎంబిఏ చేసిన తర్వాత ఫ్యామిలీ బిజినెస్‌లోకి వచ్చాను. ఈసమయంలో దర్శకుడు యశస్వీగారు సంప్రదించారు. కథ విన్నాక షాకయ్యాను. అసలు అలాంటి పాత్ర చేయగలనా? అనుకున్నా... యశస్వీ గారు నన్ను బలంగా నమ్మారు.. అలా సిద్ధార్థ్ రాయ్ మొదలైంది.. ఇందులో పాత్ర చాలా లాజికల్‌గా ఉంటుంది.. మొదట్లో ఎంత కంట్రోల్‌గా ఉంటాడో తర్వాత అత అన్‌కంట్రోల్ అయిపోతాడు.. అలా జ్ఞానోదయం వచ్చినట్టే వచ్చి మళ్లీ పోయింది (నవ్వుతూ)... ఇది ప్లెయిన్ క్యారెక్టర్ కాదు.. దీనికోసం చాలా ప్రిపేర్ అయ్యాను. అనుకున్నట్టు వస్తుందా? రాదా? అనే విషయంలో ఒత్తిడి కూడ ఉండేది. దర్శకుడు చాలా అద్భుతంగా స్క్రీన్‌ప్లే చేశారు. సినిమా విడుదలైన తర్వాత దీని గురించి ఆయన ఇంకా వివరంగా చెబుతారు.. సామాజిక బాధ్యతతోనే ఈ క్యారెక్టర్‌ను డీల్ చేశాం... తను అలా మారటానికి , ప్రవర్తించటానికి మూలం ఎక్కడ మొదలైంది.. అది ఎలా రూపాంతరం చెందిందనేది చూపించబతున్నాం.. ఇది రెగ్యులర్ స్టోరీ, హోమ్లీ క్యారెక్టర్ కాదు.. దర్శకుడు చాలా కష్టపడ్డారు.. ఆయన చాలా కాన్ఫిడెంట్, గొప్ప కన్విక్షన్‌తో సినిమాను తీశారు.. మంచి వ్యక్తిత్వం ఉన్న మనిషి . మా జర్నీ వండర్‌ఫుల్‌గా ఉంది.. రెండు కొత్త సినిమాలు చేయబోతున్నా, మార్చి,. జూన్‌లో మొదలవు తాయి.. ఇవి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్లు.



## వేదిక పుట్టినరోజు సందర్భంగా

# 'ఫియర్' పోస్టర్

కాంచన 3, రూలర్ సినిమా లతో తెలుగు ప్రేక్షకులకు దగ్గరైన టాలెంటెడ్ హీరోయిన్ వేదిక. ఆమె లీడ్‌రోల్‌లో నటి స్తున్న సస్పెన్స్ థ్రిల్లర్ మూవీ ఫియర్. ఈసినిమాను దత్తాత్రేయ మీడియా బ్యానర్ పై ప్రొడ్యూసర్ ఏఆర్ అభి నిర్మిస్తున్నారు.. సుజాతరెడ్డి, సామ సురేందర్ రెడ్డి కోప్రొడ్యూసర్లుగా వ్యవహరిస్తున్నారు. దర్శకురాలు హరిత గోగినేని ఫియర్ మూవీని రూపొందిస్తున్నారు. అరవింద్ కృష్ణ ఓ స్పెషల్ రోల్‌లో నటిస్తున్నారు. తాజాగా బుధవారం హీరోయిన్ వేదిక బర్త్‌డే సందర్భం గా ఆమెకు శుభాకాంక్షలు చెబుతూ, ఫియర్ టీం ఓ స్పెషల్ పోస్టర్‌ను రిలీజ్ చేసింది.. ఇందులో వేదిక బ్యూటిఫుల్ మేకోవర్‌లో ఆకట్టుకుంది. ఈచిత్రంలో ఆమె క్యారెక్టర్ కొత్తగా ఉంటుందని తెలుస్తోంది.. ఆమె కెరీర్‌లో ఇదొక స్పెషల్ మూవీ అవుతుందని యూనిట్ పేర్కొంది.. షూటింగ్ పూర్తిచేసుకుంది.. త్వరలోనే ఈసినిమా రిలీజ్ డేట్‌ను ప్రకటించనున్నారు.



# 'రోటీ కపడా రొమాన్స్' రిలీజ్ డేట్

ప్రముఖ నిర్మాత, లక్కీమీడియా అధినేత బెక్కెం వేణుగోపాల్, సృజన్ కుమార్ బొజ్జంతో కలిసినిర్మించిన చిత్రం రోటీ కపడా రొమాన్స్. హర్ష నర్రా, సందీప్ సరోజ్, తరుణ్, సుప్రజ్ రంగా,సోనూ ఠాకూర్,నువ్వేక్ష, మేఘలేఖ ఖుష్బూచౌదరి హీరోహీరోయిన్లుగా నటిస్తున్నారు.. విక్రమ్ రెడ్డి దర్శకుడు. ఇటీవల టీజర్‌కు మంచి స్పందన వచ్చింది. లిరికల్ వీడియోకు మంచి స్పందన వచ్చింది.. తజాగా ఈచిత్రం విడుదల తేదీని మేకర్స్ ప్రకటించారు.. మార్చి 22న ఈచిత్రం



ప్రపంచ వ్యాప్తంగా విడుదల అవుతుందని తెలిపారు. దర్శకుడు మాట్లాడుతూ, నలుగురు స్నేహితుల కథ అన్నారు. వారి స్నేహం, ప్రేమ,వారి లైఫ్ జర్నీ ఈచిత్రంలో చూపిస్తున్నామని తెలిపారు. నిర్మాత ఎక్కడా రాజీపడకుండా ఈచిత్రాన్ని నిర్మించినట్టు తెలిపారు. తప్పకుండా ఈచిత్రం యూత్‌కు మంచి ఫీస్ట్‌లా ఉంటుందన్నారు.

# సులభంగా పాఠాలు అర్థమయ్యేలా..



గంటల తరబడి టివి తెరలకి అతుక్కుపోయే చిన్నారులు.. కాసేపు పుస్తకాలు తెరిచి చదవమంటే మాత్రం చిన్నబుచ్చుకుంటారు. ఇలాంటివారి దృష్టిని ఆకర్షించి, మనసుని పాఠ్యాంశాలపైకి మళ్లించేలా చేయాలనుకున్నారు ప్రేరణ ఝున్‌ఝున్‌వాలా. యంగ్ బాహుబలి, బిగ్‌బీస్ జూనియర్, తెనాలి రామ, ఘటోత్కచ్, చక్ర.. వంటి ఎన్నో కార్టూన్ పాత్రలను సృష్టించి వారితో పాఠాలను వల్లె వేయిస్తున్నారు. ఫలతమే 'క్రియేటివ్ గెలీలియో' దీన్ని ప్రారంభించిన ఏడాదిలోనే వందల కోట్ల రూపాయల విలువైన సంస్థగా తీరినచదిద్దారు.

'విజయం సాధించాలంటే.. చేసే పనిని ప్రేమించాలి. మారుతోన్న కాలానికి అనుగుణంగా అడుగులు వేయాలి అంటారు ప్రేరణ. ఎడ్యుకేషన్ రంగంలోకి అడుగు పెట్టాలననది తన చిన్నప్పటి కల అని చెబుతారామె. స్వస్థలం కోల్‌కతా. తండ్రి అక్కడ ఓ జనపనార పరిశ్రమను నిర్వహించేవారు. బాల్యంలో తాను చదువుకున్న పాఠాలను అక్కడ పనిచేసే కార్మికుల పిల్లలకు బోధించేవారామె. ఆ సమయంలోనే భవిష్యత్తులో తానొక స్కూలు నిర్వహించాలని నిర్ణయించుకున్నారు. న్యూయార్క్ యూనివర్సిటీలో గ్రాడ్యుయేషన్ పూర్తిత చేశారు ప్రేరణ. 2012లో పెళ్లి చేసుకున్నాక సింగపూర్‌లో స్థిరపడ్డారా దంపతులు. ఎలాంటి వ్యాపార నేపథ్యం లేదు. బిజినెస్ డిగ్రీలు అంతకన్నా లేవు. అయినా సరే, చిన్ననాటి లక్ష్యాన్ని నెరవేర్చుకోవడానికి భర్త సాయంతో ముందడుగు వేశారామె. అలా 2015లో సింగపూర్ కేంద్రంగా 'లిటిల్ పాడింగ్టన్' పేరుతో ఓ ప్రీస్కూల్‌ని ప్రారంభించారు ప్రేరణ. అది మొదలు ఐదేళ్లలో వాటిని ఏడుకి చేర్చారు. ఆపై 2022లో ఆ దేశానికే చెందిన ప్రైవేట్ ఈక్విటీ సంస్థ ఆఫిర్మా క్యాపిటల్‌కు 180 కోట్ల రూపాయలకు విక్రయించారు. అంతకు రెండేళ్ల ముందే అంటే కొవిడ్ సమయంలో పాఠశాల విద్య తీరుతెన్నులు మారడం గమనించిన ప్రేరణ గేమిఫైడ్ ఎడ్యుకేషన్‌పై దృష్టి సారించారు.

**ఏడాదిలో రూ.330 కోట్లు...** క్రియేటివ్ గెలీలియో పేరుతో 2022లో గేమింగ్ స్టార్టప్‌ని ప్రారంభించారు. ఇది 3-8 సంవత్సరాల పిల్లలకు విద్యను అందించడానికి ఉద్దేశించిన స్టార్టప్. కంపెనీనఉత్పత్తులలో ఎడ్యుకేషన్ వీడియోలు, ఆడియోబుక్‌లు, ఇంటరాక్టివ్ గేమ్‌లు, ఫోనిక్స్ ప్రోగ్రామ్‌లు వంటివెన్నో ఉన్నాయి. దీనికింద లిటిల్ సింగమ్ యాప్‌నీ తీసుకొచ్చారు. ఈ అప్లికేషన్‌ను భారత ఉపఖండంలో కోటిమందికిపైగా డౌన్‌లోడ్ చేసుకున్నారు. నేను ఈ రంగంలోకి అడుగుపెట్టే నాటికే దేశంలో ఈ తరహా స్టార్టప్‌లెన్నో ఉన్నాయి. అయితే, వాటిల్లో కొన్ని మాత్రమే ప్రీ స్కూల్ పిల్లలను ఆకర్షించేవి. ప్రారంభంలో బైజూస్, డిస్నీలతో కలిసి పనిచేశా. పెద్దగా మార్కెటింగ్ చేయకపోయినా మొదటి ఆరునెలల్లోనే లిటిల్ సింగమ్ యాప్ లక్షల్లో డౌన్‌లోడ్ అవ్వడం చూసి మొదట ఆశ్చర్యపోయా, రోజురోజుకీ ఆ సంఖ్య పెరుగుతూ వస్తోంది. నెలవారీ యాక్టివ్ యూజర్లు ఏడులక్షల మందికిపైగా ఉన్నారు. పిల్లలకిష్టమైన చక్ర యంగ్ బాహుబలి, శక్తిమాన్, బిగ్‌బీస్ జూనియర్, తెనాలి రామ, కాలియ ది నరకో, బాల్ గణేష్, ఘటోత్కచ్ ప్రాతలతో పాఠాలు చెప్పిస్తాం. దీని ద్వారా పిల్లలు సులువుగానూ, ఆసక్తిగానూ పాఠ్యాంశాలను నేర్చు కోగలుగుతారు. నాణ్యమైన విద్యను బంటపట్టించుకోగలరు అంటారామె. తర్వాతి కాలంలో టూన్‌డెమీ పేరుతో మరో అప్లికేషన్‌నూ మార్కెట్లోకి తెచ్చారు. ఫండింగ్ రౌండ్‌లో సుమారు రూ.60 కోట్లు సమీకరించుకోవడంతోపాటు గతేడాది ఈ స్టార్టప్ విలువను 40 మిలియన్ డాలర్ల



# కురుల పోషణకు కొబ్బరి పాలు !



కురుల పోషణ అనగానే మనకు గుర్తొచ్చేది కొబ్బరి నూనే కదా? ఈసారి కొబ్బరి పాలని ప్రయత్నిం చండి. మృదువైన, మెరిసే కురులు సొంతమవడమే కాదు, మరెన్నో ప్రయోజనాలున్నాయి.

✦ కొబ్బరి ముక్కలకు కొన్ని నీళ్లు చేర్చి, మిక్సీ పట్టండి. ఓ కాటన్ వస్త్రంలో మిశ్రమాన్నంతా వేసి, పాలను వడకట్టాలి. వాటిని నేరుగా తలకు పట్టించి, అరగంటపాటు ఉంచితే సరి. ఆపై గాఢత తక్కువున్న షాంపూతో కడిగేస్తే చాలు.

✦ కొబ్బరిలోని లారిక్ యాసిడ్ కురులకు కావాల్సిన తేమను అందిస్తుంది. విటమిన్ ఇ ఎండ కారణంగా ఏర్పడే డ్యామేజ్‌ని తగ్గిస్తుంది. వీటిల్లోని ప్రొటీన్ కేశాలను బలంగానూ చేస్తుంది.

✦. వారానికి రెండుసార్లు పట్టిస్తేచాలు. కొబ్బరి పాలలోని యాంటీ ఆక్సిడెంట్లు చుండ్రుని తగ్గించడంతోపాటు నిర్జీవంగా మారిన కురులను మెరిపిస్తాయి. మాడుపై వచ్చే యాక్నే, దురదలకూ ఇది మంచి మందు.

✦ సమయం లేదనిపిస్తే షాంపూ చేశాక, చిక్కని కొబ్బరి పాలల్లో కొన్ని నీళ్లు కలిపి తలమీద పోసుకోవాలి. పది నిమిషాలయ్యాక గోరువెచ్చని నీటితో కడగాలి. సహజ కండిషనర్‌లా పనిచేస్తుంది. నేరుగానే కాదు, ఇతర ప్యాక్‌లతోనూ దీన్ని జోడించుకోవచ్చు. ప్రయత్నించండి మరి!

# ఆకట్టుకునే వెంకన్న నగలు







బంగారు నగలనగానే పసిడి కాంతుల్లో మెరిసేవే గుర్తొస్తాయి. కానీ కొంతకాలంగా యాంటిక్ ఫినిషింగ్ అంటూ కాస్త రంగుని తగ్గించి చేసినవీ ఇష్టంగానే వేసుకుంటున్నాం. వీటితోపాటు పోల్కీ, కుందన్స్, అన్‌కట్ డైమండ్స్ పొదిగి ఇంకాస్త నల్లగా చేసిన విక్టోరియన్ జ్యువెలరీ కూడా ఈ మధ్య బాగానే ట్రెండయింది. కొత్తగా ఇప్పుడు ఆ నగల్లోకి మన దేవుళ్లనీ చేర్చి దేశీ టచ్ ఇచ్చేస్తున్నారు. అలా వాటిల్లో అందంగా ఒదిగిపోయిన తిరుమలేశుడి నగలు మనవాళ్లకు బాగా నచ్చేస్తున్నాయట. దాంతో ఆ విక్టోరియన్ పెండెంట్‌లను ఎమరాల్డ్స్, జేడ్, ఓపల్, అంబర్, అగేట్.. వంటి బీడ్స్‌తో జత చేసి దాచరికపు హంగునీ తీసుకొస్తున్నారు డిజైనర్లు.











# స్వీట్ కార్న్ పరోటా టిప్స్



❖ పరోటాలు గోధుమ, మైదా.. దేంతోనైనా చేయొచ్చు. మైదా వాడితే వేడి మీద మరింత రుచిగా ఉంటాయి. ఆరోగ్యంగా ఉండాలనుకుంటే మాత్రం గోధుమ మంచిది. పైగా ఇవి చల్లారాక మెత్తగా ఉంటాయి. మైదా పరోటాల్లా సాగవు.

❖ పరోటా విరగకుండా, పగుళ్లు లేకుండా చక్కగా రావాలంటే పిండి కలిపేటప్పుడు.. నీళ్లు ఎక్కువ, తక్కువ కాకుండా తగినన్ని పోసి మెత్తగా అయ్యేదాకా బాగా కలపాలి. తడి బట్టతో చుట్టి ముప్పావుగంట సేపు పిండిని నాననివ్వాలి. పిండి గట్టిగా ఉంటే పరోటా వత్తుతున్నప్పుడు లోపలి స్టఫ్ఫింగ్ బయటకు వచ్చేస్తుంది.

❖ కడాయిలో నూనె వేడయ్యాక.. జీలకర్ర, ఇంగువ ఉల్లిపాయ ముక్కలు వేసి వేయించాలి. అందులో స్వీట్ కార్న్, పచ్చిమిర్చి, అల్లం, వెల్లుల్లి, వాము, కొత్తిమీరలను మెత్తగా నూరిన ముద్ద వేసి.. కలియ తిప్పుతుండాలి. చెమ్మ ఇంకిపోయింది అనుకున్నాక దించేయాలి.

❖ గోధుమపిండిని ముద్దలుగా తీసుకుని పూరీ సైజు రొట్టెలుగా చేయాలి. స్వీట్‌కార్న్ మిశ్రమాన్ని నిమ్మకాయంత చొప్పున రొట్టె మధ్యలో ఉంచి.. రొట్టెను మడిచి.. విరగకుండా, స్టఫ్ఫింగ్ బయటకి రాకుండా రోల్ చేయాలి. ఇవి చాపాతీల కంటే మందంగా ఉంటాయి. ❖ పెనం వేడెక్కిన తర్వాత నూనె వేసి.. పరోటాలను రెండు వైపులా ఎర్రగా కాల్చుకోవాలి.

## చెలిచిట్కా

తలకే కాకుండా శరీరానికి కూడా నూనెను పట్టించి మర్ధన చేయడం వలనల శరీరానికి చక్కని వ్యాయామం లభించి దేహపుష్టి కలుగుతుంది.

# డాక్టర్ తపనతో రోగిగా మార్చకండి



**ఎన్.బి.సుధాకర్‌రెడ్డి**
**సైకాలజిస్టు**

ప్రశ్న : నిద్రలేమి తోరుగ్మతలు తప్పవు ! మా అమ్మాయిని ఎలాగైనా డాక్టర్ చేయాలన్న లక్ష్యంతో ఉన్నాము. ఆమె కూడా అదే పట్టుదలతో ఉంది. అయితే రాత్రుల్లో ఎక్కువ సమయం మేల్కొని చదవలేకపోతున్నది. రాత్రి పది గంటలకల్లా నిద్ర ముంచుకుని వస్తోంది. అన్నం తక్కువగా తిని, పదిగంటలకు ఒకసారి టీ ఇస్తే ఇంకొక గంట చదవగలుగుతున్నది. టీ కంటే కాఫీ ఇస్తే ఇంకొంత ఎక్కువ సమయం మేల్కోగలదని నా స్నేహితురాలు ఒకామె చెప్పారు. దీనితో 10 గంటలకు టీ, 11 గంటలకు కాఫీ ఇస్తున్నాను. ఇంత చేసినా 12 గంటలు దాటి చదవలేకపోతున్నది. గత నెల రోజుల నుంచి తరచు తలనొప్పి అంటోంది. ప్యారాసిటమాల్ మాత్రలు వాడవలసి వస్తోంది. ఈ మధ్య బరువు తగ్గింది. నెలవారీ చాల ఆలస్యం అవుతున్నది. వారం, వారం జరిగే పరీక్షల్లో క్రమంగా మార్కులు తగ్గుతున్నాయి. ఇంకా ఎక్కువ సమయం చదివిస్తే తప్ప ర్యాంకులు సాధించాలంటే ముందు చదివే అంశాలలో మౌళిక సూత్రాలపై పట్టు ఉండాలి. అప్పుడే చదివింది అర్థమై లాభం లేదని ఒక లెక్చరర్ చెప్పారు. నిద్ర మేల్కోవడానికి యాంటీ స్లీపింగ్ మాత్రలు వేసుకోమని చెప్పారు. ఇటీవల ఒక డాక్టరును సంప్రదిస్తే ఆమె ఎక్కువ ఒత్తిడికి గురవుతున్నారని చెప్పారు. నిద్రలేమి వల్ల తలనొప్పి వస్తున్నదని అన్నారు. నిద్రమేల్కోవడానికి మాత్రలు వేసుకోవడం మంచిదికాదన్నారు. కొంత మంది రోజుకు 18 గంటలు చదివి ర్యాంకులు సాధించారని పుస్తకాలలో చదివాను. మరి మా అమ్మాయిని అలా చదివించాలి అంటే ఏమి చేయాలో అర్థం కావడం లేదు మా అమ్మాయి ఇంటర్ రెండవ సంవత్సరం చదువుతున్నది. నీట్‌కు సంసిద్ధం అవుతున్నది. వయస్సు 17 సంవత్సరాలు ఎత్తు ఐదు అడుగుల మూడు అంగుళాలు. బరువు 43 కిలోలు ఉంది.ఆమె శారీరక మానసిక పరిస్థితులను బట్టి ఎలా చదివిస్తే నీట్‌లో ర్యాంకు సాధించిమెడిసిన్‌లో సీటు తెచ్చుకోవచ్చు అన్నది అర్థం అయ్యేలా వివరించండి. **- ఒక సోదరి, జయవాడ**



జవాబు : అమ్మా, మీరు ఏమి చదివారో ఎలా చదివారో తెలియడం లేదు. ఇప్పటి తల్లిదండ్రులు అందరూ ఒకప్పటి విద్యార్థులే కదా! ముందు మిమ్మల్ని మీరు ఆత్మ పరిశీలన చేసుకోండి. చదువులో రాణించాలంటే యే యే అంశాలు దోహదపడుతాయో కొంత అవగాహన కలుగుతుంది. రాత్రంతా మేల్కొని చదివితేనే ర్యాంకులు సాధించవచ్చన్న భావన పూర్తిగా తప్పు. అతి కొద్ది మందికి అలాంటి అలవాటు ఉంటే నిద్రపోతారు. అసలు రాత్రి పగలు నిద్రపోకుండా ఉండటం ఎవరికీ వీలుకాదు. మీరు అవగాహన లోపం లేదా అత్యాశ వల్ల మీ అమ్మాయిని రుగ్మతల పాలు చేస్తున్నారు అనిపిస్తుంది. నిద్రలేమి వల్ల మానసిక ఒత్తిడి కలుగుతుంది. ఇది దీర్ఘకాలం కొనసాగితే మానసిక శారీరక రుగ్మతలకు దారితీస్తుంది. రాత్రుల్లో టీ కాఫీలు తాగి మేల్కోవడం మంచిదికాదు. ఎప్పుడో ఒకప్పుడు తప్పనిసరి పరిస్థితులలో అలా చేయవచ్చు. నిద్రలేమి వల్ల ఏకాగ్రత, జ్ఞాపక శక్తి క్షీణిస్తుంది. ఆ రెండూ లేకుండా ఎంతసేపు చదివినా ప్రయోజనం ఉండదు. ఆరోగ్యం, విశ్రాంతి ఉన్నప్పుడు మెదడు చురుగ్గా పని చేస్తుంది. మెదడులో నిక్షిప్తమవుతుంది. కాబట్టి మీ అమ్మాయి సామర్థ్యాలను గుర్తించండి. లోపాలను సరిదిద్దండి. చదువులో మెళుకువలు నేర్పండి. మంచి పోషక విలువలు ఉన్న ఆహారం ఇవ్వండి. తగినంత నిద్ర పోనివ్వండి. ఇక యాంటీ స్లీపింగ్ మాత్రలు ఇచ్చి చదివించే ఆలోచన పూర్తిగా మానుకోండి. ఇటీవల లక్నోకి చెందిన పదోతరగతి విద్యార్థిని ఈ మాత్రలు అధిక మోతాదులో వేసుకోవడంతో మెదడులో రక్తం గడగట్టింది. దీంతో శస్త్ర చికిత్స చేయాల్సి వచ్చింది. కాబట్టి టీ, కాఫీ, మాత్రలు వేసుకుని నిద్రమేలుకుని చదవడం ఏ మాత్రం శ్రేయష్కరం కాదు. మీ అమ్మాయి తక్కువ బరువు ఉండటం వల్ల హార్మోన్ల సమస్య ఉత్పన్నం అయినట్టు భావించాలి. డాక్టరును చేయించాలన్న తపనతో రోగిష్టిని చేయకండి మంచి డాక్టరు, సైకాలజిస్టును సంప్రదించండి.

వ్యధ

# పాపాయి బొజ్జలో ఇబ్బందా ?

చంటిపిల్లల్లో తరచూ ఎదురయ్యే సమస్య మలబద్ధకం. పిల్లలు చురుగ్గా ఉంటే మనకే బాధా ఉండదు. కానీ ఇలాంటి సమస్యలు ఎదురవ్వగానే కంగారు పడి డాక్టర్ దగ్గరికి పరుగుపెడతాం. అలా చేయడం మంచిదే అయినా, ఈ చిట్కాలు పాటించి చూడండి. ఫలితం ఉంటుంది.



○ వర్కోట్లు చేయించాలి. ఇదేంటి అంత చిన్నపిల్లలకి వ్యాయామాలేంటి అనుకుంఉన్నారా? ఇది తేలిక పాటి వ్యాయామం. బుజ్జాయిని వెల్లకిలా పడుకోబెట్టి, కాళ్లను సైకిల్ తొక్కిన మాదిరిగా చేయాలి. అలా కాసేపు చేస్తే పేగుల్లో కదలిక జరిగి మలబద్ధకం తొలగిపోతుంది.

○. వేడినీటితో స్నానం చేయించాలి. దీని వల్ల వారి శరీరానికి చక్కని ఉపశమనం లభిస్తుంది. శరీర భాగాలన్నీ చురుగ్గా మారతాయి. బుజ్జాయి పొట్ట ఖాళీ అవుతుంది.

○. బుజ్జిపొట్టపై కొబ్బరినూనె రాసి చేత్తో సున్నితంగా వృత్తాకారంలో మసాజ్ చేయండి. దీనివల్ల పేగు కదలికలు మెరుగవుతాయి. సమయానికి పాలు పట్టాలి. అలాగే ఏడాది దాటిన చిన్నారులకి సమయానుగుణంగా కొద్దిగా మంచి నీటిని కూడా తాగించాలి. ఘనాహారం పెడుతుంటే. మెత్తగా ఉడికించిన బార్లీ, గోధుమ ఓట్స్ వంటి పీచు ఉండే ఆహారపదార్థాలను పెట్టాలి. ఇవి మలబద్ధకాన్ని తగ్గిస్తాయి.

# సాయి వారసత్వం !





ఆధ్యాత్మికం

భక్తులైతే చాలు. మిగిలిన వారుకూడా సాయి భక్తులవటానికి ఎక్కువ అవకాశాలున్నాయి.సాయిరాం తన స్వవిషయాలను ఇలా వివరించాడు.మా నాన్నగారు సాయి భక్తులు. ప్రతి గురువారం మా ఇంట్లో పూజలు, వేడుకలు చేయిస్తారు. నేను పుట్టగానే సంవత్సరంన్నరకు పెద్ద జబ్బు చేసింది. నేను చనిపోతానని అనుకున్నారు. మా నాన్న సాయికి మొక్కుకున్నారు. సాయిబాబా ఇంతవరకు మా కుటుంబాన్ని కాపాడుతున్నారు. ఈ కష్టాన్ని కూడా గట్టెక్కించు. పిల్లవానికి నీ పేరు పెట్టుకుంటాము అన్నారు. వారం రోజులలోపే నేను ఆరోగ్యవంతుడనయ్యాను. మా నాన్నగారు నాకు సాయి మహిమను గురించి తెలిపారు. 1955 వేసవి సెలవుల్లో ఒక మరుపురాని సంఘటన జరిగింది. అతను వేసవి సెలవుల్లో వాళ్ళ బాబాయిగారి ఇంటికి నూజివీడు వెళ్ళాడు. వారింట్లో సాయి బాబా పటం లేదు. సాయిరాం పటం కొని వాళ్ళ బాబాయి ఇంట్లో ప్రతి గురువారం పూజ చేయసాగాడు. అతను అక్కడున్నప్పుడే సెకండు ఫారం పాసై థర్డ్ ఫారంలోకి వచ్చాడు. అది సాయి మహిమే అని అతను చెప్పాడు. ఒక రోజున టెలిగ్రాం వస్తే తండ్రి దగ్గరకు వెళ్ళాడు. తండ్రికి సుస్తీగా ఉన్నది. ఆయన సాయి పూజ కూడా సరిగ్గా చేయలేకపోతున్నారు. అందుకని కుమారుని పిలిపించి పూజలు చేయిస్తున్నాడు. ఒకరోజు తండ్రి గారు సాయిరాంకు ఇలా చెప్పారు. ఒక రాత్రి నలుగురు యమకింకరులు వచ్చారు నన్ను తీసుకుపోవటానికి వారం సమయం కోరాను. ఎందుకంటే మా సాయిరాం ఇక్కడ లేడు. అతన్ని పిలిపిస్తాను. వాడు సాయి పూజ చేస్తుంటే అది చూసి నేను తృప్తిగా కన్నుమూస్తాను అని. యమకింకరులు అంగీకరించారు. సాయిరాం తండ్రి నా జీవితాన్ని చాలిస్తాను. నేను తీసుకున్న గడువు అయిపోయింది అని ఆ తెల్లవారే సాయిలో ఐక్యమయ్యారు. అప్పటి నుండి సాయిరాంకి బాబాపై భక్తి అపరిమితమైంది. సాయి తన భక్తులకు ఎన్నటికి అన్యాయం చేయడు. తండ్రి సాయి భక్తికి కుమారుడు సాయిరాం వారసుడయ్యాడు! అదే సాయి వారసత్వం!! కొత్త వారసత్వం !!!

**- యం.పి.సాయినాథ్**

# టెస్ట్ ర్యాంకింగ్స్‌లో టాప్ పొజిషన్‌లో జైస్వాల్



ఆట

డబుల్ సెంచరీతో రికార్డు పాయింట్లు కైవసం

**హైదరాబాద్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:** తన ఆట తీరుతో అందరినీ ఆకట్టుకుని ఇటీవలే ద్విశతకం సాధించిన స్టార్ క్రికెటర్ యశస్వీ జైస్వాల్ తాజాగా అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ టెస్ట్ ర్యాంకింగ్స్‌తో తన పాయింట్లను మెరుగుపరుచుకుని టాప్ పొజిషన్ చేరుకున్నాడు. ఈ నేపథ్యంలో టెస్టు బ్యాటర్ల ర్యాంకింగ్స్‌లో 14వ స్థానాలు పైకి ఎగబాకి 15వ ర్యాంక్‌ను కైవసం చేసుకున్నాడు. రాజ్‌కోట్ టెస్ట్‌కు ముందు 29వ ర్యాంకులో ఉన్న జైస్వాల్, తాజాగా జరిగిన మ్యాచ్‌లో ద్విశతకాన్ని సాధించి 15వ స్థానానికి ఎగబాకాడు. తాజాగా జైస్వాల్ వద్ద 699 పాయింట్లు ఉన్నాయి. అయితే టెస్టు బ్యాటర్ల ర్యాంకింగ్స్‌లో భారత్ నుండి కేవలం రన్నింగ్ మెషిన్ విరాట్ కోహ్లీ మాత్రమే ఉన్నాడు. ప్రస్తుతం 752 పాయింట్లతో విటార్ 7వ స్థానంలోఉన్నాడు.

మరోవైపు టీమిండియా సారథి, హిట్ మ్యాన్ రోహిత్ శర్మ ఒక స్థానం ఎగబాకి 12వ ర్యాంక్‌కు చేరుకున్నాడు. రాజ్‌కోట్ వేదికగా టెస్టుల్లో 88 బంతుల్లోనే సెంచరీ చేసిన ఇంగ్లాండ్ ప్లేయర్ బెన్ డకెట్ 12 స్థానాలు మెరుగుపరుచుకుని 13వ ర్యాంక్‌ను సాధించాడు. ఇక ఇదే వేదికగా సెంచరీ సాధించిన టీమ్ ఇండియా ఆల్ రౌండర్ రవీంద్ర జడేజా 7 స్థానాలు ఎగబాకి 34వ ర్యాంక్‌ను అందుకున్నాడు.

అయితే ఈ జాబితాలో న్యూజిలాండ్ స్టార్ క్రికెటర్ కేన్ విలియమ్సన్ మాత్రం టాప్ పొజిషన్‌లో ఉన్నాడు. ఇక టెస్టు బౌలర్ల జాబితాలో టీమ్ ఇండియా స్టార్ పేసర్ జస్ప్రిత్ బుమ్రా టాప్ పొజిషన్‌లో ఉండగా, రవిచంద్రన్ అశ్విన్ రెండో స్థానాన్ని సాధించాడు. జడ్డూ 3 స్థానాలు ఎగబాకి 6వ ర్యాంకుకు చేరుకున్నాడు. ఇలా టాప్ 10లో ముగ్గురు భారత్ బౌలర్లు ఉండటం గమనార్హం. అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ ప్రకటించిన ర్యాంకులు ఈ విధంగా ఉన్నాయి.

జస్ప్రీత్ బుమ్రా (టీమిండియా) 876 పాయింట్లు, రవిచంద్రన్ అశ్విన్ (టీమిండియా) 839 పాయింట్లు, కగిసో రబాడ (దక్షిణాఫ్రికా) 834 పాయింట్లు, పాట్ కమిన్స్ (ఆస్ట్రేలియా) 828 పాయింట్లు, జోష్ హేజిల్ వుడ్ (ఆస్ట్రేలియా) 818 పాయింట్లలో ఉన్నారు.



# రేపే ఉమెన్ ప్రీమియర్ లీగ్

## ఐదు జట్లు 22 మ్యాచ్‌లు

## 23 నుండి మార్చి 17 వరకూ మ్యాచ్‌లు

## ఉమెన్ క్రికెట్ 2024కు కౌంట్ డౌన్ ప్రారంభం

**హైదరాబాద్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:** మహిళల ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్) 2వ ఎడిషన్ కౌంట్ డౌన్ ప్రారంభమైంది. మరో కొత్త సీజన్తో క్రికెట్ లవర్స్‌ను అలరించేందుకు సిద్ధమవుతోంది. ఈ నెల 23వ తేదీ నుండి రెండో సీజన్ ప్రారంభం కానున్న వేళ ఆయా ప్లేయర్లు తమ జట్లతో చేరుకుంటున్నారు. మహిళల ప్రీమియర్ లీగ్-2024 23వ తేదీ నుండి మార్చి 17వ తేదీ వరకూ జరుగనున్నాయి. ఫైనల్ మ్యాచ్ చివరి రోజు మార్చి 17న జరగనుంది. ఈ మ్యాచ్‌ల్లో మొత్తంగా ఐదు జట్లు 22 మ్యాచ్‌లను ఆడనున్నాయి. ఈ సీజనులో మొదటి దశ మ్యాచ్‌లు బెంగుళూరులోను, ఆ తర్వాత మ్యాచ్‌లు ఢిల్లీలో జరగనున్నాయి. టోర్నీ తొలి మ్యాచ్ బెంగుళూరులోని చిన్నస్వామి స్టేడియంలో జరగనుంది. ఈ మ్యాచ్‌లో డిఫెండింగ్ ఛాంపియన్లు ముంబై ఇండియన్స్, రన్నరప్ ఢిల్లీ క్యాపిటల్స్ తలపడనున్నాయి. ఈ మ్యాచ్‌కు ముందు భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు (బిసిసిఐ) ప్రారంభ వేడుకలను నిర్వహిస్తోంది. ఈ వేడుకలకు బాలీవుడ్ హీరోలు ముఖ్య అతిథిలుగా పాల్గొనున్నారు. బాలీవుడ్ స్టార్ కార్తీక్ ఆర్యన్ ఈ సారి డబ్ల్యూపీఎల్ ప్రారంభోత్సవ వేదికపై అలరించనున్నారు. కాగా ఉమెన్ ప్రీమియర్ లీగ్ టోర్నీలో ముంబై ఇండియన్స్, ఢిల్లీ క్యాపిటల్స్, గుజరాత్ జెయింట్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు, యూపీ వారియర్స్ జట్లు తలపడనున్నాయి. ఈ ఏడాది జరిగినే మొత్తం 22 మ్యాచ్‌ల్లో 20 లీగ్ మ్యాచ్‌లు, ఓ ఎలిమినేటర్, ఫైనల్ ఉంటాయి. పాయింట్ల పట్టికలో ఫస్ట్ ఉండే జట్టు నేరుగా ఫైనల్‌కు చేరుకుంటుంది. రెండు, మూడు స్థానాల్లో ఉండే జట్లు ఎలిమినేటర్ ఆడతాయి. ఎలిమినేటర్ గెలిచే జట్టు ఫైనల్ చేరుతుంది. ఈ ఉమెన్ ప్రీమియర్ లీగ్‌లో ముంబై ఇంఇయన్స్ జట్టుకు భారత సారథి హన్మన్ ప్రీతికౌర్, ఢిల్లీకి ఆస్ట్రేలియా ప్లేయర్ మెగ్ లానింగ్, గుజరాత్ జెయింట్స్ జట్టుకు ఆసీస్ స్టార్ బెత్ మూనీ, రాయల్ ఛాలెంజర్స్ జట్టుకు టీమిండియా స్టార్ ఓపెనర్ స్మృతి మంధాన, యూపీ వారియర్స్ టీమ్‌కు ఆస్ట్రేలియా క్రికెటర్ అలీసా హేలీ కెప్టెన్సీ చేయనున్నారు. ఈ డబ్ల్యూపీఎల్ టోర్నీ మ్యాచ్‌లు బెంగుళూరులోని చిన్నస్వామి స్టేడియం, ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలలో జరగనున్నాయి. ఈ టోర్నీలో అన్ని మ్యాచ్‌లు రాత్రి 7 గంటల 30 నిముషాలకు మొదలవుతాయి.

# రచిన్, డెవాన్‌ల దంచుడు

## హ్యాపీగా తమిళ తంబిలు





**హైదరాబాద్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:** ఇండియన్ ప్రీమియర్ లీగ్-2024 సీజన్ ఆరంభానికి సమాయుత్తమవుతున్న వేళ డిపెండింగ్ ఛాంపియన్ చెన్నై సూపర్ కింగ్స్ ఫ్యాన్స్‌కు గుడ్ న్యూస్. ఈ సీజన్‌లో సీఎస్కే తరపున ఆడనున్న న్యూజిలాండ్ స్పిన్ ఆల్ రౌండర్ రచిన్ రవీంద్ర స్వదేశంలో ఆస్ట్రేలియాతో బుధవారం నుండి మొదలైన టీ20 సీరీస్‌లో భాగంగా తొలి మ్యాచ్‌లో దంచి కొట్టాడు. 35 బంతుల్లోనే 2 బౌండరీలు, 6 సిక్సర్ల సాయంతో 68 పరుగులు చేశాడు. అతడికి తోడు సీఎస్కే ఓపెనర్ అయిన డెవాన్ కాన్వే 46 బంతుల్లో 5 బౌండరీలు, 2 సిక్సర్ల సాయంతో 63 పరుగులు చేశాడు. ఈ ఇద్దరి బాదుడుతో తొలి మ్యాచ్‌లో కివీస్ నిర్ణీత ఓవర్లలో 215 పరుగుల భారీ స్కోరు చేసింది. గత ఏడాది భారత్ వేదికగా ముగిసిన వన్డే ప్రపంచకప్‌లో 10 మ్యాచ్‌లు ఆడి ఏకంగా 578 పరుగులు చేసిన రచిన్ రవీంద్ర మూడు సెంచరీలు బాదాడు. వరల్డ్ కప్ సింగిల్ ఎడిషన్‌లో అత్యధిక పరుగులు చేసిన ఆరంగేట్ర ఆటగాడిగా నిలిచాడు. దీంతో ఐపీఎల్‌లో అతడిని తమ సొంతం చేసుకునేందుకు ఫ్రాంచైజీలు ఆసక్తిగా ఎదురు చూశాయి. చివరకు చెన్నై సూపర్ కింగ్స్ అతడిని 1.8 కోట్ల రూపాయలతో దక్కించుకుంది. కివీస్‌తో తొలి మ్యాచ్‌లో కాన్వే, రచిన్‌లు రెండో వికెట్‌కు 113 పరుగులు జోడించారు. మిచెట్ స్టార్క్, జోష్ హెజిల్‌వుడ్, పాట్ కమిన్స్ పేస్ త్రయంతో పాటు స్పిన్నర్ గ్లెన్ మ్యాక్‌స్‌వెల్, ఆడమ్ జంపా బౌలింగ్‌లో ఈ ద్వయం భారీగా పరుగులు రాబట్టింది. కాన్వే కాస్త నెమ్మదిగానే ఆడినా రచిన్ కూడా అతడు ఎదుర్కొన్న తొలి 16 బంతుల్లో 14 రన్స్ మాత్రమే చేశాడు. కానీ ఆ తర్వాత 19 బంతుల్లో ఏకంగా 54 పరుగులు సాధించాడు. ఇండియన్ ప్రీమియర్ లీగ్ ఆరంభానికి ముందు ఈ ఇద్దరూ చెన్నై ప్లేయర్లు దంచికొట్టడంతో తమిళ తంబీలు ఫుల్ జోష్‌లో ఉన్నారు.

# భారీ లక్ష్యాన్ని ఛేదించిన ఆసీస్

## టి20లో మార్ష్, డేవిడ్ వీరవిహారం



**హైదరాబాద్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:** న్యూజిలాండ్, ఆస్ట్రేలియా మధ్య మొదటి టి20లో ఆసీస్ భారీ విజయంతో ఆరంభించింది. వెల్లింగ్టన్ వేదికగా ముగిసిన తొలి టీ20లో మిచెల్ మార్ష్ సారథ్యంలోని కంగారూలు కివీస్ నిర్దేశించిన 216 పరుగుల భారీ లక్ష్యాన్ని ఆఖరి బంతికి ఛేదించారు. ఆ జట్టు సారథి మిచెల్ మార్ష్ కెప్టెన్సీ ఇన్నింగ్స్‌లో 44 బంతుల్లో 72 నాటౌట్, 2 ఫోర్లు, 7 సిక్సర్లు ఆడగా, మిడిలార్డర్ బ్యాటర్ టీమ్ డేవిడ్ 10 బంతుల్లోనే 2 ఫోర్లు, 3 భారీ సిక్సర్ల సాయంతో 31 పరుగులతో రాణించడంతో ఆసీస్ జట్టు 6 వికెట్ల తేడాతో తొలి టీ20లో ఘన విజయాన్ని అందుకుంది. వెల్లింగ్టన్‌లోని స్కై సేడియంలో బుధవారం జరిగిన తొలి టీ20లో మొదట బ్యాటింగ్ చేసిన కివీస్ నిర్ణీత 20 ఓవర్లలో 36 వికెట్లు మాత్రమే కోల్పోయి 215 పరుగులు చేసింది. రచిన్ రవీంద్ర 35 బంతుల్లో 68 పరుగులు, 2 ఫోర్లు, 6 సిక్సర్లు, డెవాన్ కాన్వే 46 బంతుల్లో 63 పరుగులు, 5 ఫోర్లు, 2 సిక్సర్లు, ఫిన్ అలెన్ 17 బంతుల్లో 32 పరుగులు, 2 ఫోర్లు, 3 సిక్సర్లు చేసి రాణించడంతో కివీస్ జట్టు ఆస్ట్రేలియా ముందు భారీ లక్ష్యాన్ని ఉంచింది. కాగా లక్ష్య ఛేదనలో ఆస్ట్రేలియా కూడా దూకుడుగానే ఆడింది. ఓపెనర్ డేవిడ్ వార్నర్ 20 బంతుల్లో 32 పరుగులు, ఒక ఫోరు, 3 సిక్సర్లు, ట్రావిస్ హెడ్ 15 బంతుల్లో 24 పరుగులు, 3 ఫోర్లు, ఒక సిక్స్, జోష్ ఇంగ్లిస్ 20 పరుగుల అండతో ఆస్ట్రేలియాను విజయం దిశగా తీసుకెళ్లాడు. ఛేదనలో 16 ఓవర్లు ముగిసేటప్పటికీ ఆసీస్ 3 వికెట్లు కోల్పోయి 170 పరుగులు చేసింది. 26 బంతుల్లో 45 పరుగులు చేయాల్సి ఉన్న క్రమంలో శాంట్నర్ వేసిన 17వ ఓవర్లో 3 పరుగులే ఇచ్చి ఇంగ్లిస్‌ను ఔట్ చేశాడు. ఫెర్గూసన్ వేసిన 18వ ఓవర్లో కూడా 8 పరుగులే వచ్చాయి. కానీ ఆడమ్ మిల్నే వేసిన 19వ ఓవర్లో డేవిడ్ వీరవిహారం చేశాడు. ఈ ఓవర్లో తొలి మూడు బంతుల్లో మూడు పరుగులే రాగా ఆఖరి మూడు బంతుల్లో 4, 6, 6తో 19 రన్స్ రాబట్టాడు. ఆఖరి ఓవర్లో 16 పరుగులు అవసరం కాగా, రెండు బంతుల్లో టీమ్ సౌథీ మూడు పరుగులే ఇచ్చాడు. చివరి నాలుగు బంతుల్లో డేవిడ్ 4, 6, 2. నాలుగు పరుగులు బాది కంగారూలను విజయం వైపు నిలిపాడు. ఈ మ్యాచ్‌లో కెప్టెన్సీ ఇన్నింగ్స్ ఆడిన మార్ష్‌కే ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది.

# వాణిజ్యం

# నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, ఫిబ్రవరి 21:** దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం నష్టాల్లో ముగిసాయి. ఉదయం లాభాల్లో ప్రారంభ మైన సూచీలు, ఐటి, ఫైనాన్షియల్, ఫార్మా రంగాల షేర్లలో అమ్మకాల ఒత్తిడితో నష్టాల్లోకి జారుకున్నాయి. దీంతో ఆరు రోజుల వరుస లాభాల అనంతరం తొలిసారి సూచీలు నష్టాలను చవిచూశాయి. ఉదయం 73,267.48 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభ మైన సూచీలు, మధ్యాహ్నం వరకు లాభాల్లోనే కొనసాగాయి. తర్వాత అమ్మకాల ఒత్తిడి తో నష్టాల్లోకిజారుకుంది. ఇంట్రాడేలో 72,450.56పాయింట్ల వద్ద కనిష్టానికి చేరగా, చివరికి 434.31 పాయింట్లు క్షీణించి 72,632.09 పాయింట్ల వద్ద ముగిసింది. నిఫ్టీ కూడా 141.90 పాయింట్లు నష్టపోయి 22,100 పాయింట్ల దిగువకు చేరింది. టాటా స్టీల్, ఎస్‌బిఐఎన్, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, ఇండస్ ఇండ్ బ్యాంకు, నెస్లే ఇండియా, ఎంఅండ్ఎం, ఐసిఐసిఐ బ్యాంకు, సన్‌ఫార్మా, మారుతి సుజుకి, హిందుస్థాన్ యూనిలీవర్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. రిలయన్స్ ఇండస్ట్రీస్, భారతీఎయిర్‌టెల్, అల్ట్రాటెక్ సిమెంట్, టాటా మోటార్స్, యాక్సిస్ బ్యాంకు, ఏసియన్ పెయింట్స్, టైటాన్, ఐటిసి, బజాజ్ ఫిన్ సర్వ్, కోటాక్ మహీంద్రా బ్యాంకు, టిసిఎస్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, బజాజ్ ఫైనాన్స్, ఎల్అండ్‌టి, టెక్ మహీంద్రా, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, ఇన్ఫో సిస్, విప్రో, పవర్ గ్రిడ్, ఎన్‌టిపిసి వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. నిఫ్టీలో బిపిసి ఎల్, కోల్ ఇండియా, హీరోమోటో కార్ప్, పవర్‌గ్రిడ్ కార్ప్, ఎన్‌టిపిసి అత్యధికంగా నష్టపోగా, టాటాస్టీల్, ఎస్‌బిఐ, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, ఐసిఐసిఐ బ్యాంకు, ఇండస్ ఇండ్ బ్యాంకు వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. బిఎస్‌ఇలో మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు ఒక శాతం చొప్పున పడిపోయాయి. జీ ఎంటర్ టైన్‌మెంట్ స్టాక్ బుధవారం 14శాతం పడిపోయింది. రూ.165 వద్ద ముగిసింది. జీ ఎంటర్ టైన్‌మెంట్ ఎంటర్ ప్రైజెస్ లిమిటెడ్‌కి ఎదురుదెబ్బ తగిలింది.



# బాబ్స్ రెడ్ మిల్ వ్యవస్థాపకుడు కన్నుమూత

**వాషింగ్టన్, ఫిబ్రవరి 21:** ఒక సంస్థ లాభాల బాట పట్టిందంటే సాధారణంగా ఉద్యోగులకు జీతాలు పెంచ డం, బోనస్ ప్రకటించడం చేస్తుం ది. కానీ ఒక మిలియనీర్ మాత్రం 700 మంది ఉద్యోగులకు ఏకంగా తన కంపెనీ యాజమాన్య బాధ్యతలే అప్పగిం చాడు. వారికీ సంస్థపై హక్కులు కల్పించిన 'బాబ్స్ రెడ్ మిల్' వ్యవస్థాపకుడు బాబ్ మూర్ (94) కన్నుమూశారు. అమెరికాకు చెందిన మూర్ ఈ సంస్థను 1978లో నెలకొల్పారు. ఇది చిరుధాన్యాల నాణ్యమైన ఉత్పత్తులకు ప్రసిద్ధి చెందింది. మూర్ తన కృషితో కంపెనీ ని ఉన్నత స్థాయిలో నిలిపారు. దానిలో తన ఉద్యోగుల పాత్ర గురించి ఉన్నతంగా ఆలోచిం చారు. తన కంపెనీలో వారికి యాజమాన్యం ఇవ్వాలనుకున్నారు. 2010లో తన 81పుట్టిన రోజు సందర్భంగా నాటి 209మంది ఉద్యోగు లకు యాజమాన్య వాటాలను కేటాయించారు. అప్పటికే మూర్ యాజమాన్యం నుంచి వైదొల గడం విశేషం. ప్రస్తుతం 700 మంది ఉద్యోగు లున్నారు. దీంతో ఇది పూర్తిగా ఉద్యోగుల కంపెనీగా మారిపోయింది. 'ఒక కంపెనీ



ఉద్యోగుల కంటే లాభాలకే ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చే సంప్రదాయాన్ని నివారించడమే నా ఉద్దే శం. సంస్థను విక్రయించమని చాలా మంది నన్ను కలిశారు. నా నిర్ణయాన్ని చెబితే అవహే ళన చేశారు. విజయం సాధించేందుకు కృషితో పాటు మన కోసం పనిచేసే వారి పట్ల దయ తో మెలగడం కూడా ముఖ్యం. అందుకే సంస్థ లాభాల బాటపట్టిన వెంటనే ఉద్యోగుల కోసం నిర్ణయం తీసుకున్నా. నా దగ్గర ఎంతో డబ్బు ఉంది. వాటిని వృథాగా ఖర్చుచేయకుండా, మంచి లక్ష్యానికి చేరేందుకు వినియోగిస్తున్నాం' అని మూర్ ఓ సందర్భంగా తెలిపారు. ఫోర్బ్స్ ప్రకారం, బాబ్స్ రెడ్ మిల్ ఆదాయం 2018 నాటికి 100 మిలియన్ డాలర్లుగా అంచనా.

# కొత్త బిజినెస్‌లోకి టాటా గ్రూప్..

**ముంబై, ఫిబ్రవరి 21:** ఇటీవల ఆపిల్ కంపెనీతో భాగస్వామ్యం కుదుర్చుకుని టాటా గ్రూప్ చరిత్ర సృష్టించింది. కాగా ఇప్పుడు మరో కొత్త రంగం లోకి అడుగులు పెట్టేందుకు సిద్ధమవు తోంది. సెమీకండక్టర్స్ తయారీని ప్రోత్స హించేందుకు భారత ప్రభుత్వం పలు విధాల ప్రయత్నిస్తోంది. ఇందులో భాగంగా ఆ రంగానికి 76వేల కోట్ల ప్రోత్సాహకాలను కూడా ప్రకటించింది. దీంతో సెమీకండక్టర్ పరిశ్రమలో అవకాశాలను చేజిక్కించు కునేందుకు వివిధ కంపెనీలు పోటీపడుతున్నాయి. అంతర్జాతీయ మార్కెట్లోనూ వాటికి మంచి డిమాండ్ ఉండడంతో అందరి కళ్లు దీనిమీదే ఉన్నాయి. ఇప్పటి వరకు అమెరికాకు చెందిన మైక్రాన్ మాత్రమే భారత్‌లో సెమీకండక్టర్ ప్లాంట్ ఏర్పాట్లుకు చర్యలు చేపట్టింది. దేశీయ కంపెనీ లు ఏవీ ఈ తరహా కార్యకలాపాల్లో పాలుపంచుకోలేదు. ఈ లోపాన్ని అధిగమించేందుకు టాటా గ్రూప్ ముందుకొచ్చింది. అస్సాంలో 25వేల కోట్లతో సెమీకండక్టర్ ప్లాంట్ ఏర్పాటుకు సిద్ధమైంది. ప్రభుత్వం నుంచి ఆమోదం లభిస్తే సెమీకండక్టర్ పరిశ్రమలో అడుగుపెట్టిన మొట్టమొదటి దేశీయ కంపెనీగా టాటా గ్రూప్ చరిత్ర సృష్టించడం ఖాయం. అనుమతుల ప్రక్రియ చివరి దశలో ఉందని ఎలక్ట్రానిక్స్, ఐటిశాఖ సహాయమంత్రి రాజీవ్ చంద్రశేఖర్ కూడా స్పష్టం చేశారు. ప్రాజెక్ట్ మొత్తం వ్యయంలో ప్రభుత్వం 50 శాతం సబ్సిడీని కూడా ఇవ్వను న్నట్లు తెలుస్తోంది. కాగా ఇప్పుడు టాటా గ్రూప్‌తో పాటు సిజి పవర్, గెయిన్స్ టెక్నాలజీ, ఫాక్స్‌కాన్- హెచ్‌సిఎల్, హిరానందని గ్రూప్ కూడా సెమీకండక్టర్ ప్లాంట్‌లను ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి దరఖాస్తు సమర్పించాయి.

# నోకియా నుంచి 250 మంది ఔట్!

**వాషింగ్టన్, ఫిబ్రవరి 21:** ఉద్యోగులకు ప్రముఖ స్మార్ట్‌ఫోన్ తయారీసంస్థ నోకియా భారీ షాకిచ్చింది. పునర్వ్యవస్థీకరణ ప్రణాళికల్లో భాగంగా భారత్‌లో పనిచేస్తున్న 250 మంది ఉద్యోగుల్ని విధుల నుంచి తొలగిస్తున్నట్లు తెలిసింది. దేశీయంగా పలు టెలికం సంస్థలు 5జి కార్యకలాపాల్ని ముమ్మరం చేస్తున్నాయి. అయితే వాటికి ఉన్నంత డిమాండ్ నోకియా 5జి పట్ల లేదు. దీంతో 5జి మార్కెట్‌లో నోకియా సత్తా చాటుతుందా? లేదా? అన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్న తరు ణంలో నోకియా ఉద్యోగులకు ఉద్వాసన నిర్ణయం తీసుకుంది. ఫలితంగా మనీ, టెక్నాలజీ, లీగల్ స్టాఫ్ ఇన్‌ఛార్జ్‌ల వంటి పలు కీలక విభాగాల్లో ఉద్యోగుల్ని ఇంటికి సాగనంపేందుకు ప్రయత్నిస్తుంది. అదేసమయంలో మొబైల్ నెట్‌వర్క్స్, క్లౌడ్, నెట్‌వర్క్ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వంటి మూడు విభాగాలుగా విభజించనుంది. ప్రతి విభాగం భారత్‌లో నోకియా వ్యాపారాల్లో వివిధ విభాగాలపై దృష్టిసారించింది.

# జీ ఎంటర్‌టైన్‌మెంట్ షేర్ల పతనం

**ముంబై, ఫిబ్రవరి 21:** జీ ఎంటర్‌టైన్‌మెంట్ ఎంటర్‌ప్రైజెస్ లిమిటెడ్ షేర్లు బుధవారం మళ్లీ నష్టాల్లోకి జారుకున్నాయి. సోనీ పిక్చర్స్‌లో విలీనం కోసం మళ్లీ ప్రయత్నిస్తున్నట్లు వార్తలు వెలువడడంతో మంగళవారం జీ షేర్లు 8.03 శాతం పెరిగిన విషయం విదితమే. అయితే కంపెనీ ఖాతాల్లో దాదాపు రూ.2వేల కోట్ల విలువ చేసే అవకతవకలను మార్కెట్ నియంత్రణ సంస్థ సెబి ఇటీవల గుర్తించినట్లు బుధవారం వెల్లడైంది. ఈ నేపథ్యంలో షేరు విలువ బుధవారం 11శాతానికిపైగా నష్టపోయి రూ.171 వద్ద ట్రేడయింది. ఓ కేసులో భాగంగా జీ వ్యవస్థాపకులపై విచారణ జరుపుతున్న క్రమంలో కంపెనీ నుంచి రూ.2వేల కోట్లు అక్రమంగా తరలించినట్లు సెబి గుర్తించిందని ఈ వ్యవహారంతో సంబంధం ఉన్న వర్గాలు వెల్లడించాయి. అయితే కంపెనీ అధికారుల నుంచి సమాచారం అందిన తర్వాత ఈ మొత్తంలో మార్పు ఉండే అవకాశం ఉందని సమాచారం. అందుకోసం జీ వ్యవస్థాపకుడు సుభాష్ చంద్ర, ఆయన కుమారుడు పునీత్ గోయెంకా, బోర్డు సభ్యులను సెబి వివరణ కోరినట్లు తెలుస్తోంది. దీనిపై ఇప్పటి వరకు జీ, సెబి అధికారికంగా స్పందించ లేదు. జీ ఎంటర్‌టైన్‌మెంట్ ఎంటర్‌ప్రైజెస్‌తో కుదిరిన విలీన ఒప్పం దాన్ని కల్వర్ మ్యాక్స్ ఎంటర్‌టైన్‌మెంట్ రద్దు చేసుకున్న విషయం విదితమే. అయితే దీన్ని తరిగి పునరుద్ధరించేందుకు ఇరు సంస్థలు చర్చలు జరుపుతున్నాయని వచ్చిన వార్తలను జీ తోసిపుచ్చింది. సుభాష్ చంద్ర గోయెంకా తమ సొంత ప్రయోజనాల కోసం కంపెనీ నిధులను దారి మళ్లించారని ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. దీనిపై సెబి గతకొంత కాలంగా దర్యాప్తు జరుపుతోంది.

# జునిపర్ హోటల్స్ ఐపిఒ షురూ..

**ముంబై, ఫిబ్రవరి 21:** జునిపర్ హోటల్స్ ఐపిఒ బుధవారం ఓపెన్ అయింది. ఈ పబ్లిక్ ఇష్యూ ఫిబ్రవరి 23తో ముగస్తుంది. సరాఫ్ హోటల్స్, దాని అనుబంధ సంస్థ జునిపర్ ఇన్వెస్ట్‌మెంట్స్, టూ సీస్ హోల్డింగ్స్ యాజమాన్యంలో ఇది కొనసాగుతోంది. ఇది హయత్ హోటల్స్ కార్పొరేషన్ పరోక్ష అనుబంధ సంస్థ కూడా జునిపర్ హోటల్స్ యాంకర్ ఇన్వెస్టర్ల నుంచి రూ.810 కోట్లు రాబట్టింది. ఒక్కో షేరుకు రూ.360 చొప్పున 2,25,00,000 ఈక్విటీ షేర్లను కేటాయించినట్లు కంపెనీ పేర్కొంది. ఫిడిలిటీ ఫండ్స్, గవర్నమెంట్ పెన్షన్ ఫండ్ గ్లోబల్, కామ్రిగ్నాక్ పోర్ట్‌ఫోలియో, ది ప్రుడెన్షియల్ అస్యూరెన్స్ కంపెనీ, హెచ్ఎస్‌బిసి గ్లోబల్ ఇన్వెస్ట్ మెంట్ ఫండ్స్, నెడ్‌గ్రూప్ ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్స్, మార్షల్ వేస్ ఇన్వెస్ట్‌మెంట్ స్ట్రాటజీస్, నాటిక్సిస్ ఇంటర్నేషనల్ ఫండ్స్, బ్రోడర్ ఇంటర్నేషనల్, జిఎఎం మల్టిస్టాక్ జనరల్, గోల్డ్‌మ్యాన్ ఐపిఒలో యాంకర్ ఇన్వెస్టర్లుగా పాల్గొన్నాయి. కోటాక్ మహీంద్రా ట్రస్టీ, టాటా మ్యూచువల్ ఫండ్, క్వాంట్ మ్యూచువల్ ఫండ్, బరోడా బిఎన్‌పి పారిబాస్ మ్యూచువల్ ఫండ్, ఐసిఐసిఐ ప్రుడెన్షియల్‌లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ, హెచ్‌డిఎఫ్‌సి లైఫ్ ఇన్సూరెన్స్, ఇన్వెస్కో ఇండియా ఈక్విటీ ఫండ్, జుపిటర్ ఇండియా ఫండ్, ఆదిత్య బిర్లా కంపెనీ, సన్‌లైఫ్ మ్యూచువల్ ఫండ్, అవెండస్, టాటా ఎఐఎ లైఫ్ ఇన్సూరెన్స్ కూడా పెట్టుబడి పెట్టాయి. 15 పథకాల ద్వారా ఏడు మ్యూచువల్ ఫండ్‌లకు 75 లక్షల షేర్లు కేటాయించారు. లగ్జరీ హోటల్ డెవలపర్ ఐపిఒ ద్వారా రూ.1,800 కోట్లను సమీకరించాలని భావిస్తోంది. ఇది ఆఫర్-ఫర్-సేల్ కంపోనెంట్ లేకుండా పూర్తిగా తాజా ఇష్యూ. యాంకర్ రౌండ్‌కు నిర్వాహకులు ఐసిఐసిఐ సెక్యూరిటీస్ లిమిటెడ్, జెఎం ఫైనాన్షియల్ లిమిటెడ్, సిఎల్ఎస్ఎ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ వ్యవహరించింది. ఇష్యూకి సంబంధించిన ప్రైస్ బ్యాండ్ ఒక్కో షేరుకు రూ.342-360గా నిర్ణయించారు.




# ఇపిఎఫ్ఒలో కొత్తగా 8.41 లక్షల మంది చేరిక

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21:** ఇపిఎఫ్ఒలో డిసెంబర్ 2023లో 8.41లక్షల మంది కొత్త సభ్యులు చేరారు. ఇందుకు సంబంధించి ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ నివేదిక విడుదల చేసింది. ఇది గత మూడు నెలల్లో అత్యధికం. నవంబర్ 2023తో పోలిస్తే కొత్త సభ్యుల చేరిక 14.21శాతం పెరిగింది. గత నెల నవంబర్ 2023తో పోలిస్తే ప్రస్తుత నెలలో నికర సభ్యుల చేరికలో 11.97 శాతం పెరుగుదల నమోదు అయింది. ఈ మెంబర్‌షిప్ పెరుగుదలకు ఉపాధి అవకాశాలు పెరగడం, ఉద్యోగి ప్రయోజనాలపై పెరుగుతున్న అవగాహన కారణమని చెబుతున్నారు. డిసెంబర్‌లో చేరిన మొత్తం కొత్త సభ్యులలో 57.18 శాతం మంది 18-25యేళ్ల మధ్య ఉన్న వారు ఉన్నారు. వ్యవస్థీకృత వర్క్‌ఫోర్స్‌లో చేరిన వ్యక్తులలో ఎక్కువ మంది యువత, ప్రధానంగా మొదటి సారి ఉద్యోగార్థులుగా ఉన్నారు. కాగా అదే నెలలో దాదాపు 12.02 లక్షల మంది సభ్యులు నిష్క్రమించారు. అ సంఖ్య నవంబరు 2023 మునుపటి నెలతో పోలిస్తే గణనీయమైన 12.61 శాతం పెరుగుదలను నమోదు చేసింది. గత ఐదు నెలల్లో ఇది అత్యధికంగా ఉంది. ఇక కొత్తగా చేరిన 8.41లక్షల మంది దాదాపు 2.09 లక్షల మంది మహిళా సభ్యులు ఉన్నారు. ఈ సంఖ్య గత మూడు నెలల్లో అత్యధికంగా మహిళా శ్రామికశక్తిని నమోదు చేసింది. అంతకుముందు నవంబర్ 2023 నెలతో పోలిస్తే 7.57శాతం పెరుగుదల కనిపించింది. రాష్ట్రాల వారీగా చూస్తే మహారాష్ట్ర, గుజరాత్, తమిళనాడు, కర్ణాటక, హర్యానా నుంచి ఎక్కువ మంది పిఎఫ్‌లో సభ్యులుగా చేరారు. ఈ రాష్ట్రాలు నికర సభ్యుల చేరికలో దాదాపు 58.33శాతంగా ఉన్నాయి. ఈ నెలలో మొత్తం 9.11 లక్షల మంది నికర సభ్యులను జోడించారు.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.